


RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక



## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326



రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 461 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | సోమవారం 11 ఆగస్టు 2025 | వెల : 4/-




- బౌద్ధనగర్, గంగుబాయి బస్తీ, రిలయన్స్ లైన్‌లలో డ్రైనేజీ నాలాల పరిశీలన
- మైత్రి వనం వద్ద నీరు నిలిచిపోవడంపై ఆరా..
- డ్రైనేజీ వ్యవస్థ మార్పు చేర్పులపై అధికారులకు సూచనలు
- ఏడో తరగతి బాలుడితో కలిసి బౌద్ధనగర్‌లో తిరిగిన రేవంత్
- వరద నీటితో ఇంట్లో పుస్తకాలు తడిచిపోయాయన్న జశ్వంత్
- ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తామన్న సీఎం



# వరదను కట్టడి చేద్దాం

**భారీ పైపులతో కూడిన వ్యవస్థ ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేయాలన్న సీఎం**

**హైదరాబాద్‌లోని అమీర్‌పేట, ఎస్సార్‌నగర్ ప్రాంతాల్లో ఆకస్మిక పర్యటన**

హైదరాబాద్/అమీర్‌పేట

భారీ వర్షాలతో అతలాకుతలం అవుతున్న హైదరాబాద్‌లోని అమీర్‌పేట, ఎస్సార్‌నగర్‌ల్లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదివారం ఆకస్మికంగా పర్యటించారు. ఆయా ప్రాంతాలను వరద, ముంపు ముప్పు నుంచి తప్పించడానికి ప్రత్యేకంగా ట్రంక్ లైన్ ఏర్పాటు చేయాల్సిందిగా ఆదేశించారు. ఈ మేరకు ప్రణాళికలు సిద్ధం చేయాలని చెప్పారు. బౌద్ధనగర్, గంగుబాయి బస్తీ, రిలయన్స్ లైన్‌లలో ఉన్న డ్రైనేజీ నాలాలను పరిశీలించారు. మైత్రి వనం వద్ద నీరు నిలిచిపోవడానికి కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఎస్ఆర్ నగర్ నుంచి బౌద్ధనగర్ వరకు ఉన్న మురుగునీటి కాలువను చూసిన ఆయన ఒకింత ఆశ్చర్యం వ్యక్తం చేశారు. కాలనీ రోడ్డు కంటే డ్రైనేజీ ఎక్కువ ఎత్తులో ఉండటంపై ఆరా తీశారు. ఈ కారణంగానే రోడ్డు ఇరుకుగా మారడంతో పాటు వరద బౌద్ధనగర్‌ను ముంచుతోందని గుర్తించారు. తక్షణమే డ్రైనేజీ వ్యవస్థ మార్పు చేర్పులపై జీహెచ్ఎంసీ అధికారులకు సీఎం పలు సూచనలు చేశారు. కాగా గంగూబాయి కుంట ప్రాంతంలో 25 ఏళ్ల క్రితం చెరువు ఉండేదని, అక్కడ బతుకమ్మ ఆడేవారమని స్థానికులు ముఖ్యమంత్రికి వివరించారు. ఆ కుంటను కొంతమంది పూడ్చేసి ప్రైమ్ ఆసుపత్రికి వచ్చే వాహనాల పార్కింగ్ కోసం వినియోగిస్తున్నారని

- మిగతా3లో

# పోలవరం ఎత్తు తగ్గించాలి



- అమాయకులైన 2 లక్షల గిరిజన భూములు ముంపుకు గురవుతున్నాయి’
- జవహర్ లిఫ్ట్ ఇరిగేషన్ కింద 33 వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు
- అత్యంత కష్టం కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీనీ నిలబెట్టింది
- భట్టి విక్రమార్క, గత ప్రభుత్వం 7లక్షల కోట్ల అప్పులు చేసింది
- ఆర్థికశాఖ మంత్రిగా భట్టివిక్రమార్క సమర్థవంతంగా గాడిలో పెట్టారు.
- ఖమ్మం జిల్లాలో నలుగురు మంత్రులు పర్యటన




## రాహుల్ గాంధీకి కర్నాటక ఎన్నికల అధికారి నోటీసులు!

- ఆరోపణలకు సంబంధించి డాక్యుమెంటరీ ఆధారాలను సమర్పించాలి
- మహదేవపుర నియోజకవర్గంలోనే నకిలీ ఎంట్రీలు, ఫేక్ అడ్రస్‌లు, ఒకే చోట రిజిస్ట్రేషన్ ద్వారా 1,00,250 ఓట్లు దొంగిలించారు
- ఈసీఐ డేటా ఆధారంగా 70 సంవత్సరాల ఓటరు శకున్ రాణి రెండుసార్లు ఓటు వేశారన్న రాహుల్ ఆరోపణలపై నోటీసుల్లో పేర్కొంది.
- సీఈవో కార్యాలయం ప్రాథమిక విచారణలో ఆమె ఒకేసారి మాత్రమే ఓటు వేసిందని పేర్కొంది

# సీఎం సీటుపై ఆశల పొంగులు

- మరోసారి తెరమీదికి ముఖ్యమంత్రి మార్పు
- ఎంతకాలం ఉన్నా మనోడైతే కాదన్న రాహుల్!?
- డిసెంబర్‌లోపు మార్పు ఖాయమంటూ చర్చ
- కీలక పరిణామాలతో ఆశావహుల హడావుడి
- తమ వెంట ఎంతమంది ఎమ్మెల్యేలున్నారని లెక్కలు
- నంబర్‌వన్ సీటుకు గురిపెట్టిన ఆ..నంబర్ నేత!



హైదరాబాద్

రాష్ట్రంలో ముఖ్యమంత్రి మార్పు అనివార్యమనేది మరోసారి తెరమీదికొచ్చిందా? ప్రతిపక్ష నేత జోస్యం చెప్తున్నట్టు డిసెంబర్ లోపే మార్పు తథ్యమా? ‘ఆయన ఎంతకాలం ఉన్నా మనోడైతే కాదు’ అన్న ఆలోచనలో రాహుల్ గాంధీ ఉన్నారా? ఇటీవల డిన్నర్ పార్టీకి రాహుల్ గాంధీ అయనను పిలిచేందుకు అస్సలు ఇష్టపడలేదా? ఈసారి మార్పు తప్పదనే సంకేతాలు

- మిగతా3లో

# బంగాళాఖాతంలో అల్పపీడనం!

- దంచికొట్టనున్న వానలు..!
- ఈ నెల 13 వరకు అల్పపీడనం ఏర్పడే అవకాశం
- ఉత్తర ఇంటీరియర్ కర్నాటక, పరిసర ప్రాంతాల్లో ఉపరితల ఆవర్తనం సగటు సముద్రమట్టానికి 4.5 కిలోమీటర్ల నుంచి 5.8 కిలోమీటర్ల ఎత్తు వరకు విస్తరించి అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు
- ఆయా జిల్లాలకు ఆరెంజ్, ఎల్లో హెచ్చరికలు జారీ



# ట్రంప్‌కు ప్రధాని మోదీ కౌంటర్!

- ప్రపంచంలో భారత్ మూడో ఆర్థిక శక్తిగా ఎదగడానికి ఎంతో సమయం పట్టదంటూ స్పష్టం
- భారత్ మూడో ఆర్థిక శక్తి కాబోతుందంటూ
- రిఫార్మ్, పెర్‌ఫార్మ్, ట్రాన్స్‌ఫార్మ్ అనేవి భారత్ ఆర్థికంగా ఎదగడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి
- ‘గత 11 ఏళ్లలో భారత ఆర్థికంగా బలోపేతమైంది
- 10వ స్థానం నుంచి 5 స్థానానికి వచ్చాం.



# సస్పెన్షన్ ఆర్డర్ జారీ చేసిన ఐజీ అధికారి..

## కోర్టులో వాదనలు వినిపించిన కూతురు.. ఎవరిది గెలుపు?



**ఇంటర్నెట్ డెస్క్:** విధినిర్వహణలో రక్తసంబంధాలకు, అనుబంధాలకు స్థానం వుండకూడదు. వృత్తిపరంగా తన బాధ్యతలను నిర్వహించినప్పుడే వారు తమ వృత్తికి న్యాయం చేయగలుగుతారు. ఓ కానిస్టేబుల్ పై పోలీసు అధికారి సస్పెన్షన్ ఉత్తర్వును జారీ చేయగా.. కానిస్టేబుల్ తరఫున న్యాయవాదిగా ఆ అధికారి కుమార్తె కోర్టులో వాదనలు వినిపించగా.. బాధితుడి సస్పెన్షన్‌ను కోర్టు కొట్టివేసింది. దీంతో ఆమె తన తండ్రిపై విజయం సాధించినట్టయింది. ఈ అరుదైన ఘటన ఉత్తర్‌ప్రదేశ్‌లో చోటుచేసుకుంది. ఆ కేసు వివరాల్లోకి వెళ్తే.. 2023 జనవరి 13న ఫిలిబిత్‌కు చెందిన ఓ బాలికను రైలులో వెళుతుండగా లైంగిక వేధింపులకు గురిచేశారనే ఆరోపణలతో పోలీసు కానిస్టేబుల్ తౌఫిక్ అహ్మద్‌ను సర్వీస్ నుంచి తొలగించారు. అప్పుడు బరేలిలో ఐజీ రాకేశ్ సింగ్(ప్రస్తుతం పదవి విరమణ చేశారు) అధికారిగా ఉన్న సమయంలో ఆ కానిస్టేబుల్‌పై ఈ చర్యలు తీసుకున్నారు. దీనిపై అహ్మద్ తన సస్పెన్షన్ ఎత్తివేయాలని అలహాబాద్ హైకోర్టులో సవాలు చేయగా..అతని తరపున ఐజీ కుమార్తె అరుణా సింగ్ వాదించింది. జస్టిస్ అజిత్ కుమార్‌తో కూడిన ధర్మాసనం లాయర్ అరుణా సింగ్ వాదనలతో ఏకీభవించి అహ్మద్ సస్పెన్షన్‌ను కొట్టివేసింది. అలాగే తనని విధుల్లోకి తీసుకోవాలని, మూడు నెలల్లోగా మళ్లీ విచారణ జరిపి పూర్తి చేయాలని ఆదేశించింది. అయితే ఇక్కడ ట్విస్ట్ ఏమిటంటే తన తరఫున వాదించిన న్యాయవాది ఐజీ కుమార్తె అని తెలియదని చెప్పడం అందరిని ఆశ్చర్యానికి గురి చేసింది. తన కూతురు వృత్తి పరంగా నిబద్ధత కలిగి ఉన్నందుకు గర్వంగా ఉందని అధికారి సింగ్ ఆనందాన్ని వ్యక్తం చేశారు. తన కూతురు లాయర్‌గా సాధించిన విజయం తనకు గొప్ప విషయం అని తెలిపారు. విచారణలో కొన్ని లోపాలు జరిగాయన్నారు. “ నేను, మా నాన్న వృత్తిపరంగా తమ బాధ్యలను నిర్వర్తించాం. నేను ఓ లాయర్‌గా నా క్లయింట్ తరఫున పోరాడాను. అలాగే మా నాన్న కూడా ఓ అధికారిగా తన బాధ్యతను నిర్వర్తించారు” అని అరుణాసింగ్ తెలిపారు.

# భారత్‌పై ట్రంప్ సన్నిహితుడి వివాదాస్పద వ్యాఖ్యలు



**వాషింగ్టన్:** రష్యా-భారత్ వాణిజ్యంపై అమెరికా మరోసారి వివాదాస్పద వ్యాఖ్యలు చేసింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక సహాయకుడు స్టీఫెన్ మిల్లర్.. భారత్‌పై సంచలన ఆరోపణలు చేశారు. రష్యా నుంచి ముడి చమురు కొనుగోలు చేస్తూ ఉక్రెయిన్‌పై ఆ దేశం చేస్తున్న యుద్ధానికి భారత్ పరోక్షంగా నిధులు సమకూరుస్తోందని ఆయన తీవ్రంగా విమర్శించారు. యుద్ధం ఆగాలంటే భారత్‌పై ఆంక్షలు తప్పవని తేల్చి చెప్పారు. దీంతో, ఈ వ్యాఖ్యలు తీవ్ర చర్చకు దారి తీశాయి. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక సహాయకుడు స్టీఫెన్ మిల్లర్ తాజాగా ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ.. భారత్ వాణిజ్యం కారణంగానే రష్యా ఉక్రెయిన్‌తో యుద్ధం కొనసాగిస్తోంది. రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలు చేస్తూ యుద్ధానికి ఆర్థికంగా మద్దతు ఇవ్వడం ఎంత మాత్రం కరెక్ట్ కాదు. రష్యా నుంచి చమురు దిగుమతి చేసుకునే విషయంలో భారత్ దాదాపుగా చైనాతో సమానంగా ఉంది. భారత్ చేసుకుంటున్న దిగుమతులు ఉక్రెయిన్‌పై రష్యా దాడికి నిధులు సమకూర్చడానికి సాయపడుతున్నాయి. ఇది అమెరికా ప్రయోజనాలకు విరుద్ధంగా ఉంది. ఈ విషయంలో అధ్యక్షుడు ట్రంప్ చాలా స్పష్టతతో ఉన్నారు’ అంటూ వ్యాఖ్యలు చేశారు. ఇక, ఆయన వ్యాఖ్యలపై భారత ప్రభుత్వం స్పందించాల్సి ఉంది. అయితే, ఇండో-పసిఫిక్ ప్రాంతంలో అమెరికాకు కీలక భాగస్వామి అయిన భారత్‌పై ట్రంప్ వర్గం నుంచి ఇలాంటి విమర్శలు రావడం తీవ్ర చర్చకు దారి తీశాయి. కాగా, కొద్ది రోజుల ముందే ట్రంప్.. భారత వస్తువులపై 25 శాతం సుంకాలు విధించిన విషయం తెలిసిందే. భారత్, రష్యా వాణిజ్యంపై ట్రంప్ ఆగ్రహం సైతం వ్యక్తం చేస్తూ డెడ్ ఎకానమీ అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. అంతటితో ఆగకుండా.. ఉక్రెయిన్‌లో శాంతి చర్చల దిశగా పురోగతి లేకపోతే, రష్యా నుంచి చమురు కొనుగోలు చేసే దేశాల నుంచి వచ్చే దిగుమతులపై 100 శాతం వరకు సుంకాలు విధిస్తామని ఆయన హెచ్చరించారు. ఇదిలా ఉండగా.. భారత్, తక్కువ ధరకే లభిస్తున్న రష్యా ముడి చమురుపై ఎక్కువగా ఆధారపడుతోంది. ప్రస్తుతం దేశ చమురు అవసరాల్లో మూడింట ఒక వంతుకు పైగా రష్యా నుంచే దిగుమతి చేసుకుంటోంది. అమెరికా ఒత్తిడి ఉన్నప్పటికీ, దేశ ఇంధన భద్రత, సార్వభౌమ నిర్ణయాల దృష్ట్యా రష్యాతో వాణిజ్యాన్ని కొనసాగించాలని కేంద్రం భావిస్తున్నట్లు ప్రభుత్వ వర్గాల సమాచారం. అయితే, ట్రంప్‌కు, భారత ప్రధాని నరేంద్ర మోదీకి మధ్య చారిత్రాత్మకంగా బలమైన స్నేహ సంబంధాలు ఉన్నాయని మిల్లర్ అంగీకరించడం గమనార్హం.

# ఉత్తరకాశీ ఉపద్రవం..

# పాండవుల శివాలయం మాయం!



నిజానికి ధరాలి ఎప్పుడూ పేరొందిన పర్యాటక ప్రదేశం కాదు. అయితే అటువైపుగా రాకపోకలు సాగించే యాత్రికులకు మాత్రం బాగానే తెలుసు. గౌముఖ్%-%తపోవన్ లేదా లామా టాప్‌కు వెళ్లే మార్గంలో ట్రెక్కర్లు దాని గుండానే వెళతారు. అయితే ఇప్పుడు ధరాలి అనే పేరు దేశమంతా మారుమోగడానికి ఓ దురదృష్టకర ఉపద్రవం కారణమైంది. అప్పుడెప్పుడో 19వ శతాబ్దం మధ్యలో, ఉత్తరకాశీకి సమీపంలోని హర్సిల్‌లో స్థిరపడిన బ్రిటిషర్ ఫ్రెడరిక్ “పహాడీ” విల్సన్, ఆపిల్ తోటలు ఎర్ర రాజ్మా వ్యాపారాన్ని ఈ ప్రాంతానికి పరిచయం చేశాడు. అది స్థానిక ఆర్థిక వ్యవస్థను సమూలంగా మార్చింది. అలా నేడు, ధరాలి ఆపిల్ పండ్లు ఉత్తర భారతదేశం అంతటా సరఫరా అవుతున్నాయి. కానీ గత వారం, ఈ తోటలను పోషించిన టెర్రస్‌లు విరిగిపోయాయి. వాటి రవాణాకు వాడిన ఫుట్‌బ్రిడ్జిలు మాయమయ్యాయి. అనేక అందమైన ఇళ్లు అర్ధభాగాలే మిగిలాయి. కుటుంబాలు తమ భూమి అడవిలో కలిసిపోవడాన్ని కన్నీళ్లతో చూశాయి. హర్సిల్ నుంచి కేవలం ఆరు కిలోమీటర్ల దూరంలో ఉన్న ఉత్తరాఖండ్ కొండలలోని ప్రశాంతమైన పర్వత గ్రామాన్ని ఖీర్ గడ్ నది అకస్మాత్తుగా ఉప్పొంగి ముంచేసింది. ఇళ్ళు, తోటలు సహా మరెన్నో జ్ఞాపకాలను తుడిచేసింది. అందులో కల్ప కేదార్ ఆలయం కూడా ఉంది. దీనిని పాండవులు నిర్మించారని స్థల పురాణం చెబుతోంది. కాలభైరవుని ముఖంతో చెక్కబడిన ఈ నిర్మాణం, 1900ల ప్రారంభంలో ఈ మందిరాన్ని హిమనీ నదుల మార్పు పూడ్చిపెట్టింది. అయినప్పటికీ కల్ప కేదార్ ఆలయ గోపురం స్పష్టంగా కనిపించేది తాజా వరదతో ఆ గోపురం కూడా అదృశ్యమైంది. ఇది ఆ ప్రాంత వాసుల్ని కలచివేసింది. ధరాలి మాజీ గ్రామ ప్రధాన్ మనోజ్ రాణా మాట్లాడుతూ ‘ఇది కేవలం వరద కాదు. ఇది మా గ్రామ హృదయాన్ని చీల్చేసింది’ అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. స్థానికులకు, కల్ప కేదార్ కేవలం ఒక శిల కాదు. ఇది దైవిక రహస్యాన్ని కలిగి ఉంది. ఈ ఆలయం వెలికితీత కోసం 1980లలో అనేక ప్రయత్నాలు చేసినా భూమి నీటి పొరల క్రింద తరతరాలుగా దాగి ఉన్న శివలింగం పూర్తిగా వెలుగు చూడలేదు. పురాణాల ప్రకారం, శివుడు పాండవుల పాపాలను వదిలించుకోవడానికి నిరాకరించి హిమాలయాలలో చెల్లాచెదురుగా విస్తరించాడు. అందుకే కేదార్‌నాథ్ లాగానే కల్ప కేదార్ కూడా ఆ శకలాలలో ఒకటిగా భావిస్తారు. ధరాలి అధికారికంగా పంచ కేదార్ తీర్థ మార్గంలో లేకపోయినా, గ్రామస్తులు కల్ప కేదార్‌ను వాటితో ఆధ్యాత్మికంగా ముడిపడి ఉందని విశ్వసిస్తారు. ‘కల్ప కేదార్ ఈ ప్రాంతానికి అపారమైన ప్రాముఖ్యతను కలిగి ఉంది. దీనిని ఆది శంకరాచార్య పునరుద్ధరించారు. శివుని పురాతన పుణ్యక్షేత్రాలలో ఒకటిగా పూజించారు’ అని చార్ ధామ్ తీర్థ పురోహిత్ మహాపంచాయతీ ప్రధాన కార్యదర్శి బ్రిజేష్ సతి వివరిస్తారు. కనపడినంత మేరకు మాత్రమే భక్తి శ్రద్ధలతో తాము కొలుస్తున్న దైవం.. ఇప్పుడు లేశ మాత్రం కూడా కనపడకుండా మాయం అవడం ధరాలి గ్రామవాసుల ఆవేదనను అంతులేకుండా చేస్తోంది. అయితే గతంలోనూ ఇలాంటి ప్రకృతి ఉత్పాతాలు ఆలయాన్ని ముంచేసినా, మళ్లీ తిరిగి కల్పకేదార్ ఎప్పటిలా వెలుగులోకి వచ్చి పూజలు అందుకుందని ఈసారి కూడా అదే జరుగుతుందని నమ్ముతున్న గ్రామస్తులూ పెద్ద సంఖ్యలోనే ఉన్నారు.

## రాహుల్ గాంధీకి
## కర్నాటక ఎన్నికల అధికారి నోటీసులు..!




లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి కర్నాటక రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి నోటీసులు జారీ చేశారు. ఇటీవల ఓట్ల దొంగతనంపై ఆయన చేసిన ఆరోపణలకు సంబంధించి డాక్యుమెంటరీ ఆధారాలను సమర్పించాలని కోరారు. మహదేవపుర నియోజకవర్గంలోనే నకిలీ ఎంట్రీలు, ఫేక్ అడ్రస్‌లు, ఒకే చోట రిజిస్ట్రేషన్ ద్వారా 1,00,250 ఓట్లు దొంగిలించారని రాహుల్ ఆరోపించిన విషయం తెలిసిందే. ఈసీఐ డేటా ఆధారంగా 70 సంవత్సరాల ఓటరు శకున్ రాణి రెండుసార్లు ఓటు వేశారన్న రాహుల్ ఆరోపణలపై నోటీసుల్లో పేర్కొంది. సీఈవో కార్యాలయం ప్రాథమిక విచారణలో ఆమె ఒకేసారి మాత్రమే ఓటు వేసిందని పేర్కొంది. శకున్ రాణి లేదంటే.. మరెవరైనా సరే రెండుసార్లు ఓటు వేశారని మీరు నిర్ధారించిన సంబంధిత పత్రాలను అందించాలని.. తద్వారా వివరణాత్మకంగా విచారణ చేపట్టవచ్చని సీఈవో అన్బుకుమార్ నోటీసుల్లో పేర్కొన్నారు.

రాహుల్ గాంధీ ప్రజంటేషన్‌లో చూపించిన టిక్ మార్క్ చేసిన పత్రం పోలింగ్ అధికారి జారీ చేసిన పత్రం కూడా కాదని వెల్లడైందని ఆయన పేర్కొన్నారు. న్యూఢిల్లీలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో రాహుల్ గాంధీ బీజేపీకి ప్రయోజనం చేకూర్చేందుకు ఎన్నికలను ఈసీ కొరియోగ్రఫీ చేస్తోందని ఆరోపించారు. ఈ సమావేశంలోనే మహదేవపుర నియోజకవర్గంలో ఫేక్ ఓటర్ల నమోదు, ఫేక్ చిరునామాలు, ఒకే చోట బల్క్ రిజిస్ట్రేషన్ ద్వారా లక్షకుపైగా ఓట్లను దొంగిలించినట్లుగా రాహుల్ ఆరోపించారు. ఇది ఎన్నికల కమిషన్ డేటా అని.. ఈ సమాచారాన్ని ఎవరూ తిరస్కరించలేరన్నారు. అయితే, ఈసీని మరోసారి టార్గెట్ చేస్తూ వెబ్‌సైట్‌ను లాంచ్ చేశారు. ఇందులో భాగస్వాములు కావాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

## ట్రంప్‌కు ప్రధాని మోదీ కౌంటర్!





**బెంగళూరు:** భారత్ ‘డెడ్ ఎకానమీ’ అంటూ ఇటీవల అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలకు ప్రధాని నరేంద్ర మోదీ స్ట్రాంగ్ కౌంటరిచ్చారు. ప్రపంచంలో భారత్ మూడో ఆర్థిక శక్తిగా ఎదగడానికి ఎంతో సమయం పట్టదంటూ స్పష్టం చేశారు. ఆదివారం బెంగళూరులో మెట్రో ఫేజ్-3 కి శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన మోదీ ప్రసంగించారు. భారత్ మూడో ఆర్థిక శక్తి కాబోతుందంటూ ఆయన స్పష్టం చేశారు. రిఫార్మ్, పెర్ఫార్మ్, ట్రాన్స్‌ఫార్మ్ అనేవి భారత్ ఆర్థికంగా ఎదగడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయన్నారు. ‘గత 11 ఏళ్లలో భారత ఆర్థికంగా బలోపేతమైంది. 10వ స్థానం నుంచి 5 స్థానానికి వచ్చాం. ఇప్పుడు మూడో ఆర్థిక శక్తిగా ఎదిగే ట్రాక్‌లో ఉన్నాం. కచ్చితమైన, నిజాయితీ పరమైన దృష్టి పెట్టడంతోనే ఇది సాధ్యమవుతూ వస్తుంది. అందుకే ప్రపంచంలో మూడో ఆర్థిక శక్తిగా ఎదగడానికి మనం దగ్గర్లోనే ఉన్నాం,’ అని తెలిపారు. 2014 నాటికి మన దేశంలో ఐదు నగరాల్లో మాత్రమే మెట్రో రైలు అందుబాటులో ఉండేది. ఇప్పుడు 24 నగరాల్లో ఆ సేవలు అందుబాటులోకి వచ్చాయి. ఇది ప్రపంచంలో మూడో అతిపెద్ద మెట్రో నెట్‌వర్క్. 2014 నాటికి ఆల్ ఇండియా మెడికల్ ఇన్‌స్టిట్యూట్‌లు అనేవి ఏడు, మెడికల్ కాలేజీలు 387 ఉండేవి. ఇప్పుడు మెడికల్ ఇన్‌స్టిట్యూట్‌లు 22, మెడికల్ కాలేజీలు 704 ఉన్నాయి. ఎలక్ట్రికల్ రైళ్లు 2014 నాటికి 20వేలు మాత్రమే ఉంటే నేటికి అవి 40వేలు అయ్యాయి. ఇక ఎయిర్‌పోర్ట్‌లు 74 నుంచి 180కు పెరిగాయి’ అని ప్రభుత్వం సాధించిన ఘనతలను చెప్పుకొచ్చారు మోదీ.

## వాళ్లు ప్రతి ఒక్కరికీ తామే బాస్‌లు అనుకుంటున్నారు..

## అమెరికాపై రక్షణమంత్రి రాజ్‌నాథ్ ఫైర్

అమెరికా తనపట్ల వ్యవహరిస్తున్న తీరుపై భారత్ మరోసారి మండిపడింది. అమెరికా



అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పై భారత రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పరోక్షంగా విమర్శలు గుప్పించారు. భారత వస్తువులపై అదనంగా 25 శాతం సుంకాలు విధించిన నేపథ్యంలో రాజ్‌నాథ్ తాజా వ్యాఖ్యలు చేశారు. కొన్ని దేశాలు భారత ఆర్థిక పురోగతిని అసూయతో చూస్తూ ఆ పురోగతిని అడ్డుకోవడానికి ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు. కొందరు ‘బాస్’లు భారతదేశం వేగంగా అభివృద్ధి చెందడాన్ని జీర్ణించుకోలేక పోతున్నారు. ‘మనమే అందరికీ బాస్ అయితే, భారత్ ఇంత వేగంగా ఎలా అభివృద్ధి చెందుతోంది అని వాళ్లు అసూయ పడుతున్నారు’ అని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. మధ్యప్రదేశ్‌లోని రైసెన్ జిల్లా ఉమరియా గ్రామంలో బీఈఎంఎల్ కొత్త యూనిట్‌కు శంకుస్థాపన చేసిన సందర్భంగా రాజ్‌నాథ్ ఈ వ్యాఖ్యలు చేశారు. కొన్ని దేశాలు భారతీయ ఉత్పత్తులను ఇతర దేశాల ఉత్పత్తుల కంటే ఖరీదైనవిగా చేయడానికి ప్రయత్నిస్తున్నాయని రాజ్‌నాథ్ ఆరోపించారు. తద్వారా ధరలు పెరిగితే ప్రపంచం వాటిని కొనడం మానేస్తుందని ఆ దేశాలు భావిస్తున్నాయని అన్నారు. అయితే భారత్ వేగంగా ముందుకు సాగుతోందని, ఇప్పుడు ఏ శక్తీ భారత్‌ను ప్రపంచంలో గొప్ప శక్తిగా ఎదగకుండా ఆపలేదని చెప్పారు.

సూర్య



# వరదను కట్టడి చేద్దాం..



-మొదటిపేజీ తరువాయి

ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి ఆ కుంట పూర్వాపరాలను పరిశీలించి చర్యలు చేపట్టాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు సూచించారు.

**బాలుడి భుజంపై చేయి వేసి నడుస్తూ..**

బౌద్ధనగర్‌లో పర్యటించిన సీఎం రేవంత్‌రెడ్డికి ఏడో తరగతి బాలుడు జశ్వంత్ వరద సమస్యను వివరించాడు. బస్తీలో మహిళలతో కలిసి నిలబడి ఉన్న జశ్వంత్‌ను పిలిచిన రేవంత్‌రెడ్డి వరద పరిస్థితిపై ఆరా తీశారు. ఆ బాలుడి భుజంపై చేయి వేసి కాలనీలో నడుచుకుంటూ వివరాలను తెలుసుకున్నారు. తాను ఏడో తరగతి చదువుతున్నానని, వర్షాకాలంలో చదువులకు దూరం అవుతున్నానని బాలుడు సీఎంకు తెలిపాడు. శనివారం రాత్రి కురిసిన భారీ వర్షానికి వరద నీరు ఇంట్లోకి వచ్చి పుస్తకాలు తడిసిపోయాయని చెప్పాడు. దీంతో భవిష్యత్తులో వరద పరిస్థితులు తలెత్తకుండా శాశ్వత పరిష్కారం చూపిస్తామని బాలుడికి సీఎం హామీ ఇచ్చారు. మరోవైపు వరద నీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని అమీర్‌పేట కార్పొరేటర్ కేతినేని సరళ.. సీఎంను కోరారు. స్థానిక డ్రైనేజీ వ్యవస్థ వివరాలను ఆమె వెల్లడించారు. ఎర్రగడ్డ, యూసుఫ్‌గూడ ప్రాంతం నుంచి వరద నీరు పెద్ద ఎత్తున వస్తోందని, లెవలింగ్ సరిగా లేకపోవడంతో వరద నీరు నాలాల్లోకి వెళ్లక కొన్ని బస్తీలు ముంపునకు గురవుతున్నాయని వివరించారు. హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్, జీహెచ్ఎంసీ, జల మండలి అధికారులు సీఎం వెంట ఉన్నారు.

**ట్రంక్ లైన్ అంటే ఏమిటి?**

హైదరాబాద్ మహానగర మురుగునీటి వ్యవస్థలో సుమారు 612 కిలోమీటర్ల మేర ప్రధాన సీవరేజీ ట్రంక్ లైన్ ఉండగా వాటికి అనుబంధంగా సుమారు 9,769 కిలోమీటర్ల వరకు మురుగు నీటి పైప్‌లైన్ విస్తరించి ఉంది. ఈ మొత్తం వ్యవస్థలో ట్రంక్ లైన్ కీలకం. చిన్న చిన్న పైపుల ద్వారా వచ్చే మురుగునీటిని భారీ పైపుల్లోకి మళ్ళించి వ్యర్థ జలాల శుద్ధి కేంద్రానికి లేదా మురుగు నీటిని వదిలే ప్రదేశానికి పంపించడాన్ని ట్రంక్ లైన్ వ్యవస్థగా పిలుస్తున్నారు. ట్రంక్ లైన్లు సాధారణంగా పెద్ద వ్యాసం (600 డయా (2.5 మీటర్లు)తో కూడిన పైపులను కలిగి ఉంటాయి. పెద్ద మొత్తంలో మురుగునీటిని ఒక ప్రాంతం నుండి మరొక ప్రాంతానికి తరలించడంలో కీలక పాత్ర పోషిస్తాయి.

**మంచిగా చదువుకో అన్నారు..!**

జస్వంత్‌తో కలిసి కాలనీలో తిరుగుతున్న సీఎం రేవంత్ మా కాలనీలో నన్ను చూసిన ముఖ్యమంత్రి..'బాబు ఇక్కడ రా' అని పిలిచారు. 'నిన్న మీ ఇంటి దగ్గరకు వాటర్ వచ్చాయి కదా? ఎంత వచ్చాయి?' అని అడిగారు. నేను మునిగిపోయేంత వచ్చాయని చెప్పా. మీకు ఇంటికి ఏమైనా మరమ్మతులు కావాలా? అని అడిగితే..అవును సార్..గేట్లు పెట్టియ్యాలె సార్ అని అన్నా. పెట్టిస్తానన్న సీఎం..పుస్తకాలు తడిచాయా? అంటూ ఆరా తీశారు. 'మంచిగా చదువుకో.. మళ్లీ వాటర్ వస్తే నాకు ఫిర్యాదు చెయ్యి కవర్ చేసేస్తా..' అని హామీ ఇచ్చారు.

# సీఎం సీటుపై ఆశల పొంగులు..

-మొదటిపేజీ తరువాయి

ఢిల్లీ నుంచి హైదరాబాద్‌కు అందుతున్నాయా? అవకాశం వస్తే అధిష్ఠానం ముందు సత్తా చాటాలని ఆ.. నంబర్ నేత అతార, పతారలు సిద్ధం చేసుకుంటున్నారా? కాలం కలిసి వస్తే సీఎం సీటుపై పాలు పొంగించాలని ఉబలాట పడుతున్నారా? అంటే కాంగ్రెస్ వర్గాలు 'అవును' అనే అంటున్నాయి. ఓవైపు బీజేపీ నేతలు డిసెంబర్ లోపు ముఖ్యమంత్రిని మార్చుతారని బహిరంగంగానే ప్రకటిచడం, మరోవైపు మార్పు అనివార్యం అనే సంకేతాలు ఢిల్లీ కాంగ్రెస్ వర్గాల నుంచి వస్తుండటంతో తమ అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు, వచ్చే అవకాశాన్ని అందిపుచ్చుకునేందుకు సీనియర్ కాంగ్రెస్ నేతలు కొందరు ఎవరి ప్రయత్నాలు వారు మొదలు పెట్టినట్టు విశ్వసనీయంగా తెలిసింది. వీరిలో అగ్రకుల సామాజిక వర్గానికే చెందిన ఓ నేత సీనియర్లను సైతం తోసేసుకొని ముందుకు నడుస్తున్నట్టు కాంగ్రెస్ శ్రేణుల్లో ప్రచారం జరుగుతున్నది.అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర దాటినా అటు పరిపాలన పరంగా గాని, ఇటు పార్టీ పరంగా గాని ఉత్సాహపూరిత వాతావరణం కనిపించడం లేదని ఏఐసీసీకి టీపీసీసీ నివేదించినట్టు తెలిసింది. హైడ్రా కూల్చివేతలతో మొదలైన కాంగ్రెస్ సర్కారు డ్యామేజీ.. బనకచర్లకు అనుకూల నిర్ణయంతో పాతాళానికి చేరిందని టీపీసీసీ ఆందోళన వ్యక్తం చేసినట్టు సమాచారం. మరోవైపు ఆయన రెండు పడవల మీద కాలేసి ముందుకుపోతున్నాడని, ఎప్పుడు పుట్టి ముంచి జంప్ అవుతాడోనని ఢిల్లీలోని కాంగ్రెస్ వర్గాలు హెచ్చరించినట్టు విశ్వసనీయంగా తెలిసింది. పొరుగు రాష్ట్ర సీఎం ప్రభావం తెలంగాణ సీఎం మీద ఎక్కువగా ఉన్నదని, ఆయన డైరెక్షన్ లోనే మోదీని అనుసరిస్తున్నారని, ఇంకా ఆయనను నమ్ముకుంటే ఏ క్షణంలోనైనా వెన్నుపోటు పొడిచే ప్రమాదం ఉన్నదని నిఘా వర్గాలు చెప్పినట్టు తెలిసింది. జాగ్రత్త పడకపోతే ఇబ్బందుల్లో పడుతామని, హైదరాబాద్ నుంచి ఢిల్లీ దూత పంపిస్తున్న నివేదికలు అదే అంశాన్ని స్పష్టం చేసినట్టు తెలిసింది.

**ఓన్ చేసుకోలేం కేసీ గారూ..**

ఇటీవల రాహుల్ గాంధీ ఇండియా కూటమికి ఇచ్చిన విందుకు పిలిలిన చిట్టచివరి గెస్టు తెలంగాణ రాష్ట్రానికి



చెందిన ముఖ్యనేతనే అని కాంగ్రెస్ వర్గాలు బహిరంగంగానే చెప్తున్నాయి. ఈ నెల 3న రాహుల్‌గాంధీ విందు కార్యక్రమం ఫిక్స్ కాగా 4న సాయంత్రం వరకు ఇండియా కూటమిలో ఉన్న ముఖ్యమంత్రులకు, కూటమిలోని పార్టీ కీలక నేతలకు ఆహ్వానాలు అందాయి. 5న సాయంత్రానికి కర్ణాటక సీఎం సిద్దరామయ్యకు, ఏఐసీసీ నేతలకు, కాంగ్రెస్‌కు చెందిన ఇతర ప్రముఖులకు ఆహ్వానాలు అందినట్టు తెలిసింది. ఆయా తేదీల్లో తెలంగాణకు చెందిన నాయకుడు ఢిల్లీలో ఉన్నా రాహుల్‌గాంధీ మాత్రం విందుకు పిలవనట్టు తెలిసింది. ఏఐసీసీ కార్యదర్శి కేసీ వేణుగోపాల్ మధ్యవర్తిత్వం చేసి ఆయనను కూడా విందుకు పిలవాలని అభ్యర్థించినట్టు సమాచారం. ఆయన అభ్యర్థనపై తీవ్రంగా స్పందించిన రాహుల్‌గాంధీ 'తెలంగాణలో ఏం జరుగుతున్నదో మీరు గమనిస్తున్నారా?' అని సూటిగా ప్రశ్నించినట్టు తెలిసింది. ఊహించని ప్రశ్నతో కంగుతిన్న ఏఐసీసీ కార్యదర్శి రాహుల్‌కు సర్దిచెప్పే ప్రయత్నం చేసినట్టు పార్టీ వర్గాలు చెప్తున్నాయి. 'తను ఎంతకాలం ఉన్నా మనవాడని ఓన్ చేసుకోలేం' అని చెప్తూ అయిష్టంగానే 'సరే పిలవండి' అని చెప్పినట్టు తెలిసింది.

**ఎవరి బలం ఎంత?**

ఢిల్లీ నుంచి వస్తున్న సంకేతాలన్నీ మార్పు అనివార్యమేనని చెప్తున్న నేపథ్యంలో సీనియర్ కాంగ్రెస్ నేతలు అప్రమత్తమైనట్టు సమాచారం. సీఎం పదవి దకించుకునేందుకు ఇప్పటినుంచే లాబీయింగ్ మొదలుపెట్టినట్టు తెలిసింది. ఇటీవల ఓ సీనియర్ కాంగ్రెస్ నేత ఏఐసీసీ నేతకు టచ్‌లోకి వెళ్లగా పార్టీకి అతీతంగా, మీకు వ్యక్తిగతంగా ఎంత మంది ఎమ్మెల్యేల మద్దతు ఉంటుందని అడిగినట్టు హస్తం పార్టీలో చర్చ నడుస్తున్నది. సీఎం సీటు మీద కన్నేసిన నేతలు తమకు మద్దతు తెలిపే ఎమ్మెల్యేలపై దృష్టి పెట్టినట్టు సమాచారం. పార్టీతో సంబంధం లేకుండా ఇప్పుడున్న ముఖ్యనేతకు కేవలం 8 మంది ఎమ్మెల్యేల మద్దతు మాత్రమే ఉన్నదని, వీరిలో ఒక మంత్రి కూడా ఉంటారని పార్టీ నేతలు లెక్కలు కడుతున్నారు. సీఎం సీటు కోసం గతంలో పట్టుబట్టిన ఇద్దరు సీనియర్ నేతల్లో ఒకరు 20 పర్సెంట్ కమీషన్‌తో సెల్ఫ్ అవుట్ అయ్యారని, మరో సీనియర్ మంత్రికి కేవలం 4 నుంచి 5 మంది ఎమ్మెల్యేల మద్దతు మాత్రమే ఉన్నట్టు గాంధీ భవన్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

**నంబర్ 1 కోసం ఆ.. నంబర్ నేత ప్రయత్నాలు**

అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ 64 స్థానాల్లో గెలిచింది. కంటోన్మెంట్ ఉప ఎన్నికతో మరో సీటు పెరిగింది. వీరిలో మూడింట ఒకటిన్నర వంతుల మంది ఎమ్మెల్యేలు ఆ..నంబర్ మంత్రి వైపు మొగ్గు చూపుతున్నారని, వీరిలో ఇద్దరు మంత్రులు కూడా ఉన్నట్టు ప్రచారం జరుగుతున్నది. దక్షిణ తెలంగాణలోని మూడు జిల్లాల ఎమ్మెల్యేలు ఆయనకు అనుకూలంగా ఉన్నట్టు పార్టీ వర్గాలు చెప్తున్నాయి. మొత్తానికి ఆయనకు 21 నుంచి 25 మంది మద్దతుదారు ఎమ్మెల్యేలతో పాటు ఆర్థిక బలం తోడున్న సదరు నంబర్ మంత్రి కూడా సీఎం సీటుపై గురిపెట్టినట్టు పార్టీ వర్గాల్లో చర్చ నడుస్తున్నది. అయితే ఆయనకు అధిష్ఠానం వద్ద చెప్పుకోదగిన బలం లేకపోవడంతో పొరుగు రాష్ట్రానికి చెందిన మహిళా నేత ద్వారా పావులు కదుపుతున్నట్టు ప్రచారం జరుగుతున్నది. తనకు సీఎం పదవిని అప్పగిస్తే ఢిల్లీకి కావాల్సింది ఇవ్వడానికి సిద్ధమేనన్న ప్రతిపాదన పంపినట్టు గాంధీ భవన్ వర్గాల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి.

## మహా నగరాన్ని వదలని వరుణుడు



హైదరాబాద్: మహా నగరాన్ని వరుణుడు పగబట్టినట్లే ఉన్నాడు. కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు నగరం అతలాకుతలమవుతోంది. చినుకు చినుకుగా మొదలైన వాన.. భారీ వర్షంగా మారడంతో నగర వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాసేపు విరామం ఇచ్చి హమ్మయ్యా అనుకునేలోపే మళ్లీ నగరంలోని ఏదో మూలన భారీ వర్షం మొదలవుతోంది. శనివారం(ఆగస్టు 9వ తేదీ) రాత్రి సమయంలో నగరాన్ని భారీ వర్షం ముంచెత్తగా, ఆదివారం(ఆగస్టు 10వ తేదీ) మధ్యాహ్న సమయానికే మళ్లీ భారీ వర్షం మొదలైంది. ఉప్పల్, రామాంతపూర్, బోడుప్పల్‌లో భారీ వర్షం కురుస్తోంది. పీర్జాదిగూడ, మేడిపల్లి సహా పలు చోట్లు భారీ వర్షం పడుతోంది. భారీ వర్షం కారణంగా ఉప్పల్‌లో ట్రాఫిక్ సమస్య తలెత్తింది.

# సృష్టి కేసులోకి ఈడీ ఎంట్రీ..

## వివరాలివ్వాలంటూ హైదరాబాద్ పోలీసులకు లేఖ




**హైదరాబాద్:** సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ కేసులోకి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఎంట్రీ ఇచ్చింది. మనీలాండరింగ్ ఆరోపణల నేపథ్యంలో కేసు వివరాలు ఇవ్వాలంటూ హైదరాబాద్ పోలీసులకు ఈడీ అధికారులు లేఖ రాశారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ సహా మొత్తం ఎనిమిది రాష్ట్రాల్లో డాక్టర్ నమ్రత కార్యకలాపాలు సాగిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. చైల్డ్ ట్రాఫికింగ్ ద్వారా ఆమె రూ. కోట్లు సంపాదించినట్లు సమాచారం. మొత్తం 86 మంది పిల్లలను చైల్డ్ ట్రాఫికింగ్‌కు పాల్పడినట్లు డాక్టర్ నమ్రతపై ఆరోపణలు ఉన్నాయి. సరోగసీ పేరుతో అక్రమంగా పిల్లల వ్యాపారం చేసినట్లు ఈడీ అనుమానాలు వ్యక్తం చేసింది. సుమారు రూ.40 కోట్ల మేర హవాలా రూపంలో లావాదేవీలు జరిగినట్లు అనుమానిస్తున్నారు. కాగా, విదేశాల్లో పెట్టుబడులు పెట్టినట్లు పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

## బంగాళాఖాతంలో అల్పపీడనం..!

వాయువ్య బంగాళాఖాతంలో ఈ నెల 13 వరకు అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని వాతావరణశాఖ తెలిపింది. ఉత్తర ఇంటీరియర్ కర్నాటక, పరిసర ప్రాంతాల్లో ఉపరితల ఆవర్తనం సగటు సముద్రమట్టానికి 4.5 కిలోమీటర్ల నుంచి 5.8 కిలోమీటర్ల ఎత్తు వరకు విస్తరించి ఉందని పేర్కొంది. ఈ క్రమంలో ఆదివారం రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు దంచికొట్టాయి. అత్యధికంగా నిర్మల్ జిల్లా అక్కాపూర్ గ్రామంలో 11 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైందని టీజీడీపీఎస్ వివరించింది. అలాగే, సూర్యాపేట జిల్లా ఫణిగిరిలో 9.1, ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడలో 8.1 సెంటీమీటర్లు, వరంగల్ జిల్లా దుగ్గొండిలో 6.7 సెంటీమీటర్ల వర్షాపాతం నమోదైందని చెప్పింది. అలాగే, కుమ్రంభీం, పెద్దపల్లి, జగిత్యాల, భూపాలపల్లి, హన్మకొండ, సిద్దిపేట, వరంగల్, సంగారెడ్డి, మహబూబాబాద్, మహబూబ్‌నగర్, రంగారెడ్డి, నల్గొండ, నాగర్ కర్నూల్, వనపర్తి జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిశాయి.

మరికొన్ని చోట్ల మోస్తరు వర్షపాతం రికార్డయ్యింది. మరో వైపు రాగల వారం రోజుల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వాతావరణశాఖ హెచ్చరించింది. ఆయా జిల్లాలకు ఆరెంజ్, ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. సోమవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది.

మంగళవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో భారీ వర్షాలు పడుతాయని పేర్కొంది. బుధవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు పడే సూచనలున్నాయని పేర్కొంది. ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. నిర్మల్, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, నల్గొండ, మహబూబ్‌నగర్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని చెప్పింది.

ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. గురువారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, నల్గొండ, మహబూబాబాద్, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు.. రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు పడుతాయని హెచ్చరించింది. శుక్ర, శనివార్లాలోనూ రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు పడుతాయని వాతావరణ కేంద్రం వివరించింది.

## పోలవరం ఎత్తు తగ్గించాలి.




ఖమ్మం: జిల్లాలోని మధిర మండలం వంగవీడు వద్ద వైరా నదిపై రూ. 630.30 కోట్లతో జవహర్ ఎత్తిపోతల పథకంకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో కలిసి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి , వాకాటి శ్రీహరి. శంకుస్థాపన చేశారు. అనంతరం జరిగిన సభలో వారు ప్రసంగించారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క మాట్లాడుతూ.. 'నాగార్జున సాగర్ నీరు ద్వారా నే ఈ ప్రాంతం సస్యశ్యామలమైంది. మధిర, ఎర్రుపాలెం మండలాలు సాగర్ జోను- 3 నుండి జోన్ -2 గా మారింది. బనకచర్ల, రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కృషివల్లే ఆగిపోయాయి. పోలవరం ఎత్తు తగ్గించాలి. అమాయకులైన 2 లక్షల గిరిజన భూములు ముంపుకు గురవుతున్నాయి' అని పేర్కొన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. 'జవహర్ లిఫ్ట్ ఇరిగేషన్ కింద 33 వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు. అత్యంత కష్టం కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీనీ నిలబెట్టింది భట్టి విక్రమార్క. గత ప్రభుత్వం 7లక్షల కోట్ల అప్పులు చేసింది. ఆర్థికశాఖ మంత్రిగా భట్టివిక్రమార్క సమర్థవంతంగా గాడిలో పెట్టారు. గత ప్రభుత్వం పదేళ్లల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను ఇబ్బందులకు గురిచేసింది. అయినా పార్టీ చెక్కుచెదరలేదు. సీతారామ ప్రాజెక్టు పూర్తి చేసి ఉమ్మడి ఖమ్మం జిల్లాను సస్యశ్యామలం చేస్తాం. బనకచర్ల ప్రాజెక్టుకు మేము పూర్తిగా వ్యతిరేకం. బనకచర్ల ప్రాజెక్టును కట్టనివ్వం. గత ప్రభుత్వం నిర్లక్ష్యం, అవినీతి వల్లనే కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోయింది. పీసీ ఘోష్ కమిషన్ ఇదే చెప్పింది. కొన్ని వేల కోట్ల రూపాయలు అవినీతి జరిగింది' అని పేర్కొన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. 'జోన్- 3లో ఉన్న 33 వేల ఆయకట్టు జోన్ 2 గా మార్పు. గత ప్రభుత్వం పేద, అప్పుల తెలంగాణగా మార్చింది. మూడు విడతలో అర్హులైన వారికి ఇందిరమ్మా ఇల్లు పంపిణి. అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు.భూ సమస్యను భూ భారతి ద్వారా శ్వాసత పరిష్కారం'అని తన ప్రసంగంలో తెలిపారు మంత్రి వాకాటి శ్రీహరి మాట్లాడుతూ.. ' పేదోడి పక్షాన నిలబడే పార్టీ కాంగ్రెస్ పార్టీ. అన్నివర్గాల ప్రజలు అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ తోనే జరుగుతుంది' అని స్పష్టం చేశారు.

## ఇది ఆర్డినరీ మెంబర్‌షిప్..

## 100 మంది చేరితేనే రూ. 100 మెంబర్‌షిప్..

## గువ్వల చేరికపై బీజేపీ అధ్యక్షుడి మాట ఇది..



**హైదరాబాద్ :** అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ఇవాళ భారతీయ జనతా పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామ్‌చందర్ రావు సమక్షంలో గువ్వల బీజేపీ గూటికి చేరారు. ఈ సందర్భంగా గువ్వల బాలరాజుకు రామ్‌చందర్ రావు బీజేపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం గువ్వల బాలరాజుకు బీజేపీ సభ్యత్వం అందజేశారు రామ్‌చందర్ రావు. ఈ సందర్భంగా బీజేపీ అధ్యక్షుడు మాట్లాడుతూ.. ఇది ఆర్డినరీ మెంబర్‌షిప్. గువ్వల బాలరాజు వెంట 100 మంది చేరితేనే ఆయనకు రూ. 100 మెంబర్‌షిప్ ఇస్తామని రామ్‌చందర్ రావు ప్రకటించారు. అంటే గువ్వల బాలరాజు వెంట ఇవాళ కనీసం ఓ వంద మంది కూడా బీజేపీలో చేరలేదని స్పష్టంగా స్వయానా రామ్‌చందర్ రావే ప్రకటించారని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతుంది.

## సంపాదకీయం

# మోడీ రాజీపడ్డారా...

మోడీ దౌత్య నీతిపై ప్రతిపక్షాల అవహేళనలు చేస్తున్నారు. ట్రంప్ ను వాటేసుకున్నాడు.. కౌగిలించుకున్నాడు. ఇండియాకు తీసుకొచ్చి సన్మానం చేశాడు. బెస్ట్ ఫ్రెండ్ అని చెప్పుకున్నాడు. మరి ఇవన్నీ ట్రంప్ విషయంలో చేస్తే.. మోడీకి ట్రంప్ నుంచి మంచి శాస్తి జరిగిందని ప్రతిపక్ష నేతల చేస్తున్నారు. వాళ్లు చెప్పిన వరకూ నిజం. ఇది నిజమే..కానీ ట్రంప్ తోనే కాదు.. అమెరికాలోని అన్ని పార్టీల నేతలతోనూ మోడీ ఇలానే ప్రవర్తిస్తారు. బ్రిటన్ ప్రధానితోనూ, కెనడా ప్రధాని, ఆస్ట్రేలియా ప్రధానితోనూ అంతే స్నేహంగా మోడీ మెలుగుతారు.ఒబామాతో, బైడెన్ తోనూ మోడీ స్నేహం ఒకేలా ఉంటుంది. మోడీ దౌత్యనీతిలో ప్రధాన అంశం 'వ్యక్తిగత సంబంధాలు'.. ఇది కొన్ని సార్లు ఉపయోగపడుతాయి.. మరికొన్ని సార్లు ఉపయోగపడవు. ఖతార్ లో భారతీయులకు ఉరిశిక్ష పడితే ఆ దేశాన్ని ఒప్పించి విముక్తి చేసిన ఘనత మోడీ. ఉక్రెయిన్ తో రష్యా యుద్ధంలో ఒకరోజు యుద్ధం ఆపించి భారతీయులను ఆ దేశం నుంచి తీసుకొచ్చిన ఘనత మోడీది. మోడీ వ్యక్తిగత సంబంధాలు ఉపయోగపడ్డాయి. పాక్ ప్రధాని నవాజ్ షరీఫ్ ఇంటికి ఆయన ఇంటికి పిలవకుండానే వెళ్లాడు. పాక్ దాడి చేస్తే యుద్ధం చేస్తున్నారు. కఠినంగా వ్యవహరిస్తున్నారు. జీ జిన్ పింగ్ భారత్ వచ్చారు. చైనాకు మోడీ వెళ్లారు. కానీ చైనా సైనికులు మనపై దాడి చేస్తే మోడీ రాజీపడలేదు. ట్రంప్ మోడీకి పరోక్షంగా కౌంటర్ ఇచ్చారు. రైతులకే భారత్ తొలి ప్రాధాన్యం ఇస్తుంది. మత్స్యకారులు, పశువు పోషకులు విషయంలో కూడా మేము రాజీపడం. దీనికి నేను వ్యక్తిగతంగా మూల్యం చెల్లించాల్సి రావచ్చు. దానికి సిద్ధంగా ఉన్నానని వ్యాఖ్యలు చేశారు.భారత్ పై కొద్ది రోజులుగా డోనాల్డ్ ట్రంప్ విషం కక్కుతూనే ఉన్న విషయం తెలిసిందే. ఇప్పుడు ఏకంగా 50% సుంకం విధించేశాడు. ప్రధానంగా రష్యాతో చమురు కొనుగోలుతో పాటు యూఎస్ నుంచి డైరీ ప్రోడక్టు దిగుమతికి నో చెప్పడమే కూడా కారణమని తెలుస్తోంది. 8 కోట్ల మందికి పైగా రైతులు భారత్‌తో పాల ఉత్పత్తులపై ఆధారపడి ఉన్నారు. ఈ నేపథ్యంలో యుఎస్ నుంచి కూడా ఉత్పత్తులను మనం దిగుమతులు చేసుకుంటే భారత రైతులపై తీవ్ర ప్రభావం చూపుతుంది. ఒకవేళ యుఎస్ ప్రొడక్ట్స్ వస్తే ఏటా సుమారు లక్షల కోట్ల రూపాయలు దేశ ఆదాయాన్ని కూడా కోల్పోతామని అంచనా వేశారు. ఈ నేపథ్యంలోనే భారత్ నో చెప్పగా ట్రేడ్ డీల్ ఆగిపోయినట్లు కూడా సమాచారం.మెరికా నుంచి ఈ పాల ఉత్పత్తులను దిగుమతులు చేసుకోవడం కూడా మతపరంగా ఒక సున్నితమైన అంశం. మన దేశంలో ఆవుకు గడ్డి ఆహారంగా పెడతారు. కానీ అమెరికా ఆవులకు మాంసం ,మాంస ఉత్పత్తులను ఆహారంగా వేస్తారు. ఇలా చేయడం వల్ల మతపరంగా సున్నితమైన అంశం. ఎన్నో డిమాండ్ల నేపథ్యంలో భారతీ దీన్ని వ్యతిరేకించింది. ఇది స్థానిక రైతులకు కూడా జీవనోపాధి ప్రమాదంలో పడేస్తుంది. ఇప్పటికే రైతులు ఆదాయాలు తక్కువ. కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి సమ్మాన్ నిధి యోజన ద్వారా ప్రతి ఏటా ఆరువేల రూపాయలు కూడా రైతుల కోసం డైరెక్ట్ బెనిఫిట్రస్ జమ చేస్తున్నారు. అంతేకాదు ప్రధానమంత్రి కృషి సంచాయి యోజన ద్వారా కూడా నీటిపారుదల సమస్యను పరిష్కరించింది. చిన్న రైతుల వ్యవస్థీకృత శక్తి పెరిగింది. ప్రాసెసింగ్ యూనిట్ లో నిల్వాల కూడా వేగవంతం చేసింది.ఎంఎస్ స్వామినాథన్ వార్షికోత్సవాలు ఢిల్లీలో జరుగుతున్నాయి. భారతరత్న, ఫాదర్ ఆఫ్ గ్రీన్ రివల్యూషన్ ఎంఎస్ స్వామినాథన్ మూడు పదుల వయసులోనే దేశ భవితవ్యాన్నే మార్చారు. కరువు భారీ నుంచి రక్షించారు. యూఎస్, మెక్సికో, జపాన్ శాస్త్రవేత్తలతో కలిసి వరి, గోధుమ వంగడాలపై పరిశోధనలు చేసి ఎంతో గాను ఉపయోగపడ్డారు. భారత్ వెనక్కి తిరిగి చూడలేని స్థితిలో ఇప్పుడు ఉందంటే అయిన పాత్ర కీలకం. భారత్ ఇప్పుడు ఆహార ఉత్పత్తులు ఎగుమతి చేసే స్థాయికి చేరుకుంది. అమెరికాతో వివాదం నెలకొన్న వేళ ప్రధాని నరేంద్ర మోడీ మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. శుక్రవారం రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు ఫోన్ చేశారు. 23వ రష్యా – భారత్ వార్షిక సదస్సుకు రావాలని పుతిన్‌ను ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఉక్రెయిన్‌తో యుద్ధంపై తాజా పరిణామాలను మోడీకి పుతిన్ వివరించారు. వివాదాన్ని శాంతియుతంగా పరిష్కరించుకోవాలని పుతిన్‌కు మోడీ సూచించారు. భారత్ శాంతివైపు ఉందన్న స్థిర వైఖరిని ఈ సందర్భంగా మోడీ పునరుద్ఘాటించారు. ఇదిలా ఉంటే.. భారత్‌పై అమెరికా విధించిన టారిఫ్‌లకు ప్రతిస్పందనగా కేంద్ర కేబినెట్‌లో కీలక నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. అమెరికా నుంచి ఆయుధాల కొనుగోళ్లు నిలిపివేయాలని నిర్ణయించారు. అంతేకా దు.. ఇప్పటికే ఫిక్స్ అయినా కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అమెరికా పర్యటనను కూడా రద్దు చేసుకున్నారు. తాజాగా రష్యా అధ్యక్షుడు పుతిన్‌ను ఇండియాకు ఆహ్వానించారు. దీనిపై ట్రంప్ ఎలా స్పందిస్తారో అని ఆసక్తి నెలకొంది.దేశ ప్రజలను ఎక్కడ తాకట్టు పెట్టడం లేదు.

# ఎట్టకేలకు అమెరికా-రష్యా భేటీ



ఎటుచూసినా యుద్ధాలూ, ఊచకోతలూ, దురాక్రమణలూ కనబడుతున్న వర్తమానంలో అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌ల మధ్య శిఖరాగ్ర చర్చలు జరగబోతున్నాయన్న కబురు కాస్తంత ఉపశమనం కలిగిస్తుంది. అయితే అలవికాని డిమాండ్లు పెట్టడంలో, మొండి పట్టుదలకు పోవటంలో ఇద్దరికిద్దరే గనుక ఈ చర్చల వల్ల ఒరిగేదేమైనా ఉంటుందా అన్నది సందేహమే. చర్చల ఫలితం మాట అటుంచి, వాటి కోసం ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీని ట్రంప్ 'త్యాగం' చేశారా అనే అనుమానాలు అందరిలో తలెత్తాయి. చర్చల తేదీలు ఖరారు కాకపోయినా యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లో వచ్చేవారం అధినేతలిద్దరూ సమావేశమవుతారని రెండు దేశాల అధికార వర్గాలూ ప్రకటించాయి. ఉక్రె యిన్‌తో కాల్పుల విరమణ పాటించాలంటూ రష్యాకు ట్రంప్ పెట్టిన గడువు శు క్రవారంతో ముగిసింది. చర్చలపై స్పష్టత వచ్చింది గనుక ఈ గడువు విషయంలో ట్రంప్ ఏం చేస్తారన్నది చూడాలి. మూడున్నరేళ్లుగా సాగిస్తున్న యుద్ధాన్ని విరమించమని అధికారంలోకొచ్చింది మొదలు తన సొంత సామాజిక మాధ్యమం ద్వారా రష్యాను బెదిరించటం తప్ప, ట్రంప్ నిర్దిష్టమైన ప్రతిపాదనలు పెట్టింది లేదు. ఆయన దూత స్టీవ్ విట్‌కాఫ్ రష్యా ఉన్నతాధికార బృందంతో నాలుగు దఫాలు చర్చించిన మాట వాస్తవమే అయినా ఒరిగిందేమీ లేదు. ట్వీట్ల ద్వారా ప్రపంచ సమస్యలు పరిష్కారం కావని ఆర్నెల్ల తర్వాత ట్రంప్‌కు అర్థమైనట్టుంది. అమెరికా విజ్ఞప్తి మేరకు చర్చలు జరుగుతున్నాయని రష్యా ప్రతినిధి చెప్పటం గమనించదగింది. మొన్న ఫిబ్రవరిలో వైట్‌హౌస్‌లో మీడియా సాక్షిగా ట్రంప్ ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీని ఇష్టానుసారం మాట్లాడారు. అటు తర్వాత జెలెన్‌స్కీ ఉక్రెయిన్‌లోని విలువైన ఖనిజాలను అమెరికాకు దఖలుపరచటానికి అంగీకరించారు. ఆ తర్వాత నుంచి పుతిన్‌పై అమెరికా ఒత్తిళ్లు తీసుకురావటం మొదలెట్టింది. ట్రంప్‌లో అసహనం పెరుగుతున్నదని తెలిసినా రష్యా వెనక్కి తగ్గలేదు. పుతిన్ లక్ష్యాలు వేరు. ఉక్రెయిన్‌ను నాటో కూటమికి దూరంగా ఉంచటం, భవిష్యత్తులో నాటో విస్తరణ ఉండబోదన్న హామీ తీసుకోవటం వాటిల్లో ప్రధానమైనవి. రష్యా ఆగ్నేయభాగంలో పాక్షికంగా ఉక్రెయిన్ ఆక్రమించుకున్న ప్రాంతాల నుంచి వైదొలగాలని, దాంతోపాటు ఉక్రెయిన్ నుంచి తమ దళాలు చేజిక్కించుకున్న డొనెట్స్క్‌తో పాటు మరో నాలుగు ప్రాంతాలూ, 2014లో తాము ఆక్రమించిన దక్షిణ క్రిమియా ద్వీపకల్పం రష్యాకే చెందుతాయని గుర్తించాలని పుతిన్ కోరుకుంటున్నారు. మొత్తంగా ఉక్రెయిన్‌కి చెందిన 1,719 చదరపు కిలోమీటర్ల భూభాగం రష్యా ఆక్రమణలో ఉంది. పుతిన్‌తో సమావేశానికి ట్రంప్ ఎంత తహతహలాడుతున్నారో తాజా పరిణామాలు తెలియజెబుతున్నాయి. అమెరికా, రష్యాల మధ్య ద్వైపాక్షిక చర్చలు కాకుండా, జెలెన్‌స్కీని కూడా కలుపుకొని త్రైపాక్షిక చర్చలైతేనే సమస్య పరిష్కారం తేలికవుతుందని అమెరికా ప్రతిపాదిస్తూ వచ్చింది. అయితే ఇందుకు రష్యా సుముఖంగా లేదు. ముందు అమెరికా, రష్యాల మధ్య చర్చలు జరిగి, అవి సత్ఫలితాన్నిచ్చాకే త్రైపాక్షిక సమావేశం సంగతి చూడొచ్చని అది చెబుతోంది. కానీ ఇందుకు జెలెన్‌స్కీ మొదటి నుంచీ వ్యతిరేకం. రష్యా దాడుల పర్యవసానంగా నష్టపోయేది తామైతే... చర్చల్లో తమ ప్రమేయం లేకపోవడమేమిటన్నది ఆయన ప్రశ్న. కానీ నెలలు గడిచాక ఆయన వైఖరి మారింది. శిఖరాగ్ర సమావేశాన్ని స్వాగతిస్తూ తాజాగా జెలెన్‌స్కీ ట్వీట్ చేశారు. ఆయనకు అంతకన్నా గత్యంతరం లేదు.అమెరికా, రష్యాల మధ్య చివరిగా జో బైడెన్ హయాంలో 2021లో శిఖరాగ్రం జరిగింది. ఆ తర్వాత కొన్నాళ్లకే పుతిన్ దండయాత్ర మొదలైంది. ఆర్నెల్లుగా చర్చలకు ప్రయత్నాలు చేస్తున్నా ఫలించని నేపథ్యంలో ఇప్పుడెలా సాధ్యమైందన్న ప్రశ్నకు రెండు పక్షాల నుంచీ జవాబు లేదు. ఈ శిఖరాగ్ర సమావేశం తర్వాత ఉక్రెయిన్‌ను కూడా కలుపుకొని త్రైపాక్షిక చర్చలు సాగిస్తామనిఅంటున్నా అందువల్ల పెద్దగా ఫలితం ఉండకపోవచ్చు. ఘర్షణలకు మూలకారణం నాటో కూటమి, దాన్ని ప్రోత్సహించిన అమెరికా. ఉక్రెయిన్‌లో 2014లో ప్రజామద్దతుతో ఎన్నికైన అధ్యక్షుడు విక్టర్ యెనుకోవిచ్ రష్యాతో సన్నిహితంగా ఉండటాన్ని సహించలేని అమెరికా, నాటోలు... అక్కడ అల్లర్లు రెచ్చగొట్టి ప్రజావిప్లవం సాకుతో ఆయన దేశం విడిచిపోయేలా చేశాయి. అటు తర్వాత జెలెన్‌స్కీ దేశాధ్యక్షుడయ్యారు. నాటో ప్రాపకంతో రష్యాతో గిల్లికజ్జాలకు దిగింది జెలెన్‌స్కీయే. కనుక నాటో కూటమి, దాని ద్వారా కథ నడిపించిన అమెరికా తమ వైఖరులు మార్చుకోక తప్పదు. అధినేతగా దేశ ప్రయోజనాల కోసం పాటుబడాలి తప్ప అగ్రరాజ్యాల చేతుల్లో పావుగా మారకూడదని తాజా పరిణామాల తర్వాతైనా జెలెన్‌స్కీ గ్రహించాల్సి ఉంది.

# ఈ సంక్షోభాన్ని దాటేదెలా?



రష్యా నుంచి ముడిచమురు కొనుగోళ్లు ఆపాలంటూ వరస బెదిరింపులతో అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ భారత్‌ను లొంగదీసుకోవాలని చూస్తున్న తరుణంలో మన విదేశాంగ శాఖ తొలిసారి నేరుగా బదులీయటం కీలక పరిణామం. దీనికి రెండురోజుల ముందు స్థానిక తయారీ ఉత్పత్తుల్ని, సరుకుల్ని కొనుగోలు చేయాలని ప్రధాని నరేంద్ర మోదీ దేశ పౌరులకు పిలుపునిచ్చారు. అమెరికాలో గత కొన్ని దశాబ్దాలుగా అక్కడి ప్రభుత్వాలు అనుసరిస్తూ వచ్చిన అస్తవ్యస్త విధానాల పర్యవసానంగా ఏర్పడిన ఆర్థిక సంక్షోభానికి ట్రంప్ అమలుచేసిన తప్పుడు నిర్ణయాలు తోడై ఆర్థికవ్యవస్థను ఊపిరాడకుండా చేస్తున్నాయి. వాటి నుంచి బయటపడటం కోసం ఆయన ప్రపంచ దేశాలపై ఆర్థిక దండయాత్ర మొదలుపెట్టారు. చైనాపై 145 శాతం సుంకాల మోత మోగించటంతో మొదలుపెట్టి తన సన్నిహిత దేశాలపై సైతం దాదాపు 50 శాతం సుంకాలు విధిస్తున్నట్టు ప్రకటించి, అనంతరకాలంలో వెనక్కితగ్గారు. ఈ దశలో ఆయన మన జోలికి రాలేదు. మోదీతో 2016 నుంచీ ఉన్న సాన్నిహిత్యంతో ఆయన తాను చెప్పినట్టు వింటా రని ట్రంప్ భ్రమపడ్డారు. తీరా కథ అడ్డం తిరిగేసరికి ఆగ్రహోదగ్రుడవుతున్నారు. అందుకే కావొచ్చు... జపాన్, దక్షిణ కొరియా, వియత్నాం, బంగ్లాదేశ్, ఇండొనేసియాలపై 15%–%20 శాతంమధ్య సుంకాలు విధించిన పెద్ద మనిషి మన దగ్గరకొచ్చేసరికి ఇప్పటికే విధించిన 25 శాతం సుంకాలతోపాటు రష్యా నుంచి ముడి చమురు కొనుగోళ్లు ఆపకపోతే మరిన్ని రెట్లు పెంచుతానని హెచ్చరించారు. స్వదేశంలో సంపన్నులకూ, పారిశ్రామికవేత్తలకూ లక్షల కోట్ల డాలర్ల పన్ను రాయితీలు ప్రకటించి, ప్రపంచ దేశాలపై అదనపు సుంకాలు విధించటం ద్వారా ఆ లోటును భర్తీ చేసుకోవాలన్నది ఆయన పథకం. దీన్ని చూసీచూడనట్టు వూరుకుంటే ఈ బాణీయే కొనసాగిస్తారు. అమెరికా పాటించే ద్వంద్వ ప్రమాణాలు ఎవరికీ తెలియనివి కాదు. కానీ ట్రంప్ మరింత నిస్సిగ్గుగా వాటిని ఆచరిస్తున్నారు. ఒకపక్క తమ అణు పరిశ్రమలకు కావాల్సిన యురేనియం హెక్సాఫ్లోరైడ్ అయినా, విద్యుత్ వాహనాల తయారీలో అవసరమైన ప్లాటినం రకానికి చెందిన రసాయన మూలకం పలాడియం, ఎరువులు, రసాయనాలు వంటివి రష్యా నుంచి ఇప్పటికీ దిగుమతి చేసుకుంటూ... మనం మాత్రం ముడి చమురు కొనకూడదని శాసిస్తున్నారు. అందుకే మోదీ స్వదేశీ ఉత్పత్తుల్నీ, సరుకులనూ కొనటం అత్యవసరమని ప్రజలకు పిలుపునిచ్చారు. వర్తమాన తరుణంలో స్వదేశీ నినాదం సరైనది. అయిదేళ్లక్రితమే మోదీ ఆత్మనిర్భర్ భారత్ గురించి మాట్లాడారు. కానీ ఎన్డీయే ప్రభుత్వం ఈ విషయంలో పెద్దగా చేసిందేం లేదు. అంతక్రితం ఉన్న యూపీఏ ప్రభుత్వం గురించి చెప్పనవసరం లేదు. గతంలో ప్రణాళికా సంఘం, ఇప్పుడు నీతి ఆయోగ్... అలాగే సాంకేతిక నిపుణుల మాట చెల్లుబాటవుతూ వచ్చింది. ఆరెస్సెస్ అనుబంధ సంస్థ స్వదేశీ జాగరణ్ మంచ్ ఈ విషయంలో ప్రభుత్వాన్ని గతంలో పలుమార్లు తీవ్రంగా తప్పుబట్టింది. కానీ మారిందేమీ లేదు. ట్రంప్ ఒక్కరే కాదు...బ్రిటన్, ఈయూలు సైతం తమ వినియోగవస్తువులపై, యంత్ర పరిక రాలపై సుంకాలు తగ్గించమంటున్నాయి. అందుకు తలొగ్గితే మన సూక్ష్మ, చిన్న మధ్యతరహా పరిశ్రమలు (ఎంఎస్‌ఎంఈ) దెబ్బతింటాయి. అమెరికా ఒత్తిళ్లకు లొంగితే మన సాగు రంగం, పాడి పరిశ్రమ రంగం ఇబ్బందుల్లో పడతాయి. ఆ రెండు రంగాలపైనా 70 కోట్లమంది ప్రజానీకం ఆధారపడతారు. ఇవిగాక జన్యుమార్పిడి చేసిన మొక్కజొన్న, సోయాబీన్స్ దిగుమతి చేసు కోవాలని అమెరికా కోరుకుంటోంది. ఇది ప్రమాదకరం. వాటి సంగతలావుంచి వర్తమాన అనిశ్చిత వాతావరణంలో మనమే కాదు...దేశాలన్నీ ఆత్మరక్షణ బాటపట్టాయి. తమ దేశానికొచ్చే విదేశీ సరుకుపై అధిక సుంకాలు విధించటం, విదేశాలకు ఎగుమతయ్యే తమ సరుకుకు తక్కువ సుంకాల కోసం ఒత్తిళ్లు తీసుకురావటం రివాజైంది. ఈ నేపథ్యంలో ఎలక్ట్రానిక్స్, సెమీకండ క్టర్‌లు, రక్షణ, సౌరశక్తి రంగాలకు పెద్దయెత్తున ప్రోత్సాహకాలు ఇవ్వాల్సివుంది. పెంచిన సుంకాల పరిధిలో ఎలక్ట్రానిక్స్, ఔషధాలు, ఇంధన ఉత్పత్తులు వగైరాలను ట్రంప్ మినహాయించారు. 'జాతీయ ప్రయోజనాల రీత్యా' ఈ నిర్ణయం తీసుకున్నారట. కానీ ఆ ఉత్పత్తుల ధరల్ని పెంచటం ద్వారా అదనపు రాబడికి వ్యూహరచన చేస్తే అమెరికా సృష్టించదల్చుకున్న సంక్షోభంనుంచి ఉపశమనం పొందవచ్చు. అయితే వాటికి మెరుగైన ప్రోత్సాహకాలు అందిస్తేనే ఇదంతా సాధ్యం. ఇప్పటికే స్వావలంబన దిశగా అడుగులేసివుంటే వేరుగా వుండేది. ఇప్పటికిప్పుడు తీసుకునే చర్యల నుంచి వెంటనే ఫలితాన్ని ఆశించలేం. ఈలోగా అమెరికా కోరుతున్నదేమిటో, మన తిరస్కరణకు కారణమేమిటో పార్లమెంటు వేదికగా తేటతెల్లం చేయాలి. అది జరిగితేనే ప్రజలు మరింత దృఢంగా మద్దతిస్తారు.

## గింజా టాక్సీ మొదటి అడుగు

1912 ఆగస్టు 5 ๖ జపాన్ రవాణా చరిత్రలో ఓ మైలురాయి. అదే రోజు టోక్యో నగరంలోని గింజా అనే ప్రముఖ వాణిజ్య ప్రాంతంలో, మొట్ట మొదటి సారిగా టాక్సీ సేవలు ప్రారంభమయ్యాయి. ఇది కేవలం కొత్త వాహన సేవ ప్రారంభం మాత్రమే కాదు. జపాన్ ఆధునికత వైపు పయనాన్ని సూచించే సంఘటన. రవాణా రంగంలో కొత్త శకానికి ఇది నాంది పలికింది.ఈ సేవలను ప్రారంభించిన సంస్థ పేరు టోక్యో టాక్సీ ఆటోమొబైల్ కంపెనీ. ఆరంభంలో కేవలం ఆరు టాక్సీలతో ప్రారంభమయ్యాయి. ఫ్రాన్స్‌కు చెందిన డారాక్ (%ఋతీతీఋఎన%) కంపెనీ తయారీ వాహనాలు టాక్సీలుగా మార్చి, గింజా వీధుల్లో ప్రయోగాత్మకంగా ప్రవేశ పెట్టారు. ఇవి జపాన్‌లో మొదటి మోటార్ ఆధారిత, కిరాయికి నడిచే వ్యక్తిగత ప్రయాణ వాహనాలు. అప్పటి టోక్యో నగరం వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆధునిక నగరంగా ఎదుగుతోంది. గింజా ప్రాంతం %–% వ్యాపారం, విదేశీ సంస్థలు, డిపార్ట్‌మెంట్ స్టోర్లు, సినిమా హాళ్లు ఉండే సాంస్కృతిక కేంద్రంగా పేరు పడింది. ఈ ప్రాంతంలో టాక్సీ సేవల ప్రారంభం వ్యాపార అవసరాలకే కాదు, సామాజికంగా కూడా నగర జీవనశైలిలో కీలక మార్పును తెచ్చింది. ఈ టాక్సీల్లో ప్రయాణ ధర మీటర్ ఆధారంగా నిర్ణయించడ మన్నది అప్పటికి అత్యంత ఆధునిక వ్యవస్థ. ఇది ఖర్చుతో కూడుకున్నప్పటికీ, పారదర్శకత, వేగం, స్వచ్ఛత, సమయ పాలన వంటి అంశాలతో ప్రజల్లో విశ్వాసం పొందింది. తొలి దశలో ఇది ధనవంతుల ప్రయోజనం గానే ఉన్నా, 1920ల నాటికి వాహనాల సంఖ్య పెరగడంతో సామాన్యులు కూడా ఈ సేవలకు దరి చేరారు. జపాన్ ప్రభుత్వ పాలనలోను, పట్టణాభివృద్ధి లోను ఈ సేవల ప్రభావం గణనీయంగా కనిపించింది. ప్రభుత్వ అధికారులు, వ్యాపార వేత్తలు, విదేశీ అతిథులు టాక్సీలను వాడటంతో వాటికి స్థిర స్థానం లభించింది. యూరోప్, అమెరికాలో పెరుగుతున్న టాక్సీ సంస్కృతిని తూర్పు ఆసియాలో ముందుగా స్వీకరించిన దేశం జపానే కావడం విశేషం.నేటి జపాన్‌లో టాక్సీ సేవలు ప్రపంచ స్థాయి ప్రమాణాలకు నిలబడినవి. ఆధునిక టాక్సీలు, క్యాబ్‌లు, సాంకేతికతతో సమన్వయంగా పనిచేస్తున్నాయి.

# నిజాంపేట పాత బస్టాండ్ వద్ద ఆర్టీసీ బస్సులు ఆపని వైనం







**ప్రయాణికులకు ఇబ్బందిగా మారుతున్న పట్టించుకోని అధికారులు..**
**ఆర్టీసీ బస్టాండ్ కోసం కేటాయించిన స్థలాన్ని హద్దు బంద్ చేసుకున్న అధికారులు..**
**పాత బస్టాండ్ లో బస్సులు ఆపేలా చర్యలు చేపట్టాలని ప్రయాణికుల వేడుకోలు..**

**నిజాంపేట,ఆగస్టు10(సూర్యరేఖ)** మండల కేంద్రంలోని పాత బస్టాండ్ వద్ద ఆర్టీసీ బస్సులు ఆపకపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు గురవుతున్నారు. గతంలో కొత్త బస్టాండ్,పాత బస్టాండ్,లకు రెండు స్టాపులు ఉండేవి అని,రెండు స్టాపులకు ఆర్టీసీ బస్సులు ఆపేవారు.ఇటీవల 765 డిజి రోడ్డు పనులు పూర్తయి నుండి ఎక్స్ ప్రెస్ ఆర్డినరీ బస్సులు ఆపడం లేదని ప్రయాణికులు ఆందోళన చెందుతున్నారు. ఆర్టీసీ బస్టాండ్ కొరకు పాత బస్టాండ్,లో గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ చిన్నపైడి శ్రీనివాస్ రెడ్డి,తన సొంత భూమి 20 గుంటల స్థలాన్ని ఆర్టీసీ బస్టాండ్ కు దానంగా అందించారు.ఆర్టీసీ అధికారులు అట్టి స్థలాన్ని హద్దు బందు చేసుకొని కాంపౌండ్ వాల్ కూడా నిర్మించారు.ఆర్టీసీ బస్టాండ్,కు స్థలాన్ని కేటాయించిన ఆర్టీసీ బస్సు డ్రైవర్లు మాత్రం ప్రయాణికులకు బస్సు ఆపకుండా ఇబ్బందులు గురిచేస్తున్నారు.ఆర్టీసీ బస్టాండ్ కోసం స్థలాన్ని కేటాయించిన పాత బస్టాండ్ సమీపంలో బస్సులు ఆపకపోవడం ఏమిటి అని.? ప్రయాణికులు గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వం ఉచిత బస్సు ప్రయాణాన్ని మహిళలకు ప్రవేశపెట్టినప్పటి నుండి బస్సు డ్రైవర్లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ బస్ స్టాప్ వద్ద ఆపకుండా వేరే స్టాపుల వద్ద ఆపడంతో ప్రయాణికులు ఇబ్బందుల కు గురి చేస్తున్నారు. అలాగే బస్సు స్టాప్,ల వద్ద బస్సుల కోసం వేచి ఉన్న బస్సులను ఆపిన ఆపడం లేదు.మండల కేంద్రమైనప్పటికీ కొత్త బస్టాండు వద్దనే బస్సులు ఆపడం జరుగుతుంది. పాత బస్టాండ్‌లో దిగే వారిని కూడా దింపకుండా ఎక్కించుకునే వారికి బస్సులు ఆపకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఇకనైనా ఆర్టీసీ అధికారులు స్పందించి నిజాంపేట మండల కేంద్రమైనటువంటి పాత బస్టాండ్,కొత్త బస్టాండ్,లో గల రెండు స్టాపులకు బస్సులను ఆపేలా చూడాలని ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా చర్యలు చేపట్టాలని గ్రామస్తులు ప్రయాణికులు కోరుతున్నారు.

**బిపాత బస్టాండ్ లో బస్సులు ఆపేలా చర్యలు చేపట్టండి..**

**నిజాంపేట గ్రామవాసి గుండు శ్రీకాంత్**



నిజాంపేట పాత బస్టాండు వద్ద బస్సులు ఆపక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గతంలో ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా బస్సులు ఆపేవారని,కొత్తగా రోడ్డు నిర్మాణం చేపట్టి నుండి ఎక్స్ ప్రెస్ పేరిట బస్సులు ఆపమని ప్రయాణికులకు ఆర్టీసీ బస్సు నిర్వాహకులు ఇబ్బందులు గురి చేస్తున్నారు. ఇకనైనా ఆర్టీసీ అధికారులు స్పందించి ప్రయాణికులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని మండల కేంద్రంలో రెండు బస్సు స్టాప్,లను యధావిధిగా పునరుద్ధరించాలన్నారు.

## బీసీలకు రిజర్వేషన్ కావాలని ఆనాడే గుర్తించిన వ్యక్తి పుంజాల శివశంకర్,నీలం నర్సింలు



**కామారెడ్డి,ఆగస్టు10(సూర్యరేఖ)**బడుగు బలహీన వర్గాల పట్ల కొనసాగుతున్న వివర్శ రూపుమాపాలని, బీసీలకు రిజర్వేషన్ కావాలని ఆనాడే గుర్తించిన వ్యక్తి మున్నూరు కాపు ముద్దుబిడ్డ కేంద్ర మంత్రి శివశంకర అని కామారెడ్డి నియోజకవర్గం కోఆర్డినేటర్ నీలం నరసింహులు అన్నారు.కేంద్ర మాజీ మంత్రి పుంజాల శివశంకర్ జయంతి పురస్కరించుకొని కామారెడ్డి జిల్లా కేంద్రంలో మున్నూరు కాపు సంఘంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.హైదరాబాద్ ట్యాంక్ బాండ్ మీద కాంస్య విగ్రహం ఏర్పాటు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.మున్నూరు కాపు ముద్దుబిడ్డ తెలంగాణ రాష్ట్రానికి సేవలు అందించిన వ్యక్తి అలాగే కేరళ సిక్కిం రాష్ట్రాలకు గవర్నర్ గా పనిచేసిన వ్యక్తిగా గుర్తించి ఆయన విగ్రహం ప్రతి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా గౌరవ అధ్యక్షులు అంజయ్య,నియోజకవర్గ కోఆర్డినేటర్ నీలం నర్సింలు మున్నూరు కాపు మీదిగడ్డ సంఘం అధ్యక్షులు వేణు,ప్రధాన కార్యదర్శి రాజేందర్, కోశాధికారి మహేష్,ఉపాధ్యక్షులు రమేష్,జిల్లా సెక్రెటరీ లింగం తోపాటు సోదరులు పాల్గొని నివాళులర్పించారు.

## రైతు భీమా పథకం కోసం దరఖాస్తు చేసుకోండి

**మండల వ్యవసాయ అధికారి సోమలింగారెడ్డి**



**నిజాంపేట,ఆగస్టు10(సూర్యరేఖ)** మండల,గ్రామ,రైతులు రైతు భీమా పథకం కింద రూ.5 లక్షల ఉచిత భీమా పథకం కొరకు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి సోమలింగారెడ్డి తెలిపారు. ఇంతకు ముందు రైతు భీమా చేసుకున్న రైతులు ఎవరైనా నామినీలు మార్చాలనుకుంటే మార్చుకోవచ్చున్నారు.రైతు బీమాకు కావలసిన పత్రాలు పట్టా పాస్ బుక్ జిరాక్స్,ఆధార్ కార్డ్ జిరాక్స్,నామినీ ఆధార్ కార్డ్,జిరాక్స్ రైతు భీమా దరఖాస్తు ఫారంపైన తెలిపిన పత్రాలు తీసుకొని మండల వ్యవసాయాధికారి కార్యాలయానికి ఈ నెల13 వరకు స్వయంగా రైతులు వచ్చి దరఖాస్తు చేసుకోవచ్చుని,లేనిచో దరఖాస్తులు తీసుకోబడవని తెలిపారు.ఈ అవకాశాన్ని మండల రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# అడవి పందుల నుండి కాపాడండి

**కామారెడ్డి,ఆగస్టు10(సూర్యరేఖ)** అడవి పందుల దాడి నుంచి తమ పంటలను కాపాడాలని రైతులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.పంట చేతికి అందుతుందని ఆశగా ఎదురు చూస్తున్న రైతన్నకు పందులు కన్నీరు మిగిలుస్తున్నాయి.కామారెడ్డి నియోజకవర్గంలో మొక్కజొన్న పంటను అడిగి పందులు ధ్వంసం చేయడంతో రైతులు ఎవరికి చెప్పుకోవాలో తెలియని దీనస్థితిలో ఉన్నారు. ప్రస్తుతం మొక్కజొన్న కంకులు ఏర్పాటు దశలో ఉండటంతో మొక్కజొన్న పంట వద్ద ఆవాసం ఏర్పాటు చేసుకుని,రాత్రింబవళ్లు కష్టపడి పంటను కాపాడుకోవడానికి ప్రయత్నిస్తుంటే ప్రతిసారి ఏదో ఒకచోట ఇలాంటి పరిస్థితి తలెత్తుతుందని రైతులు వాపోయారు.అడవి పందుల నుండి తమ పంటలను కాపాడాలని ప్రభుత్వానికి అడవి శాఖ అధికారులకు తమ గోసా వెల్లుబుచ్చుకుంటున్న పరిష్కారం మాత్రం దొరకడం లేదని,ఇప్పటికైనా ప్రభుత్వం అధికారులు స్పందించి పంటలకు రక్షణ కల్పించాలని రైతులు కోరుతున్నారు.



## నూతన స్వాముల మహారాజ్ కార్యవర్గం ఎన్నిక..



**కామారెడ్డి,ఆగస్టు10(సూర్యరేఖ)** కామారెడ్డి జిల్లా కేంద్రంలో అశోక్ నగర్ తీజ్ కమిటీ దగ్గర సమావేశం ఏర్పాటు చేసి సమావేశంలో హథీరాం బావాజీమహాసంగ్,శివరాంమహారాజ్, లంబాడ హక్కుల పోరాట సమితి కామారెడ్డి జిల్లా అధ్యక్షులు ధైర్యవంతులు నునావత్ గణేష్ నాయక్, ల ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు.కామారెడ్డి జిల్లా హాథీరాం మహాసంఘ జిల్లా అధ్యక్షులుగా రాంజీ మహారాజ్,కార్యదర్శిగా రాజుమహారాజ్ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమానికి సహకరించిన ఎల్.హెచ్.పిఎస్ అధ్యక్షులు గణేష్ నాయక్,బంజారా సేవా సంఘం కామారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి శీనునాయక్,తీజ్ కమిటీ అధ్యక్షులు లింగం నాయక్,లకు కామారెడ్డి జిల్లా శాఖ సేవ్య మారాజ్,రాజు మహారాజ్,నిజాంబాద్ జిల్లా శాఖ నారాయణ మహారాజ్.,చరణ్ మహారాజ్ చందర్ మహారాజ్,మురళీ మహారాజ్ శ్రవణ్ నాయక్,రూప్ సింగ్ నాయక్ పుల్ చంద్,విజయ్,పూజారి మాహారాజ్,లకు సన్మానించారు,

## సోదరీమణులను ఆశీర్వదించిన ప్రభు పూజారి..



**నాంపల్లి,హైద్రాబాద్,ఆగస్టు10 (సూర్యరేఖ)** రాఖీ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని కార్వాన్ జాఫర్ గూడలోని నివాసంలో భారతీయ జనతా పార్టీ అనుబంధ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యాలయ సహ కార్యదర్శి ప్రభుపూజారికి సోదరీమణులు రాఖీ కట్టి వారి ఆశీస్సులు అందించారు. వారికీ ప్రభుపూజారి బహమతులు అందజేశారు.ఈ సందర్భంగా ప్రభు పూజారి మాట్లాడుతూ...రాఖి పండుగ సోదరీమణుల ప్రేమానురాగాలకు అన్నదముల అనుభందానికి ప్రతీక అని,వారికీ అన్న,తమ్ములు కష్ట,సుఖల్లో ఎల్లప్పుడు రక్షగా ఉండాలనేదే రాఖిపండుగ ఉద్దేశమని అన్నారు.

## ప్రమాదమని తెలిసి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న మటన్ షాప్ నిర్వాహకులు..




**నిజాంపేట,ఆగస్టు10(సూర్యరేఖ)** భారీ వర్షాల నేపథ్యంలో విద్యుత్ స్తంభాలను ముట్టుకోవద్దని విద్యుత్ అధికారులు సూచించినప్పటికీ నిజాంపేట మండల కేంద్రంలో మటన్ షాప్ నిర్వాహకులు నిర్లక్ష్యంతో విద్యుత్ స్తంభాలకు మేకలను వేసి శుభ్రం చేసుకుంటున్నారు.ఈ వర్షాలకు విద్యుత్ స్తంభాలను తాకుతే షాక్ గురై ప్రమాదాన్ని గురవుతామని తెలిసిన మటన్ నిర్వాహకుని తీరు మారడం లేదు. ఇకనైనా విద్యుత్ అధికారులు స్పందించి అట్టి వారిపై చర్యలు తీసుకోవాలన్నారు.

## ఉప్పల్ గణేష్ ఉత్సవ సమితి భూమిపూజలో పాల్గొన్న పరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్,ఆగస్టు10(సూర్యరేఖ)** ఉప్పల్ గాంధీ బొమ్మ ఉప్పల్ గణేష్ ఉత్సవ సమితి శాశ్వత షెడ నిర్వహణ భూమి పూజలో ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి పాల్గొని భూమి పూజ చేశారు.ఈ కార్యక్రమంలో ఉప్పల్ గణేష్ ఉత్సవ సమితి సభ్యులు పాల్గొన్నారు.


# శ్రీకాంచీపురం కామాక్షి వెడ్డింగ్ సిల్క్స ప్రారంభించిన పరమేశ్వర్ రెడ్డి






**ఉప్పల్,ఆగస్టు10 (సూర్యరేఖ)** హబ్సిగూడ డివిజన్ స్ట్రీట్ నంబర్- 8లో శ్రీకాంచీపురం కామాక్షి వెడ్డింగ్ సిల్క్స ను ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. ఆదివారం జరిగిన శ్రీకాంచీపురం కామాక్షి వెండింగ్ సిల్క్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. నాణ్యమైన వస్త్రాలను అందుబాటు ధరలో ప్రజలకు అందించాలని యువత స్వయం ఉపాధి రంగంలో రాణించాలని ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి సూచించారు.ఈ కార్యక్రమంలో యాజమాన్యులు ఆనంద్,వారి సోదరులు,కంది ఆగిరెడ్డి,బొప్పనపల్లి సుధాకర్ రెడ్డి,ఉప్పల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు, ఆకారం అరుణ్ పటేల్,ప్యాట మురళిముదిరాజ్, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు గణేష్ నాయక్,రాజు నాయక్ రమేష్ నాయక్,ప్రశాంత్ రెడ్డి,సురేష్ పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి భారతీయ జనౌషధి పరియోజన వేర్ హౌజ్‌ను ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ శర్మ






**ఉప్పల్,ఆగస్టు10(సూర్యరేఖ)** గవర్నమెంట్ ఆఫ్ ఇండియా భారతీయ జన ఔషధీ పరియోజన ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి భారతీయ జనసౌది పరియోజన తెలంగాణ మార్కెటింగ్ కం డిస్ట్రిబ్యూషన్ వేర్ హౌస్,ను లార్విన్ ఫార్మా అండ్ సర్జికల్ వారి సహకారంతో ఉప్పల్ ఇండస్ట్రియల్ ఏర్పాటు చేశారు.ఈ వేర్ హౌస్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ హాజరై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి,ఎంపీ ఈటెల రాజేందర్,మాజీ ఎమ్మెల్యే ఎన్ వివిఎస్ఎస్ ప్రభాకర్, లతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా గవర్నర్ విష్ణుదేవ్ వర్మ మాట్లాడుతూ...నాణ్యమైన ఆరోగ్య సేవలను ప్రతి ఒక్కరికీ అందుబాటులోకి తేవాలనే మన లక్ష్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్లే దిశగా పీఎంబీఐ లార్విన్ జనఔషధి డిస్ట్రిబ్యూషన్ మార్కెటింగ్ వేర్‌హౌస్‌ను ఆదివారం మీతో కలిసి ప్రారంభించుకోవడం నాకు ఎంతో ఆనందం కలిగిస్తోందన్నారు.ప్రధాన మంత్రి భారతీయ జనఔషధి పరియోజన మన ప్రభుత్వంలోని అత్యంత ప్రభావవంతమైన ప్రజా ఆరోగ్య కార్యక్రమాలలో ఒకటి.నాణ్యమైన జనరిక్ మందులను తక్కువ ధరకే అందించడం జరుగుతుంది.ఈ పథకం ద్వార,ముఖ్యంగా గ్రామీణ వెనుకబడిన ప్రాంతాల ప్రజలకు,వైద్య ఖర్చుల్లో వేల కోట్ల రూపాయలు ఆదా చేయడంలో సహాయపడుతుంది.ఈ రోజు తెలంగాణకు ఒక గర్వకారణమైన రోజు.ఉప్పల్‌లో ఈ ఆధునిక వేర్‌హౌస్ ప్రారంభంతో,రాష్ట్రంలోని ప్రతి మూలకూ తక్కువ ధరలో మందులు వేగంగా సమర్థవంతంగా చేరేలా చేసే బలమైన సరఫరా వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నామన్నారు.నరేంద్రమోడీ ప్రభుత్వం తెలంగాణలోని ప్రతీ గల్లీలో వైద్య కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నారని..ఈ జన ఔషధ కేంద్రాల్లో మందులు అందే విధంగా చూస్తున్నామన్నారు. ప్రజా సంక్షేమ కార్యక్రమాలలో కేంద్రం,రాష్ట్ర ప్రభుత్వం కలిసి చేస్తున్న కృషిని గవర్నర్ అభినందించారు.ఈ సదుపాయం సుమారు 3,000 ముఖ్యమైన మందులు శస్త్రచికిత్సా వస్తువుల సరఫరా వ్యవస్థను బలోపేతం చేయడమే కాకుండా, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తుంది. జనఔషధి కేంద్రాలు నడుపుతున్న వ్యాపారులను ప్రోత్సహిస్తుంది.జనరిక్ మందులపై ప్రజల విశ్వాసాన్ని మరింత పెంచుతుంది. మనమంతా గుర్తుంచుకోవాలితక్కువ ధరలో మందులు అందుకోవడం ఒక ప్రత్యేక హక్కు కాదు, అది ప్రతి ఒక్కరి హక్కు అని అన్నారు.ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడారు. మోడీ ప్రభుత్వం 5 లక్షలు ఆయుష్ మాన్ భారత్ ను ఏర్పాటు చేశారని తెలిపారు. రిటైర్మెంట్ 70 సంవత్సరాలు దాటిన అందరికీ ఆయుష్ మాన్ భారత్, కులాలతో సంబంధం లేకుండా ఉచితంగా వైద్యం అందించాలనే లక్ష్యంతో మోడీ ప్రభుత్వం ఉందన్నారు.జన ఔషధ కేంద్రాలలో మందులు అందే విధంగా చూస్తున్నాము.కేంద్ర ప్రభుత్వం యువతకు ఉద్యోగాలు కల్పించడం కొరకు యువ వికాస్ ను ఏర్పాటు చేసిందన్నారు.90 శాతం తక్కువ ధరలకు మందులు అందే విధంగా జన ఔషధ కేంద్రాలకు మెడిసిన్లు సప్లై చేసే కేంద్రాన్ని గవర్నర్ ఉప్పల్ లో ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు,బీఆర్ఎస్ నాయకులు, బిజెపి నేతలు పాల్గొన్నారు.

# టైక్వాండో జూనియర్ అండర్ 44లో అంబటి హాసిని గోల్డ్ మెడల్







**నాంపల్లి,హైద్రాబాద్,ఆగస్టు10(సూర్యరేఖ)** తెలంగాణ స్టేట్ స్పోర్ట్స్ అథారిటీ 2025 టైక్వాండో ఛాంపియన్షిప్ పోటీలు సరూర్ నగర్ లోని ఇండోర్ స్టేడియంలో తెలంగాణ తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కేలో ఇండియా అస్మిత లీగ్ లో టైక్వాండో జూనియర్ కేటగిరీ అండర్ 44లో నేషనల్ టైక్వాండో ఛాంపియన్ గా కార్వాన్ గుడిమల్కాపూర్ కు చెందిన అంబటి హాసిని తన ప్రత్యర్థితో రసవత్తరంగా జరిగిన ఆటలో 9 పాయింట్ల తేడాతో విజయం సాధించి గోల్డ్ మెడల్ సాధించడం జరిగింది.కార్వాన్ కు చెందిన సురేందర్ సింగ్ ఠాకూర్ మాస్టర్ శిక్షణలో ఎన్నో రాష్ట్ర స్థాయి మెడల్స్ సాధిస్తూ టైక్వాండలో అంబటి హాసిని దూసుకొని వెళుతుంది.ఈ సందర్భంగా కార్వాన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో అంబటి హాసిని తల్లిదండ్రులు అంబటి రవీందర్ అంబికా మాట్లాడుతూ. ప్రతిరోజు నిర్విరామంగా నాలుగు గంటల శిక్షణతో పాటు చదువులో కూడా రాణిస్తూ ప్రస్తుతం తన ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతుందన్నారు.అంబటి శ్రీనివాస్ మాట్లాడుతూ...అటు దువు,విద్యలోనూ ఇటు తైక్వాండలోనూ ముందుకు వెళ్తున్నందుకు చాలా ఆనందంగా ఉంది అని తెలంగాణ పద్మశాలి యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు అంబటి శ్రీనివాస్ సంతోషం వ్యక్తం చేశారు.

## అన్న సతీష్ బాడ్లకు సోదరీమణుల రాఖీలు.





**నాంపల్లి,హైద్రాబాద్,ఆగస్టు10(సూర్యరేఖ)** జియాగూడ డివిజన్ వాల్మీకినగర్ లో భారతీయ జనతా పార్టీ అనుబంధ తెలంగాణ రాష్ట్ర ఎస్సీ మోర్చ మాజీ అధికార ప్రతినిధి సతీష్ బాడ్లకు వారి సోదరీమణులు రాఖి పౌర్ణమి సందర్బంగా సునీత,గీత,సీత,లు తిలకం దిద్ది,రాఖిలు కట్టి ఆశీర్వదించారు.సతీష్ బాడ్ల సోదరీమణులు బహమతులను అందజేసి జీవిత కలం రక్షగా ఉంటానన్నారు.

## రంగంపేట తిరుమల రైస్ మిల్లులో దొంగల బీభత్సవం..

-సుమారు రెండు లక్షల డెబ్బై మూడు వేలు చోరీ



**కొల్చారం,ఆగస్టు10(సూర్యరేఖ)** మెదక్ జిల్లా కొల్చారం మండలంలోని రంగంపేటతిరుమల రైస్ మిల్లులో గుర్తుతెలియని వ్యక్తులు శనివారం రాత్రి తాళాలు పగలగొట్టి లోనికి ప్రవేశించి సుమారు రెండు లక్షల డైబ్భై మూడు వేల రూపాయలు చోరీ చేశారు.కొల్చారం ఎస్సై మహమ్మద్ మోహినుద్దీన్,బాధితుడు ముప్పిడి కృష్ణ కథనం ప్రకారం ఇలా ఉన్నాయి. శనివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు తిరుమల రైస్ మిల్లు తాళాలు పగలగొట్టి లోనికి ప్రవేశించి కార్యాలయ గది తాళాలు,బీరువా తాళాలు పగలగొట్టారు.బీరువాలో ఉన్న డబ్బులను చోరీ చేశారు. ఆదివారం ఉదయం మిల్లు యజమాని కృష్ణ రైస్ మిల్ తెరవడానికి వెళ్లగా గేటు తాళాలు కార్యాలయ తాళాలు,బీరువా తాళాలు పగలగొట్టి ఉండడంతో కొల్చారం పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఈ మేరకు కొల్చారం ఎస్ఐ మహమ్మద్ మోహినుద్దీన్,మెదక్ రూరల్ సీఐ రాజశేఖర్ రెడ్డి,లు సంఘటనా స్థలాన్ని సందర్శించారు.క్లూస్ టీంను రప్పించి ఆధారాలు సేకరిస్తున్నట్లు కొల్చారం ఎస్సై తెలిపారు.

## పుట్టినరోజు సందర్భంగా నూతన కోర్టు ప్రాంగణంలో మొక్కలు నాటిన అడ్వకేట్ రవి..

అభినందనలు తెలిపిన ఏకదంతా మిత్రమండలి సభ్యులు..





బెల్లంపల్లి,ఆగస్టు10(సూర్యరేఖ) బార్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ న్యాయవాది అడ్వకేట్ చేను రవి పుట్టినరోజు సందర్భంగా మొక్కలు నాటి శుభాకాంక్షలు తెలిపారు.ఈ ఏకదంతా మిత్రమండలి సభ్యులు మాట్లాడు తూ... గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మా మిత్ర మండలి నిర్వహించిన మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. పుట్టినరోజు సందర్భంగా మొక్కలు నాటిన అడ్వకేట్ చేను రవికి మిత్ర మండలి తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.అలాగే ఎవరు మొక్కలు నాటిన తమకు సమాచారం ఇస్తే నేమ్ ప్లేట్ సమకూరుస్తామని ఈ సందర్భంగా వారు తెలిపారు

## కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి,బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్,లకు బోదాసు మాధవి రాఖీలు.



**నాంపల్లి,హైద్రాబాద్,ఆగస్టు10 (సూర్యరేఖ)** రాఖీ పౌర్ణమి పర్వదినాన్ని పురష్కరించుకొని కేంద్ర మంత్రి గంగపురం కిషన్ రెడ్డి,తెలంగాణ మాజీ శాసన మండలి సభ్యుడు,తెలంగాణ బీజేపీ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు నారపరాజు రామచందర్ రావు,లకు బీజేపీ అనుబంధ మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బోదాసు మాధవి రాఖీలు కట్టి,మిఠాయిలు తినిపించారు.

# హోలీ మదర్ కోఎడ్యుకేషన్ హైస్కూల్ ప్రిన్సిపల్ ధనలక్ష్మిని ఘనంగా సన్మానం





**ముఖ్యఅతిథిలుగా హాజరైన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,కార్పొరేటర్ ప్రభుదాస్**

**ఉప్పల్,ఆగస్టు10(సూర్యరేఖ)** మీర్ పేట్ హెచ్ బీకాలనీ డివిజన్ పరిధిలోనీ మంగాపురంకాలనీలో హోలీ మదర్ కోఎడ్యుకేషన్ హైస్కూల్ స్థాపించి సేవలందిస్తున్నందుకు గాను పూర్వవిద్యార్థు లందరూ కలిసి ప్రిన్సిపల్ ఎన్. ధనలక్ష్మికి సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిలుగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,కార్పొరేటర్ ప్రభుదాస్,మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి,లు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్,మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి,పూర్వ విద్యార్థులందరి సమక్షంలో పాఠశాల ప్రిన్సిపల్ ధనలక్ష్మి,ని శాలువాతో సత్కరించి, పుష్పగుచ్చం అందజేసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...1980లో స్థాపించి గత 45 సంవత్సరాల నుండి ఎంతోమంది విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దారని ప్రశంసిస్తూ, ఇక ముందు కూడా పాఠశాల సేవలు ఇలాగే కొనసాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పూర్వవిద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# బంజారుల సంస్కృతికి సంప్రదాయాలు ప్రతీకైనా తీజ్ పండుగా





**తీజ్ ఉత్సవాలు పాల్గొన్న పరమేశ్వర్ రెడ్డి..**

**ఉప్పల్,ఆగస్టు10(సూర్యరేఖ)** హబ్సీగూడ స్ట్రీట్ నంబర్ -8లో బంజారా గిరిజన ఆచార సంప్రదాయాలు ఉట్టిపడేలా సాగిన తీజ్ పండగ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకల్లో ముఖ్యఅతిథిగా ఉప్పల్ నియోజవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ...గిరిజనులందరికి తీజ్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.బంజారాల కట్టుబొట్టు సంస్కృతీ సంప్రదాయాల కు తీజ్ పండుగ ప్రతీకగా నిలుస్తుందన్నారు. గిరిజనుల ఆచారాలు, పండుగలు సాంప్రదాయా లు ప్రత్యేకంగా ఉంటాయి. తెలంగాణాలో ప్రతి ఏడాది శ్రావణమాసంలో తీజ్ పండుగను ఘనంగా నిర్వహిస్తారు.గిరిజన సాంప్రదాయ బద్ధంగా నిర్వహించుకునే పండుగల్లో తీజ్‌కు ప్రత్యేక స్థానం ఉందని,బంజారుల సంస్కృతిని కాపాడుతూ ప్రకృతిని ఆరాధిస్తూ గొప్పగా పూజించే గిరిజన సాంస్కృతిక పండగ తీజ్ ఉత్సవాల్లో పాల్గొనటం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు గణేష్ నాయక్,సీనియర్ నాయకులు కంది శ్రవణ్ రెడ్డి,ఉప్పల్ యూత్ కాంగ్రెస్ నాయకులు ఆకారం అరుణ్ పటేల్,ధర్మేందర్ నాయక్ రాజునాయక్,కిషన్ నాయక్,రమేష్ నాయక్ మాలు నాయక్,వాసు నాయక్ శివ చోటు ప్రశాంత్ రెడ్డి,బంజారా సోదరులు పాల్గొన్నారు.

# విద్య వ్యవస్థను బలోపేతం చేసే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి

**కార్మిక,గనులశాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి**

**మందమర్రి,ఆగస్టు10(సూర్యరేఖ)** విద్య వ్యవస్థను బలోపేతం చేసే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని కార్మిక,గనులశాఖ మంత్రి వివేక్ వెంక టస్వామి స్పష్టం చేశారు.ఆదివారం మందమర్రి పట్టణంలోని బి1 కార్యాలయంలో ప్రభుత్వ సంక్షేమ,అభివృద్ధి పథకాల పురోగతిపై చెన్నూరు నియోజక వర్గ పంచాయతీ రాజ్, మున్సిపల్ రెవిన్యూ అధికారులతో ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డులు,రోడ్లు,డ్రైనేజీల నిర్వహణపై కార్మిక,గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి రివ్యూ మీటింగ్ నిర్వహించారు.అనంతరం విలేకరులతో నిర్వహిం చిన సమావేశంలో మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ...నూతన బొగ్గు గనుల టెండర్ లో సింగరేణి సంస్థ పాల్గొనేలా ప్రణాళికలు రూపొందిస్తుందని,సింగరేణి సంస్థలో కొత్త గనులు,కొత్త ఉద్యోగాలు తీసుకువచ్చి స్థానికులకే అవకాశాలు కల్పించేవిధంగా రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు చేపడుతుందని స్పష్టం చేశారు.గత పదేళ్లు పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం చెన్నూరు నియోజకవర్గం అభివృద్ధిని పట్టించుకోలేదని,విద్య వ్యవస్థను బలోపేతం చేసే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని అందుకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 10 వేల ఉపాధ్యాయుల పోస్టులు భర్తీచేశామని, నియోజకవర్గంలో 200 వందల కోట్లతో ఇంటిగ్రేటెడ్ పాఠశాల తీసుకువచ్చామని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలో ఇన్ఫ్రాస్ట్ర క్చర్ బాగుందని,ఈ ఆర్థిక సంవత్సరంలో 70 శాతం అడ్మిషన్లు పెరిగాయని పేర్కొన్నారు.ఎన్నికల సమయంలో ఈవీఎం మిషన్లు హ్యాక్ అవుతున్నా యని,దేశంలో ఎన్నికల సరళినీ ఈవీఎంల ద్వారా కాకుండా బ్యాలెట్ పద్ధతిలో కొనసాగించా లని ఎన్నిల కమిషన్ ను రాహుల్ గాంధీ కోరితే బిజెపి తప్పు పడుతుందని బీహార్ లో ఒక్కొక్క నియోజకవర్గంలో లక్ష దొంగ ఓట్లు నమోదు అయ్యాయని,రాహుల్ గాంధీ మీడియా ముందు ప్రవేశపెట్టారని ఎలక్షన్‌కు సంబంధించిన ఓటర్ జాబితాను ఇవ్వమని రాహుల్ గాంధీ కోరితే ఎలక్షన్ కమిషన్ డేటా డిలీట్ చేశామని చెప్పడం విడ్డూరంగా ఉందని తెలిపారు.ఎన్నికల ఓటింగ్ ప్రక్రియలో అవకతవకలకు తావులేకుండా బ్యాలెట్ పద్ధతిని ప్రవేశ పెట్టాలని అన్ని పార్టీలు కోరుతున్నాయని అన్నారు. తెలంగాణ ప్రజల సొంతింటి కల ఆకాంక్షను గత బీఆర్ఎస్ ప్రభుత్వం నమ్మించి మోసం చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, ఇందిరమ్మ ఇండ్లను పంపిణీ చేస్తున్నామని, చెన్నూరులో 3800 ఇందిరమ్మ ఇండ్లను మంజూ రు చేశామని,అలాగే నియోజక వర్గ ప్రజలకు త్రాగునీటి కష్టాలను తీర్చేందుకు 100 కోట్లతో అమృత్ స్కీమ్ పనులు కొనసాగుతు



న్నాయని తెలిపారు.చెన్నూరు నియోజకవర్గంలో ఇసుక మాఫియా భూదందాల కు చెక్ పెట్టడం జరిగిందని ఈ సందర్భంగా తెలిపారు. లక్ష కోట్లతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్ కమీషన్లకే పరిమితమైందని కానీ అవే లక్ష కోట్లతో తెలంగాణలోని నిరు పేదలందరికీ డబుల్ బెడ్రూం ఇండ్లు వచ్చేవని కేవలం కమిషన్ల కోసమే గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రాజెక్టులు చేపట్టిందని ఆరోపించారు.

## ఆలయాలపై దాడులను ఖండించిన బీజేపీ నాయకులు..

**దాడులు చేసే వారిని కఠినంగా శిక్షించాలి**
**రంగారెడ్డి జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్**
**బీజేపీ డిమాండ్..**



**రాజేంద్రనగర్,ఆగస్టు10(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో ఆలయంలో గుర్తు తెలియని వ్యక్తి ప్రవేశించి ధ్వంసం చేయడం ఏంటని రంగారెడ్డి జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్ బీజేపీ నాయకులు మండిపడ్డారు.ఇలాంటి చర్యలకు పాల్పడే వారిని సహించేది లేదని హెచ్చరించారు.సర్కిల్ పరిధిలోని 280 వద్ద గల శ్రీశ్రీశ్రీ బంగారు మైసంబావు దేవాలయంలో గుర్తు తెలియని వ్యక్తి ప్రవేశించి ఆలయంలోని హనుమాన్ దేవాలయంలో ధ్వంసం చేయడాన్ని బీజేపీ నాయకులు ఖండించారు.ఈ మేరకు వారు సంఘటన స్థలాన్ని వారు సందర్శించి ఆలయంలో పరిస్థితిని పరిశీలించారు.ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ...హనుమాన్ దేవాలయంలో గుర్తు తెలియని వ్యక్తి ప్రవేశించి కొంత భాగాన్ని ధ్వంసం ఎలా చేశారని ప్రశ్నించారు.పిల్లర్ నెంబర్ 280 పరిసర ప్రాంతాల్లోని సీసీటీవీ కెమెరాల ఫుటేజ్‌ను పరిశీలించి పూర్తి సమాచారం సేకరించాలని, బాధ్యులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ దేవాలయంలో ప్రతి రోజు పూజలు జరుగుతుంటాయని,ప్రతి ఆమావాస్యా రోజు అన్నదానం సేవా కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు.అందువల్ల భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు మళ్లీ జరగకుండా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని కోరారు.ఇటీవలి కాలంలో ఆలయాలను ధ్వంసం చేయడం పెరిగిపోయిందన్నారు.ఇలాంటి వారిని కఠినంగా శిక్షించాలన్నారు. ఆలయాన్ని సందర్శించిన వారిలో నాయకులు మహిపాల్ రెడ్డి,వై.శ్రీధర్ హరికిషన్ జీ,సందీప్ ముదిరాజ్,ఎం.ప్రభాకర్ రెడ్డి,ఎస్.రాజశేఖర్ రెడ్డి ఎస్.సన్నీ రెడ్డి,దీపక్,శ్రీను,పి.త్రిభువన్ రెడ్డి తదితరులు సందర్శించారు. పోలీసులు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆధ్వర్యంలో తాత్కాలిక మరమ్మతులు చేపట్టి భద్రతా ఏర్పాట్లు చేశారు.

## గ్రామ గ్రామాన అభివృద్ధి పనులు

**ప్రతీ గడపగడపకు సంక్షేమ ఫలాలు...**
**మహిళలను కోటీశ్వరులను చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం..**
**పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు**



**పెద్దపల్లి,ఆగస్టు10(సూర్య రేఖ ):** పెద్దపల్లి మండలం అప్పన్నపేట బొంపల్లి మేరపల్లి గ్రామాల్లో ఆదివారం రూ.1.10 కోట్ల నిధులతో చేపట్టిన రోడ్లు,డ్రైనేజీలు,వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలతో పాటు మహిళా సంఘ భవనం,అప్పన్నపేటలో కామన్ సర్వీస్ సెంటర్ ప్రారంభించిన పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఆయా గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అందజేసి,ఇళ్ల నిర్మాణాలకు ముగ్గులు పోశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్టు చెప్పారు.పేదలకు ఇందిరమ్మ ఇండ్లు,కొత్తగా రేషన్ కార్డులు,మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం,రైతులకు రూ.రెండు లక్షల రుణమాఫీ,రూ.500లకే గ్యాస్ సిలిండర్,రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ,రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా వైద్య సదుపాయానికి రూ.10 లక్షల పెంపు,కటింగులు లేకుండా వడ్ల కొనుగోలు,సన్నవడ్లకు రూ.500 బోనస్,ఇసుక సులభతరం వంటి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు ప్రజల ముంగిటకు తీసుకువచ్చినట్టు చెప్పారు.ప్రతి కుటుంబానికి కూడా కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందుతున్నాయని అన్నారు.మరోవైపు గ్రామ గ్రామాన ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు అభివృద్ధి పనులను చేపడుతున్నట్లు చెప్పారు.తమ సేవలను గుర్తించి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తాను,కాంగ్రెస్ పార్టీ బలపరిచే అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు,అరె సంతోష్,సందవేణి రాజేందర్ చింతపండు సంపత్,కాలబోయిన మహేందర్,నుగుల్లా మల్లయ్య,ఏడ్లి శెంకర్,బొంకురి అవినాష్,ముత్యాల నరేష్,జెడల రాజు వేరేశం రాజు శ్రీనివాస్,శ్రీకాంత్ శ్రీనివాస్,నరేష్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్స్,కు న్యాయం చేయండి

**మంత్రి వివేక్ వెంకటస్వామికి ఫీల్డ్ అసిస్టెంట్లు వినతి**




**మందమర్రి,ఆగస్టు10(సూర్యరేఖ)** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్స్ (క్షేత్ర సహాయకులు)కు పేస్కేలు వర్తింపచేస్తూ ఉద్యోగ భద్రత కల్పించి న్యాయం చేయాలని కోరుతూ కార్మిక,గనులశాఖ మంత్రి వివేక్ వెంకటస్వామికి ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్ లతో కలిసి జిల్లా గౌరవ కార్యదర్శి ఈద లింగయ్య వినతి పత్రం అందజేశారు. ఆదివారం బీ1ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయానికి విచ్చేసిన మంత్రికి వినతి పత్రం అందించిన అనంతరం ఈద లింగయ్య మాట్లాడుతూ...2023 సాధారణ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కాగానే కొత్త పిఆర్సి ఏర్పాటు చేసి ఆరు నెలల లోపు సిఫారసులు అమలు చేస్తామని స్పష్టమైన హామీలను ఇచ్చి, వాటిని ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిందని గుర్తు చేశారు. ఫీల్డ్ అసిస్టెంట్లకు,అంగన్ వాడిలకు, ఆశావర్కర్లకు ఐకెపి ఉద్యోగులకు ఎన్.ఆర్.ఇ.జి. ఎస్ ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్,లకు తక్షణమే వేతనాలు పెంచి ఉద్యోగ భద్రత కల్పిస్తామని మేనిఫెస్టోలో హామీ ఇచ్చారని,కానీ ఇప్పటివరకు అమలు పరచటం లేదని గుర్తు చేశారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లోని 2006 సంవత్సరంలో రాత పరీక్ష రాసి,రోస్టర్ పద్ధతి అనుగుణంగా రిజర్వేషన్ ద్వారా నియామకం చేయబడిన మేము రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతంలో పేద ప్రజలకు పనులు కల్పిస్తూ,వారికి సకాలంలో వేతనాలు అందిస్తూ పారదర్శకతతో మరుగుదొడ్ల నిర్మాణం,వన మహోత్సవం,పల్లె ప్రకృతి వనాలు, స్మశాన వాటికలు క్రీడా ప్రాంగణాలతో పాటు ప్రభుత్వం సూచించిన మేరకు గ్రామీణ ప్రాంతాలలో సమర్థవంతంగా కీలకపాత్ర పోషిస్తూ ప్రభుత్వానికి జాతీయస్థాయిలో అనేకమార్లు అవార్డులు తీసుకురావడంలో మా వంతు పాత్ర కీలకంగా పోషిస్తున్నామని తెలిపారు.జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్లుగా గత 19 ఏళ్ల నుంచి చాలీచాలని జీతాలతో మా జీవితాలను నెట్టుకొని వస్తున్నామని,పిఆర్సి విధానానికి అనుగుణంగా జీతాలు లేకపోవడంతో మేము మా కుటుంబాలను ఆర్థిక భారంతో నెట్టుకొస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.అంతేకాకుండా ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న ఏ ఉద్యోగికి లేనివిధంగా ఫీల్డ్ అసిస్టెంట్ల మీద ఆచరణకు సాధ్యం కాని టార్గెట్లు మోపుతూ పని దినాల విధానంతో 4779 సర్కులర్ తెచ్చి గత 19 ఏళ్లుగా మానసికంగా,శారీరకంగా ఇబ్బందులకు గురి చేసినా ఓర్చుకోని పని చేసినా కూడా ఉద్యోగాలను తొలగించే విధంగా ఉన్న సర్కులర్ను వ్యతిరేకిస్తూ ప్రభుత్వానికి ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోలేదని,అట్టి సందర్భంలో రాష్ట్ర వ్యాప్తంగా నిరసన తెలుపుటకు ఫీల్డ్ అసిస్టెంట్లమందరం ప్రభుత్వానికి నోటీసు ఇచ్చిన వెంటనే గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2020 మార్చ్ 13న అకారణంగా విధులనుంచి తొలగించి 2 సంవత్సరాల 5 నెలలు కరోనా సమయంలో అనేక ఇబ్బందులకు గురిచేస్తూ నిర్ణయాలను తీసుకోవడం జరిగిందని తెలిపారు. అందువలన దాదాపు 128 మంది ఫీల్డ్ అసిస్టెంట్లు ప్రాణాలు కోల్పోయారని,2 సంవత్సరాల 5 నెలల జీతాలను కూడ కోల్పోవడం జరిగిందని తెలిపారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఫీల్డ్ అసిస్టెంట్లకు పేస్కేల్ వర్తింపచేసి,ఉద్యోగ భద్రత కల్పించాలని 4779 సర్క్యులరును రద్దు చేసి,లిస్టు-3 కింద ఉద్యోగాలు కోల్పోయిన వారిని మళ్లీ ఉద్యోగాల్లోకి తీసుకోవాలని,పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనం రు.35000 ఇవ్వాలని, ఫీల్డ్ అసిస్టెంట్ల హెల్త్ కార్డులు,జీవిత బీమా కల్పించాలని గత ప్రభుత్వంలో పని చేసి కోల్పోయిన 31నెలల జీతాలను చెల్లించాలని డిమాండ్ చేశారు.అర్హత గల ఫీల్డ్ అసిస్టెంట్లకు ప్రమోషన్లు కల్పిస్తూ,మండల పరిధిలో బదిలీ కల్పించాలని,ఫీల్డ్ అసిస్టెంట్లకు ఉద్యోగ సమయంలో మరణించిన వారికి 10 లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని,ఫీల్డ్ అసిస్టెంట్లకు రెండవ పిఆర్సికి అనుగుణంగా జీతాలు పెంచాలని అదేవిధంగా ఉద్యోగ భద్రత అంశాన్ని కూడా మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన విధంగా అమలు చేయాలని,మా విన్నపాన్ని స్వీకరించి మా సమస్యలను పరిష్కస్తారని ఆశిస్తూ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నామని తెలిపారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను పరామర్శించిన ఆవుల రాజిరెడ్డి





**కొల్చారం,ఆగస్టు10(సూర్యరేఖ)** కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఆపద వస్తే నేనున్నానంటూ వెన్ను తట్టి ప్రోత్సహించే మనసున్న మహారాజు నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి కొల్చారం మండలంలోని ఆదివారం చిన్న ఘనాపూర్ గ్రామంలో బ్రెయిన్ స్ట్రోక్ తో బాధపడుతున్న మాజీ సర్పంచ్ వడ్ల లక్ష్మీపతిని, పాము కాటు గురై చికిత్స పొందిన గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాజబోయిన అశోక్ లను నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి పరామర్శించి వారికి మనో ధైర్యాన్ని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల కోశాధికారి చందాపురం మధుసూదన్ రెడ్డి,గ్రామశాఖ ఉపాధ్యక్షుడు దార ప్రకాష్,తాటి సత్యనారాయణ, కరుణాకర్ రెడ్డి,వెంకట్ రామ్ రెడ్డి,సుధీర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు హరీష్,తదితరులు పాల్గొన్నారు.

# నామాల యాదగిరి డిప్యూటీ కమిషనర్ గా పదోన్నతి

**రాజేంద్రనగర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో యాదగిరి సన్మానం**

**ఉప్పల్,ఆగస్టు10(సూర్యరేఖ)** రామంతపూర్ గాంధీనగర్ నివాసి నామాలయాదగిరి ప్రస్తుతం సరూర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ లో అసిస్టెంట్ కమిషనర్ గా విధులు నిర్వహిస్తున్నారు. ఇటీవల ప్రభుత్వ ద్వారా వారికి డిప్యూటీ కమిషనర్ గా పదవి ఉన్నతని పొందిన సందర్భంగా ఆదివారం రాజేంద్రనగర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వారిని సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా సంఘం పెద్దలు రుద్రారం నరసింహ,బండారి బిక్షపతి, హైకోర్టు న్యాయవాది కోండ్రోన్ పల్లి. గిరిబాబు మాట్లాడుతూ. యాదగిరి చిన్నప్పటి నుంచి కష్టపడే స్వభావి దళిత సామాజిక వర్గంలో వారు ఉన్నత విద్యని అభ్యసించి ఎన్నో అవరోధాలు వచ్చినప్పటికీ వాటి అన్నిటిని జయిస్తూ ఈ స్థాయికి రావడంలో వారి కష్టం వారి త్యాగం ఎంతగానో యువతకి స్ఫూర్తి దాతగా నిలిచారన్నారు. ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. నామాల యాదగిరి ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న వారికి చదువుకి నిధుల ఆటంకాలు ఉంటే వారి దృష్టికి తీసుకు వచ్చిన ఎడల వారిని హక్కున చేర్చుకొని వారి బాగోగులు ఆర్థిక పరిస్థితుల్లో ఫీజు కాలేజ్ ఫీజు ట్యూషన్ ఫీజు వంటివి తన బాధ్యతగా తీసుకుంటానని



సందర్భంలో తెలియడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ సంక్షేమ సంఘం సభ్యులు కొమ్ము ప్రవీణ్,పోకల మహేష్,నామాల శ్రీనివాస్,చేగోరి శ్రీనివాస్ యనమల రాకేష్,దొడ్డి జంగయ్య,కొమ్ము ప్రశాంత్ కొమ్ము వినీల్,జగదీష్, కార్తీక్,తదితరులు పాల్గొన్నారు

## లాభాల ప్రకటనపై గుర్తింపు సంఘం, యాజమాన్యం మౌనం వీడాలి

**విమర్శించడం కాదు..మీ బాధ్యతను గుర్తు చేస్తున్నాం..**
**సీఐటీయూ నాయకులు**




**రామకృష్ణాపూర్,ఆగస్టు10(సూర్యరేఖ)** ఆర్థిక సంవత్సరం ముగిసి,ఆగస్టు వచ్చినప్పటికీ సింగరేణి సంస్థ సాధించిన లాభాలను ప్రకటించకుండా మిన్నకుంటున్న యాజమాన్య మౌనం సరికాదని,ఈ విషయంలో గుర్తింపు సంఘం వైఖరి సరైనది కాదని వెంటనే లాభాలు కార్మికులకు తెలియజేయాలని సీఐటీయు నాయకులు డిమాండ్ చేశారు.ఆదివారం రామకృష్ణాపూర్లోని యూనియన్ కార్యాలయంలో ఉపాధ్యక్షులు వడ్లకొండ ఐలయ్య అధ్యక్షతన మందమరి ఏరియా ముఖ్య కార్యకర్తలకు ఏర్పాటు చేసిన సమావేశంలో రక్షణతో పాటు ఇతర అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం బ్రాంచ్ అధ్యక్ష కార్యదర్శులు ఎస్ వెంకట్ స్వామి,అల్లి రాజేందర్ లు మాట్లాడుతూ..తాము గతంలో జూలైలో ఇప్పించామని గొప్పలు చెప్పే నేటి నాయకులు ఆగస్టు వచ్చిన లాభాలు ప్రకటించకుండా ఉన్న యాజమాన్యాంపై ఒత్తిడి తేకుండా మిన్నకుండడం వెనక ఆంతర్యమేమిటో చెప్పాలని,గత సంవత్సరం లాభాలు ప్రకటించిన తీరుపై కార్మికులు గుర్రుగా ఉన్నారని,ఈ సారి అలాంటి పొరపాట్లు జరగకుండా చూడాలని,క్రింది స్థాయి గెలిచిన సంఘం నాయకులు కార్మికులకు ఏమి చెప్పాలో తెలియక సతమవుతున్నారన్న సంగతి తెలుసుకోవాలన్నారు. ఇటీవల గుర్తింపు సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కలిసి స్ట్రక్చర్ సమావేశాలపై సర్కులర్లు ఇవ్వమని అడిగామంటున్నారే తప్ప లాభాలపై ప్రకటన చేయకపోవడం సరికాదన్నారు.ప్రతిపక్షాలుగా సేఫ్టీ కమిటీలపై ప్రశ్నిస్తే యువతకు ప్రాధాన్యం ఇవ్వద్దంటున్నారంటూ తప్పుడు మాటలు మాట్లాడే నాయకులు స్ట్రక్చర్ సమావేశాల్లో ఎందుకు యువతకు ప్రాధాన్యత కల్పించలేకపోయారో చెప్పాలని,సేఫ్టీ కమిటీలలో అనుభవజ్ఞులు ఉన్నప్పుడే వారి అనుభవంతో ప్రమాదాలు జరగకుండా యాజమాన్యానికి సూచనలు ఇచ్చే అవకాశం ఉందన్న సంగతి తెలుసుకోవాలన్నారు. గతంలో గుడి పేరు మీద చందాలు రికవరీ చేసుకున్న చరిత్ర మీకు ఉన్నదనీ,మమ్మల్ని కార్మికులు స్వచ్ఛంగా ఆదరిస్తారని, ఏరియాలో సిఐటియు ఎదుగుదలను ఓర్వలేక చేసే నాయకులు తమ వెనుక ఏమి మాట్లాడుకుంటున్నారో తెలుసుకోవాలని హితవు పలికారు.ప్రతిపక్షాలుగా ఇచ్చిన ఎన్నికల హామీలను ఎప్పటికప్పుడు గుర్తు చేస్తూనే మీపై ఒత్తిడి తెస్తామని అందులో భాగంగానే ఇటీవల కమిటీలపై ఒత్తిడి చేస్తే తప్పుని పరిస్థితుల్లో యాజమాన్యాన్ని మీరు అడిగిన సంగతి గుర్తుంచుకోవాలని సంవత్సరంన్నర గడిచిన ఇప్పటికి మేనిఫెస్టో హామీలు అమలు చేయలేక పోతున్నారన్నారు.స్వయానా మీ అధ్యక్షులు బాట బూట్ల విషయం మాటలకే పరిమితమైంది తప్ప ఇప్పటివరకు వేరే కంపెనీ బూట్లు ఇస్తున్న పట్టించుకోవడంలేదని,నాణ్యమైన రక్షణ పరికరాలు కావాలని అడుగుతున్నామని ఇంకెంతకాలం గడుపుతారని అన్నారు.బూర్జువ యూనియన్ల వలె కాకుండా వామపక్ష యూనియన్ గా కార్మిక సమస్యలపై నిక్కచ్చిగా యాజమాన్యంతో పోరాడాలని ఓడిన సంఘాలను విమర్శించడం కాదన్న సంగతి గుర్తు ఎరగాలని,కార్మికుల్లో మీ ప్రభావం తగ్గుతున్నదని,తోటి సోదర సంఘంగా మీ బాధ్యతను ఎల్లవేళలా గుర్తు చేస్తూ మీ చేత పనిచేయడానికి సిద్ధంగా ఉంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు వడ్లకొండ ఐలయ్య,అలవాల సంజీవ్ వివిధగనుల ముఖ్య నాయకులు జడల ప్రవీణ్,ఆగిడి రాజ్ కుమార్ నాగవెల్లి శ్రీధర్,ధనిశెట్టి సురేష్,బద్రి ఆదర్శ్,లింగాల రమేష్,మాహమ్మద్ తాజుద్దీన్,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పేరుతో ప్రజాధనం వృధా..

**తెలంగాణ బహుజన ముక్తి పార్టీ ప్రధాన కార్యదర్శి**
**గుట్టంపల్లీ శ్యామల్ రాజ్**



**రాజేంద్రనగర్,ఆగస్టు10 (సూర్యరేఖ)** అభివృద్ధి అంటూ ప్రజాధనంతో ప్రభుత్వం చేపడుతున్న ఇలాంటి పనులతో గూడు ఉపాధి,ఏ ఆస్తిపాస్తులు లేని పేద ప్రజలకు ఏ విధంగా మేలు కలుగుతుందో అర్థం కాకుండా ఉందని తెలంగాణ బహుజన ముక్తి పార్టీ ప్రధాన కార్యదర్శి గుట్టంపల్లీ శ్యామల్ రాజ్ అన్నారు.ఈ మేరకు ఆయన మాట్లాడుతూ. సంవత్సరాల క్రితం సుమారు కోట్ల ప్రజాధనంతో నిర్మించిన రోడ్డు డివైడర్లు బాగానే ఉన్నా వాటిని త్రవ్వేసి కొత్తగా డివైడర్లు నిర్మించడం డివైడర్ల మీద నిలువెత్తు ఇనుపపట్టీలతో భారికేడ్లు నిర్మించడం ఏ పేదల ఆర్థిక అభివృద్ధికో తెలియడం లేదన్నారు.డివైడర్ మధ్యలో మట్టి కాకుండా మొరం నింపడం ఏం ప్రయోజనాసించో అర్థం కాకుండా ఉందన్నారు. పిల్లర్లకు అమర్చుతున్న మొక్కలను చూడాలని,ఇలాంటి పనులతో పేద ప్రజలకు ఏం మేలు ఒరుగుతుందో అంతు పట్టడం లేదన్నారు.ప్రజల బాగుకంటూ చెబుతారని మరి అనేక అనర్థాలకు కారణం అవుతున్న ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బతీసే మద్యాన్ని ఎందుకు నిషేధించరని ప్రశ్నించారు ఇలాంటి పనులతో ప్రజలకన్నా అధికారులకు ప్రజా ప్రతినిధులకు కాంట్రాక్టర్లకే ప్రజలకన్నా ఎక్కువగా ప్రయోజనము కలుగుతుందేమోనన్న అభిప్రాయము కలుగుతుందన్నారు.కావున ప్రజాధనాన్ని పేద ప్రజల నిర్మాణాత్మక అభివృద్ధి (పేదరిక నిర్మూలన)కి వెచ్చించాలని డిమాండ్ చేశారు.

# మెడికల్ అడ్మిషన్లో జీఓ33ని అమలు చేయాలి






తెలంగాణ విద్యార్థులకు న్యాయం చేయాలి..
నీట్ పేరెంట్స్ అసోసియేషన్ ప్రెస్‌మీట్..

**న్యూఢిల్లీ,ఆగస్టు10(సూర్యరేఖ)**మెడికల్ అడ్మిషన్లో స్థానికత కోసం తీసుకు వచ్చిన జీఓ33ని తప్పకుండా అమలు చేయాలని నీట్ పేరెంట్స్ అసోసియేషన్ డిమాండ్ చేస్తున్నది.నీట్ పేరెంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు సత్యనారాయణ చారి,ప్రధాన కార్యదర్శి రమేష్ కుమార్ పొడిశెట్టి, సుప్రీం కోర్ట్ అడ్వకెట్ రమేష్ విశ్వనాథుల తెలంగాణ ఉద్యోగుల సంఘం గౌరవ అధ్యక్షులు పద్మచారి మీడయాతో మాట్లాడారు. తెలంగాణాలో మెడికల్ అడ్మిషన్లో గతంలో ఆరో తరగతి నుండి ఇంటర్మీడియట్ సెకండ్ ఇయర్ వరకు ఉన్న ఏడేండ్లలో ఏవైనా నాలుగేళ్లు తెలంగాణలో చదివిన వారిని లోకల్ గా పరిగణించేవారని తెలిపారు. అయితే,ఇతర రాష్ట్రాల విద్యార్థులు తెలంగాణాలో చదవకపోయిన 6,7,8,9 తరగతులు చదివినట్లు తప్పుడు స్టడీ సర్టిఫికెట్ల ద్వారా ఇక్కడ మెడికల్ అడ్మిషన్స్ తీసుకోవడాన్ని ప్రభుత్వం గుర్తించిందని చెప్పారు.ఈవిషయంలో తెలంగాణ విద్యార్థులకు జరుగుతున్న అన్యాయాన్ని దృష్టిలో పెట్టుకుని విద్యార్థులకు న్యాయం చేయాలని విశాల దృక్పతంతో జీఓనెం33 ప్రభుత్వం తీసుకురావడం జరిగిందన్నారు. గతయేడాది 2024-25 అడ్మిషన్స్ సమయంలో కొంతమంది కోర్టుకు వెళ్లగా హైకోర్టు, సుప్రీం కోర్టులలో జీఓ 33పై వాదనాలు జరిగాయని పేర్కొన్నారు.చివరి దశలో అడ్మిషన్స్ ప్రక్రియ ఆలస్యం అవుతుందన్న కారణం కావచ్చు,కోర్టుకు వచ్చిన అందరిని నీట్‌యూజీ-2024 కౌన్సిలింగ్ కి అనుమతిస్తామని,మిగిలిన వారికి జీఓ33ని వర్తింపజేస్తామని చెప్పి అడ్మిషన్స్ ప్రక్రియను కొనసాగించడం జరిగిందని తెలిపారు. ఈక్రమంలో జీఓ33 ప్రకారం స్థానికేతరులు 135 మంది కోర్టును ఆశ్రయించి,తెలంగాణ అడ్మిషన్స్ ప్రక్రియలో పాల్గొన్నారని అన్నారు.ఈ అభ్యర్థులలో దాదాపు 86 మంది ఏక్యాటగిరిలో ఎంబీబీఎస్ సీట్లు పొందారని, కొంతమంది బీక్యాటగిరిలో,కొందరు బీడీఎస్‌లలో జాయిన్ అయ్యారు.ఇలా దాదాపు 120పైగా విద్యార్థులు తెలంగాణా మెడికల్ సీట్లు తెలంగాణేతరులు పొందారని ఆవేదన వ్యక్తం చేశారు.సీట్లు పొందిన వారిలలో ఒక్కరూ కూడా ఒకటో తరగతి తెలంగాణాలో చదువని వారని, ఇతర రాష్ట్రాలు దేశాలలో చదివిన వారేనన్నారు. దీనివల్ల నీజమైన తెలంగాణా విద్యార్థులకు అన్యాయం జరిగిందని వివరించారు.అయితే, 2025-26 మెడికల్ అడ్మిషన్లలో జీఓ 33 తప్పకుండా అమలు చేస్తారని తెలంగాణ నుంచి నీట్ ఎగ్జామ్ రాసిన తల్లి తండ్రిలుగా తామంతా భావించామన్నారు. కానీ ప్రస్తుతం ఈ అంశం మళ్లీ హైకోర్టు,సుప్రీం కోర్టులలో విచారణ జరుగుతుందని తెలిపారు. ఇకనైనా ఏ ఉద్దేశంతో అయితే తెలంగాణ విద్యార్థుల భవిష్యత్ కోసం జీఓ33ని తీసుకువచ్చారో.? ప్రభుత్వం తెలంగాణ విద్యార్థుల ప్రయోజనాల కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకొని కోర్టుల అనుమతితో తప్పకుండా జీఓ 33 అమలు అయ్యేలా చూసి,తెలంగాణా విద్యార్థులకు న్యాయం చేయాలని ఈ సందర్భంగా నీట్ పేరెంట్స్ అసోసియేషన్ తరుపున విజ్ఞప్తి చేశారు.

# బీజేపీ బలోపేతంపై ప్రతి ఒక్కరూ దృష్టి పెట్టాలి






ప్రతి కార్యకర్త సహకారం వల్లే పార్టీ బలోపేతం సాధ్యం..
కష్టపడి పని చేసిన వారికి తప్పక గుర్తింపు..
మైలార్ దేవ్ పల్లి-2 డివిజన్ బీజేపీ అధ్యక్షులు
సూరెడ్డి వినయ్ రెడ్డి

**రాజేంద్రనగర్,ఆగస్టు10(సూర్యరేఖ)** నిరంతరం ప్రజల సమస్యల పరిష్కారానికి చొరవతో పని చేయడం జరుగుతుందని మైలార్ దేవ్ పల్లి-2 డివిజన్ బీజేపీ అధ్యక్షులు సూరెడ్డి వినయ్ రెడ్డి అన్నారు.ఆదివారం సూరెడ్డి వినయ్ రెడ్డి ఆధ్వర్యంలో డివిజన్ కార్యవర్గ కమిటీ ఏర్పాటు సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కార్యకర్తలకు బీజేపీ నాయకులు సూరెడ్డి వినయ్ రెడ్డి సూచనలు ఇచ్చారు.ఈ సందర్భంగా బీజేపీకి బలం కార్యకర్తలేనని అన్నారు.పార్టీలో ఏ బాధ్యత ఇచ్చినా పార్టీ జెండా కోసం పనిచేయాలన్నారు.పార్టీ అభివృద్ధిలో ప్రతి కార్యకర్త పాలుపంచుకోవాలన్నారు.ప్రతి కార్య కర్త తనకు సహకారం అందించినప్పుడే పార్టీ బలోపేతం సాధ్యం అవుతుందని అన్నారు. క్షేత్ర స్థాయిలో పార్టీని ప్రజలకు చేరువ చేసేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నిర్దేశించారు.అన్ని స్థాయిల్లోని కమిటీలను బలోపేతం చేసుకోవాల్సిన ఉంటుందని చెప్పారు.పార్టీని బలోపేతం చేయడం తన ఒక్కరి వల్లే సాధ్యం కాదని అందరి సహకారం కావాలని కోరారు. పార్టీ ప్రతిఒక్కరిని గుర్తిస్తుందని,కేంద్ర మంత్రి బండి సంజయ్ ఓ మామూలు కార్పొరేటర్ స్థాయి నుంచి రాష్ట్ర అద్యక్షులు అయ్యారని కేంద్రమంత్రి అయ్యారని అన్నారు. అదే విధంగా బెంగుళూరు ఎంపీ తేజస్వి సూర్య ఒక మామూలు బీజేపీ యువమోర్చా కార్యకర్త నుంచి ఎంపీ అయ్యారన్నారు. జాతీయ యువ మోర్చా అధ్యక్షులు అయ్యారు కాబట్టి ప్రతి ఒక్కరూ పార్టీ జెండా కోసం పని చేయాలని వ్యక్తుల కోసం కాదని మీకు ఏ బాధ్యత ఇచ్చినా ఆ బాధ్యతను సమర్ధవంతంగా పని చేయాలని పార్టీలో ఆరు మోర్చలు ఉంటాయి కాబట్టి ప్రతి ఒక్కరికి అవకాశాలు వస్తాయన్నారు.పార్టీ మీ వర్క్ చూసిగుర్తిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్లమెంట్ ఎస్సీ మోర్చా నాయకుడు జోగు రవి,ఓబీసీ స్టేట్ ఎక్సిక్యూట్ మెంబెర్ అడికే రాజు,ఓబీసీ మోర్చా జిల్లా నాయకులు రావుల భాస్కర్ ఎన్ మురళీ ధర్ రెడ్డి,బొమ్మరాజు నరసింహ వెంకట్రమణ గుప్తా,బల్ల శ్రీనివాస్ యాదవ్ గూడూరి అంజి జే.వినయ్ కుమార్ జేఎం శ్రీను జే.నగేష్ భాస్కర్ శరణ్ నిఖిల్ అరుణ్,హర్ష,శశిరెడ్డి, సందీప్ సాయి తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ జర్నలిస్ట్ కూతురి వివాహ మహోత్సవం



**మంథన,ఆగస్టు10(సూర్య రేఖ):** మంథనిలో సీనియర్ జర్నలిస్టుగా పేరుగాంచిన కొమురోజు మారుతి-కరుణశ్రీ దంపతుల కూతురు వర్షిని-రాజేందర్ ల వివాహ మహోత్సవం ఆదివారం స్థానిక శివకిరణ్ గార్డెన్స్ లో వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి వివిధ రంగాల్లోని ప్రముఖులతో పాటు ప్రెస్ క్లబ్ సభ్యులు బంధుమిత్రులు నూతన వధూవరులైన వర్షిని-రాజేందర్ దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అంకరి కుమార్,ఉపాధ్యక్షుడు బర్ల సంపత్ ప్రధాన కార్యదర్శి పోతరాజు సమ్మయ్య సహాయ కార్యదర్శి గంధం అంజి బాబు కోశాధికారి తగరం రాజు సీనియర్ జర్నలిస్టులు కొమురోజు చంద్రమోహన్ అంకరి ప్రకాష్, కంది కృష్ణారెడ్డి పెండ్యాల రాంకుమార్ లక్కాకుల నాగరాజు బాసాని సాగర్,ఒజ్జల శ్రీనివాస్,లింగాల సురేష్ కేసారాపు రవి,బండారి సమ్మయ్యతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## విరక్ష హెల్త్ కేర్ హాస్పిటల్ ను ప్రారంభం

మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



**మంథని, ఆగస్టు10(సూర్య రేఖ ):** హైదరాబాద్ కూకట్ పల్లిలో విరక్ష హెల్త్ కేర్ హాస్పిటల్ ను పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్ సింగ్ తో కలిసి మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ప్రారంభించి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం వారికి హాస్పిటల్ యాజమాన్యం శాలువాతో సన్మానించి వారి చిత్రపటాని బహూకరించారు.

## ఈశ్వర కృప వృద్ధాశ్రమాన్ని సందర్శించిన వాతావరణం మార్పుల సంయుక్త కార్యదర్శి శరత్ కుమార్




**గోదావరిఖని,ఆగస్టు10(సూర్య రేఖ ):**ఈశ్వర కృప వృద్ధాశ్రమాన్ని భారత ప్రభుత్వ అడవులు,వాతావరణం మార్పుల సంయుక్త కార్యదర్శి శరత్ కుమార్ పల్లెర్ల సందర్శించడం జరిగినది.ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో వృద్ధులకు నూతన వస్త్రాల పంపిణీ చేసిన తర్వాత శరత్ కుమార్ మాట్లాడుతూ..ఈశ్వర కృప వృద్ధాశ్రమము ఆహ్లాదకరమైన వాతావరణంలో వృద్ధులకు ఆహార సంరక్షణ,మంచి వసతిని అందజేస్తుందని నిర్వాహకులను అభినందించారు.ఈ సందర్భంగా ఆశ్రమా అధ్యక్షులు స్వామి మాట్లాడుతూ..ఆశ్రమ అభివృద్ధికి సహకరించాలని ప్రభుత్వము నుండి,ప్రభుత్వ రంగ సంస్థల నుండి ఆశ్రమ వాసులకు కనీస కొరత లేకుండా వారు సహాయపడేటట్టు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ కంపెనీ ఏజెంటు చిలుక శ్రీనివాస్,ఎన్ టిపిసి ఎస్సై లచ్చన్న,ఆశ్రమ డైరెక్టర్లు గంట సత్తయ్య,మాధవరెడ్డి,సుంక లింగమూర్తి లక్ష్మీరాజం,బట్టల వెంకటయ్య జాకా సత్యనారాయణ,కోటగిరి శ్రీనివాసరావు,సలహాదారుడు అలుగువెల్లి సీతారాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుడు కష్టంలో ఉంటే అండగా ధైర్యాన్ని కల్పిస్తూ అండగా నిలబడడమే నా బాధ్యత

రామగుండం శాసనసభ్యులు ఎంఎస్ రాజ్ ఠాకూర్



**రామగుండం,ఆగస్టు10(సూర్య రేఖ):** రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎంఎస్ రాజ్ ఠాకూర్ తన చిన్ననాటి మిత్రులు జగన్ మోహన్ రావు కుటుంబాన్ని పరామర్శించారు.వారి సతీమణి న్యూరోలాజికల్ సమస్యతో హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సందర్భంలో స్వయంగా ఆసుపత్రికి వెళ్లి ఆమె ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని,కుటుంబ సభ్యులను ధైర్యం చెప్పారు.ఆమె త్వరితగతిన కోలుకోవాలని ఎమ్మెల్యే ఆకాంక్షిస్తూ,అవసరమైన అన్ని విధాల సహకారం అందించేందుకు తమ పూర్తి సహాయాన్ని ప్రకటించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..”స్నేహితులు కష్టాల్లో ఉన్నప్పుడు మా బాధ్యతగా వారి పక్కన ఉండటం నా ధర్మంగా భావిస్తున్నానన్నారు.

# దొంగతనం జరిగిన 24 గంటల్లోనే కేసు ఛేదించిన పోలీసులు

**పోలీసులను అభినందించిన ఏసీపీ రవికుమార్**





**బెల్లంపల్లి,ఆగస్టు10(సూర్య రేఖ)** దొంగతనం జరిగిన 24 గంటల్లోనే కేసును ఛేదించడమే కాకుండా,నిందితున్ని అరెస్టు చేసి సొత్తు సైతం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.సీసీ కెమెరాలు అందుబాటులో ఉంటే కేసులను వెంటనే పరిష్కరించేందుకు వీలుంటుందని,దానికి ఈ దొంగతనమే ఉదాహరణ అంటూ పోలీసులు చెబుతున్నారు. కాలనీలు,గృహాల్లో ఖచ్చితంగా సీసీ కెమెరాలు బిగించుకోవాలని పిలుపునిస్తున్నారు. మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్లోని పద్మావతి కాలనీకి చెందిన మేకల రాజయ్య తన కుటుంబ సభ్యులతో కలిసి ఈ నెల 8వ తేదీన వరలక్ష్మి వ్రతం జరుపుకున్నారు.రాత్రి పడుకుని తెల్లవారే సరికి చూడగా,బ్యాగులో ఉంచిన సుమారు 13 తులాల బంగారు ఆభరణాలు మాయం అయ్యాయి.దీంతో బాధితుడు రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.ఈ మేరకు ఎస్సై రాజ శేఖర్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.దీంతో బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ పర్యవేక్షణలో దర్యాప్తును ముమ్మరం చేశారు.మందమర్రి సీఐ శశిధర్ రెడ్డి రామకృష్ణాపూర్ ఎస్సై రాజశేఖర్,మందమర్రి ఎస్సై రాజశేఖర్,సీసీఎస్ ఎస్ఐలు మధుసూదన్,లలిత సిబ్బందితో కలిసి నాలుగు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి గాలింపు చర్యలు చేపట్టారు.బంగారం అమ్మేందుకు వెళుతుండగా పట్టుబడి దొంగ దర్యాప్తులో భాగంగా దొంగతనం ప్రాంతంలోని సీసీ కెమెరాల ఫుటేజీని పరిశీలించగా,ఓ వ్యక్తి అనుమానాస్పదంగా తిరుగుతున్నట్లు గుర్తించారు. ఆదివారం అమ్మా గార్డెన్ ఏరియాలోని సీసీ ఫుటేజీల్లో సైతం అదే వ్యక్తి అక్కడ కనిపించడంతో పోలీసులు వెంటనే ఆ ప్రాంతానికి చేరుకున్నారు.పోలీసులను చూసిన నిందితుడు పారిపోయేందుకు ప్రయత్నించగా బృందాలు అతడిని చాకచక్యంగా పట్టుకున్నారని వెల్లడించారు.దొంగిలించిన బంగారాన్ని అమ్మేందుకు వెళ్తుండగా పట్టుబడినట్లు తెలిపారు. ప్రతి ఇంటికి సీసీ కెమెరా తప్పనిసరి ఏసీపీ రవికుమార్,బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ మాట్లాడుతూ. నిందితుడు జాడి సురేష్ రాజీవ్ నగర్,మంచిర్యాలలో ఉంటాడని,అతనిపై ఇప్పటికే ఐదు కేసులు ఉన్నట్లు తెలిపారు.నిందితుడి వద్ద నుంచి 13 తులాల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకుని,అతడిని కోర్టులో హాజరుపరిచి రిమాండ్కు తరలించినట్లు స్పష్టం చేశారు.ఈ కేసును ఇంత త్వరగా ఛేదించడంలో సీసీ కెమెరాల ఫుటేజ్ అత్యంత కీలక పాత్ర పోషించిందన్నారు.నేరాల నియంత్రణలో నేరస్తులను గుర్తించడంలో సీసీ కెమెరాలు పోలీసులకు ఎంతగానో సహాయపడతాయని నివాస గృహాలు,వ్యాపార సంస్థల వద్ద తప్పనిసరిగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు.అదేవిధంగా పోలీసులకు రివార్డులు అందించిన ఏసీపీ రవికుమార్ కేసును 24 గంటల్లో ఛేదించి,అత్యంత ప్రతిభకనబరిచిన మందమర్రి సీఐ శశిధర్ రెడ్డి,రామకృష్ణాపూర్ ఎస్ఐ రాజశేఖర్,మందమర్రి ఎస్సై రాజశేఖర్ సీసీఎస్ ఎస్ఐలు మధుసూదన్ లలిత హెడ్ కానిస్టేబుళ్ళు హేమసుందర్ సత్తయ్య సిబ్బంది జంగు రాము రాజేశ్వర్ రావు వెంకటేష్ రాకేష్ మహేష్ సీసీఎస్ కానిస్టేబుళ్ళు సతీష్ శ్రీనివాస్లను ఏసీపీ రవికుమార్ ప్రత్యేకంగా అభినందించి వారికి రివార్డులు అందజేశారు.

## మణుగూరు ఐసిడిఎస్ లో వేధింపులు..

**జీతభత్యాలు ఇవ్వడంలో ఇబ్బందులకు గురి చేసిన అధికారులు..**

**అధికారులు ఇబ్బందుల వల్లనే కనబడకుండా పోయిన ఎల్ డి సి.?**

**తన కొడుకుని తన వద్దకు చేర్చాలని తండ్రి వేడుకోలు..**

**వ్యక్తి కనబడటం లేదని కొత్తగూడెం వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు**

మణుగూరు : ఇంటిగ్రేటెడ్ చిల్డ్రన్స్ డెవలప్మెంట్ సర్వీస్ మణుగూరు నందు క్రింది స్థాయిలో ఉద్యోగుల వేధింపులకు గురవుతున్నారని సమాచారం. మణుగూరు సిడిపిఓ కార్యాలయంలో పనిచేస్తున్నటువంటి ఎల్ డి సి చిరంజీవి గత వారం రోజులుగా కనబడడం లేదని వారి కుటుంబ సభ్యులు కొత్తగూడెం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఆగస్టు 6వ తేదీన ఫిర్యాదు చేశారు. కానీ ఆయన ఆచూకీ ఇంతవరకు దొరకకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు. వృద్ధాప్యంలో ఉన్న తండ్రి తన కొడుకు కనబడడం లేదని విషయాన్ని తట్టుకోలేక కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. అయితే ఐసిడిఎస్ కార్యాలయంలో సిడిపిఓ, పోషక అభినయ్ సెక్టార్ లో పనిచేస్తున్న వ్యక్తి ఎల్డిసి చిరంజీవిని టార్గెట్ చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నందు వల్లనే ఆయన కనపడకుండా వెళ్లిపోయారనేది బంధువుల వాదన. ఆఫీసుకు వచ్చినప్పుడల్లా రిజిస్టర్లో సంతకం పెడితే అది చెల్లదన్నట్టుగా అధికారి కొట్టి వేయడం జరుగుతుందని, అంతేకాక ఆఫీసులో పని చేసే కిందిస్థాయి సిబ్బంది సంతకం పెట్టాలంటే మా అనుమతి తీసుకోవాలని అవమానించడం జరుగుతుందని ఆ డిపార్ట్మెంట్లో కొంతకాలంగా పనిచేసిన చిరంజీవి సోదరి చెప్పుకొస్తున్న మాట. అంతేకాక జీతభత్యాలు చెల్లించాలంటే సిడిపిఓ కి డబ్బులు ఇస్తేనే పేమెంట్ ఇస్తుందని చిరంజీవి సోదరి ఆరోపిస్తోంది. ఆ డబ్బులు కూడా తన అకౌంట్లో వేయకుండా వేరే వారి అకౌంట్ నెంబర్ చెప్పి వారి అకౌంట్లో జమ చేయమని అలా చేస్తేనే పేమెంట్ చేస్తానని ఇబ్బందులకు గురి చేస్తున్నట్టు ఆమె తెలిపింది. గత కొంతకాలం క్రితం చిరంజీవి తన భార్య మధ్య విభేదాలు రావడంతో తను దూరంగా ఉంటుందని, తన భార్యకు సగం జీతం వర్తించేలా కోర్టును ఆశ్రయించడం జరిగిందని, ఆ నేపథ్యంలోనే శాలరీ సర్టిఫికెట్ ఇవ్వవలసిందిగా కోర్టు వారు సిడిపిఓ కు ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటినుండి సిడిపిఓ శాలరీ సర్టిఫికెట్ విషయంలోనూ అంతేకాక జీతా సమయానికి ఇవ్వాలంటే తనకు డబ్బులు చెల్లించాలని వేధిస్తున్నట్లు తన సోదరి పేర్కొంది. వీరు వేధింపులు తాళలేక డిప్యూటేషన్ మీద వేరే ఏరియా కు వెళ్దామంటే అలా కూడా అనుమతి ఇవ్వకుండా వేధించడం వల్లనే తన తమ్ముడు మానసికంగా ఇబ్బందులకు గురై ఎవరికి కనబడకుండా వెళ్లడం జరిగిందని ఆమె తెలిపింది.

# ప్రతి ఎకరానికి సాగునీరు అందేలా కృషి



ఖమ్మం: మ్మం జిల్లాలోని ప్రతి ఎకరానికి కృష్ణ, గోదావరి జలాలను వినియోగించుకుంటూ సాగునీరు అందించేందుకు కృషి చేస్తున్నామని డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఆదివారం రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు మధిర, ఎర్రుపాలెం మండలాలకు సాగునీరు అందించేందుకు 630 కోట్లతో చేపట్టిన జవహర్ ఎత్తిపోతల పథకం పనులకు ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జి మంత్రివర్యులు వాకాటి శ్రీహరి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, మంత్రులు కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, ఎమ్మెల్యేలు రాందాస్ నాయక్, మట్ట రాగమయి లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ నాగార్జునసాగర్ 3వ జోన్ లో ఉన్న ఆయకట్టుకు రెండవ జోన్ నుంచి సాగు నీరు అందించాలని ఈ ప్రాంత ప్రజలు కొన్ని దశాబ్దాలుగా పాలకులకు అనేక సార్లు విజ్ఞప్తి చేశారని అన్నారు. మధిర ప్రాంతంలో కట్టలేరు, వైరా, మున్నేరు నదులు ప్రవహిస్తున్నా నీరు మనకు అందలేదని అన్నారు. కట్టలేరు ప్రాజెక్టు ఆధునికరణ పూర్తి చేశామని అన్నారు. 2012 ప్రాంతంలో జవహర్ ఎత్తిపోతల పథకానికి మంజూరు ప్రతిపాదనలు సమర్పించామని, గత పాలకులు 10 సంవత్సరాల కాలంలో ఈ ప్రాజెక్టు నిర్లక్ష్యానికి గురి చేశారని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రభుత్వం దృష్టికి జరిగిందని అన్నారు. మధిర ప్రాంతంలో అధికంగా వ్యవసాయంపై ప్రజలు ఆధారపడి ఉన్నారని, నీటిని సద్వినియోగం చేసుకుంటేనే ఇక్కడ అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. చిరకాలం గుర్తుండే అద్భుతమైన ప్రాజెక్టుకు నేడు శంకుస్థాపన చేయడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. పాలేరు నుంచి సత్తుపల్లి వరకు నాగార్జున సాగర్ ఎడమ కాలువ ద్వారానే పంటలు పండుతున్నాయని అన్నారు. ప్రతి రోజూ 11 టీఎంసీల నీరు ఆంధ్రప్రదేశ్ తీసుకునేలా పనులు చేస్తుందని, ఈ దోపిడి ఇలాగే కొనసాగితే 20 రోజులలో శ్రీశైలం ఖాళీ అవుతుందని, నాగార్జునసాగర్ చివరి ఆయకట్టు సాగు నీరు అందేలా పోరాటాలు కొనసాగించాలని అన్నారు. జలవనరుల శాఖ నుంచి కోర్టు వరకు అన్ని అవకాశాలను వినియోగించుకుంటూ రాయలసీమ ప్రాజెక్టులు, బనకచర్ల ప్రాజెక్టు అడ్డుకోవాలని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కూడా రాయలసీమ ఎత్తిపోతల పథకం ఆపాలని డిప్యూటీ సీఎం విజ్ఞప్తి చేశారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం కోసం 7 మండలాలను ఏపి కు కట్టబెట్టడం అన్యాయమని అన్నారు. బనకచర్ల గురించి ఆలోచించాలని ఆయన అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జి మంత్రి వాకాటి శ్రీహరి మాట్లాడుతూ, గత పది సంవత్సరాల పాటు డబుల్ బెడ్రూలకులు మోసం చేశారని, ప్రస్తుత ప్రజా ప్రభుత్వం నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేస్తున్నామని అన్నారు. వరి పండించిన రైతులకు గిట్టుబాటు ధరతో పాటు క్వింటాల్ 500 రూపాయల బోనస్ ప్రభుత్వం అందించిందని గుర్తు చేశారు. చేస్తున్నామని అన్నారు. వైద్య , విద్యా, వ్యవసాయ రంగాలలో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలబెట్టేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని అన్నారు. తక్కువ ఖర్చు 630 కోట్లతో 33 వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ చేసే దిశగా జవహర్ ఎత్తిపోతల పథకం ప్రభుత్వం నిర్మిస్తుందని అన్నారు. పేదల సంక్షేమానికి చిత్తశుద్ధితో పనిచేస్తున్న ప్రభుత్వానికి ప్రజలు బలోపేతం చేయాలని ఆయన కోరారు. లినీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, ఖమ్మం ప్రాంతంతో తనకు అత్యంత సన్నిహిత సంబంధాలు ఉన్నాయని అన్నారు. మధిర ప్రాంతానికి గేమ్ చేంజర్ జవహర్ ఎత్తిపోతల పథకం ద్వారా 33 వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరుగుతుందని, వైరా నదిలో 120 రోజులలో 4 టీఎంసీలు ఎత్తిపోసెలా ఈ ప్రాజెక్టు రూప కల్పన చేశామని, ఈ ప్రాజెక్టు నిర్మాణానికి 190 ఎకరాల భూ సేకరణ చేయాల్సి ఉంటుంద గత పాలకులు చేసిన అస్తవ్యస్త పాలన కారణంగా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ చితికి పోయిందని, అటువంటి సమయంలో ఆర్థిక శాఖ, విద్యుత్ మంత్రిగా బాధ్యతలు తీసుకున్న డిప్యూటీ సీఎం అద్భుతంగా పనిచేస్తున్నారని, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతూ పేదల సంక్షేమాన్ని కొనసాగిస్తున్నారని, అదే సమయంలో పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. సీతారామ ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేసి ఉమ్మడి ఖమ్మం జిల్లాకు పుష్కలంగా గోదావరి నది జలాలు తీసుకొని వస్తామని మంత్రి తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్మిస్తున్న బనక చర్లఅడ్డుకుంటామని అన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ, దిండి, సీతారామ, పాలమూరు, దేవాదుల ఇస్తున్నామన్నారు. రూ. 1200 కోట్లతో ఆర్ అండ్ బి రోడ్ల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, జోన్ 3 లో ఉన్న బ్రాంచీ కేనాల్ మీద మధిర, ఎర్రుపాలెంలో 33 వేల ఎకరాల ఆయకట్టు ఉన్నా నీరు సరిగ్గా అందక రైతులు అనేక ఇబ్బందులకు గురి అయ్యారని తెలిపారు. 630 కోట్ల 30 లక్షల రూపాయలను ఖర్చు చేసి జవహర్ ఎత్తిపోతల పథకం నిర్మించడం ద్వారా ఆంధ్ర తో సంబంధం లేకుండా జోన్ 3 ఆయకట్టు జోన్ 2 పరిధిలోకి తీసుకురావడం జరుగుతుందని అన్నారు.

**గోదావరి నీటిని పాలేరు తీసుకొని వచ్చి కృష్ణా నది**

ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావు, ఇర్రిగేషన్ సీఈ రమేష్, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికలపై సీనియర్ నాయకుల దృష్టి....

**- పనిచేసే వారికే పట్టం కడతాం వివిధ గ్రామాల ప్రజలు...**

**కొల్చారం,ఆగస్టు10(సూర్య రేఖ):-** కొల్చారం మండలంలో పట్టు బిగిస్తున్న. కొల్చారం మండలంలో..స్థానిక ఎన్నికల కోసం...పావులు కదుపుతున్న సీనియర్..నాయకులు..వచ్చే స్థానిక ఎన్నికల కోసం కొల్చారం మండలంలో అన్ని పార్టీలకు చెందిన సీనియర్ నాయకులు వారి ప్రయత్నాలలో నిమగ్నమైనారని స్థానిక సమాచారం.ఏ పార్టీ వైపు ప్రజల మొగ్గ చూపుతారో,ప్రజలకు ఏ పార్టీ వారు చేసే పనుల గురించి ఎంత మేరకు హామీలు ఇస్తారో,ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నారా అనేది,ప్రజలు అన్ని పార్టీల నాయకులను దృష్టిలో పెట్టుకొని ఏ పార్టీ వారిని గెలిపిస్తే పనులు మంచిగా చేస్తారో అని కొల్చారం మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు వారి మనసులో మాటలను " సూర్య రేఖ " రిపోర్టర్ తో తెలిపారు.ఏది ఏమైనాప్పటికీ మాకు గ్రామాలు అభివృద్ధి కావాలి అని ప్రజలకు ఏ సమస్య వచ్చినా అనునిత్యం ప్రజల కోసం పాటుపడి పనిచేసే నాయకుని కోసం ఎదురుచూస్తున్నామని వారు తెలిపారు.కొన్ని పార్టీలకు చెందిన నాయకులు ఎన్నికలు ఉన్నప్పుడే వచ్చి ఎన్నికల అయిపోయిన తర్వాత ముఖం చాటేసి పల్లెలను విడిచి పట్టణానికి పరిమితమై పోతున్నారు.వాళ్ళ అవసరాల కోసం మండలానికి ఎమ్మెల్యే వచ్చినప్పుడు మండలంలో ఏదైనా ప్రోగ్రాం ఉంటేనే వస్తున్నారు తప్ప ప్రజల బాధ తెలుసుకునే అవసరం వారికి ఉండదని వివిధ గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు.ఏది ఏమైనాపటికి వచ్చే స్థానిక ఎన్నికల్లో ప్రజలు ఏ పార్టీ వైపు మొగ్గు చూపుతారో వేచి చూడాల్సిందే.

## ఘనంగా సీనియర్ జర్నలిస్ట్ వర్కాల చందు జన్మదిన వేడుకలు..



**రాజేంద్రనగర్,ఆగస్టు10(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ సర్కిల్ సీనియర్ జర్నలిస్ట్ వర్కాల చందు జన్మదిన వేడుకలు మార్కండేయనగర్ బస్తీలో ఘనంగా నిర్వహించారు.ఆదివారం మార్కండేయ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి కేకు కట్ చేసి జన్మదిన వేడుకలు జరిపారు.శాలువాతో సత్కరించిన మిత్రులు శుభాకాంక్షలు తెలియజేశారు.భగవంతుడి ఆశీర్వాదంతో నిండు నూరేళ్లు చల్లగా, ఆయురోగ్యాలతో ఉండాలి ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు వీడియో రమేష్,యాదగిరి భాస్కర్ చింటూరెడ్డి,ఎస్. మల్లేష్ ఉడుత సురేష్,భూసం నరేష్,రావుల నవీన్ అరుణ్ రెడ్డి,శశి రాజు యాదవ్,రాజు,నవీన్ కుమార్, రవియాదవ్ తదితరులు పాల్గొన్నారు

## జవహర్ ఎత్తిపోతల పథకం శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రులతో కలిసి పాల్గొన్న రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు..



ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ ఆగస్టు 10 ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం మధిర,ఎర్రుపాలెం మండలాల భూములకు సస్యశ్యామలం చేయడానికి రూ.630.30 కోట్లతో నిర్మించబోతున్న జవహర్ లాల్ ఎత్తిపోతల పథకం శంకుస్థాపన కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఖమ్మం జిల్లా ఇంఛార్జ్ మంత్రి వర్యులు వాకిటి శ్రీహరి రోడ్లు భవనాల శాఖ మంత్రి వర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి రెవెన్యూ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి తో పాటు రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## తీజ్ పండుగ ను ఘనంగ నిర్వహించిన వరంగల్ క్రాస్ రోడ్ శ్రీ రామ్ నగర్ వాసులు

**ఖమ్మం :** ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ రామ్ నగర్ వాసులు తీజ్ పండుగ ను ఘనంగ నిర్వహించడం జరిగింది.ఈ పండుగ బంజారా సంస్కృతి,సాంప్రదాయాలు మరియు ఆచార వ్యవహారాలను తెలియజేయుటకు ప్రతి సంవత్సరం శ్రావణ మాసం లో తొమ్మిది రోజులు పెండ్లి కానీ అమ్మాయిల చేత గోధుమలను బుట్టలో నానబెట్టించి మొలక వచ్చేంత వరకు ఉంచి తొమిదవ రోజు చెరువు లో నిమర్జనం చేయడం ఈ పండగ యొక్క ప్రత్యేకత.ఈ తొమ్మిది రోజులు బంజారా సంస్కృతి సంప్రదాయాలు తెలియజేయుటకు ఆటలు పాటలు బంజారా చరిత్ర ను తెలియజేయడం పాడి పంటలు సంవృద్ధి గా ఉండాలని,వర్షాలు కురవాలని మరియు అందరి ఆరోగ్యాలు బాగుండాలని బంజారా ప్రజలు కోరుకుంటారు.

## విదేశాలలో చదువులు కొరకు విద్యార్థికి ల్యాప్ టాప్ సహకారం అందించిన

**ఖమ్మం :** తల్లాడమిట్టపల్లి గ్రామానికి చెందిన యువ నాయకులు మాగంటి శ్రీనివాస్ అన్నకుమారుడు మాగంటి నాగేంద్రబాబు అమరజీవి పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీలో 2023-24 బి.ఫ్.ఏ ( బ్యాచిలర్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్) పూర్తిచేసి అదే విభాగంలో నేషనల్ పెయింటింగ్ కాంపిటీషన్లో గోల్డ్ మెడల్ సాధించాడు. ఈ విషయం తెలుసుకొని నాగేంద్రబాబు ను పిలిపించి సన్మానించడం జరిగినది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగేంద్రబాబు లాంటి ఉత్తమ విద్యార్థి తనకున్న నైపుణ్యంతో మంచి స్థాయిలోకి ఎదిగాడని అభినందించి, తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని, ఉచితంగా ల్యాప్టాప్ నీ అందించి భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయిలోకి వెళ్లి మంచి పేరు తీసుకురావాలని చైర్మెన్ మువ్వా విజయబాబు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మిట్టపల్లి గ్రామ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి, మువ్వా గారి అభిమానులు పాల్గొనడం జరిగింది.

# బిజినెస్

## నేపాల్‌లో రెండు మహీంద్రా కార్లు లాంచ్



భారతదేశంలో అమ్ముడవుతున్న మహీంద్రా బీఈ 6, ఎక్స్ఈవీ 9ఈ ఎలక్ట్రిక్ కారు నేపాల్‌లో లాంచ్ అయ్యాయి. %చీూ×పీూ% నేపాల్ మొబిలిటీ ఎక్స్‌పోలో కనిపించిన 6 ధర %చీ=% 57 లక్షలు (రూ. 35.66 లక్షలు), %శజుఎ 9వ% ధర దాదాపు %చీ=% 69 లక్షలు (రూ. 41 లక్షలు). సరికొత్త డిజైన్ కలిగిన మహీంద్రా కొత్త ఎలక్ట్రిక్ కార్లు.. లెవల్ 2ం అడ్వాన్స్‌డ్ డ్రైవర్ అసిస్టెన్స్ సిస్టమ్స్, పెట్ మోడ్‌తో డ్యూయల్-జోన్ క్లైమేట్ కంట్రోల్, పవర్డ్ డ్రైవర్ సీటు, ఫ్రంట్ సీట్ వెంటిలేషన్, రికార్డర్ ఫంక్షన్‌తో 360-డిగ్రీ కెమెరా, డాల్బీ అట్మోస్‌తో 16-స్పీకర్ హర్మాన్ కార్డాన్ సౌండ్ సిస్టమ్, ఆగ్మెంటెడ్ రియాలిటీ హెడ్-అప్ డిస్ప్లే వంటి ఫీచర్స్ పొందుతాయి.

## పెరుగుతున్న బంగారం ధరలు: ప్రధాన కారణాలు



బంగారం ధరలు గత కొంత కాలంగా పెరుగుతూనే ఉన్నాయి. ఈ మధ్య కాలంలో గోల్డ్ రేటు మరింత పెరిగి పసిడి ప్రియులను అవాక్కయ్యాలా చేసింది. ఈ స్థాయిలో కనకం ధరలు పెరగడానికి కారణం ఏమిటనే వివరాలు ఈ కథనంలో వివరంగా తెలుసుకుందాం. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరింత పెంచిన సుంకాలు చాలామంది పెట్టుబడిదారుల్లో భయాన్ని రేకెత్తించింది. స్టాక్ మార్కెట్లు కుప్ప కూలుతుంటే.. బంగారం రేటు మాత్రం ఆకాశాన్నంటుతోంది. దీనికి ప్రధాన కారణం పెట్టుబడిదారులు.. గోల్డ్ మీద ఎక్కువగా ఇన్వెస్ట్ చేయడమే అని నిపుణులు భావిస్తున్నారు. 2025 ఆగస్టు 01న గరిష్టంగా రూ. 210 తగ్గి రూ.99,820 (10 గ్రా 24 క్యారెట్స్) వద్ద నిలిచిన గోల్డ్ రేటు.. ఆ తరువాత ఆగస్టు 08 నాటికి రూ. 1,03,310 కు చేరింది. దీన్నిబట్టి చూస్తే పసిడి ధర ఈ మధ్య కాలంలోనే రూ. 3490 పెరిగింది. ఇది బంగారం ధరలు ఏ స్థాయిలో పెరుగుతున్నాయి తెలుపడానికి నిదర్శనం. బంగారు కడ్డీలపై అమెరికా సుంకాలు, బలహీనమైన అమెరికా డాలర్, అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేటు తగ్గింపుపై మార్కెట్ అంచనాలు, ఆర్థిక అనిశ్చితి మధ్య పెరుగుతున్న ప్రపంచ డిమాండ్ వంటివన్నీ గోల్డ్ రేటు పెరగడానికి కారణమవుతున్నాయి.

# 'ట్రంప్' టారిఫ్ ప్రభావం పరిమితమే

**పరిశీలనలో రెండు అనుబంధ కంపెనీల ఐపీఓలు**

**ఎస్‌బీఐ ఛైర్మన్ చల్లా శ్రీనివాసులు శెట్టి**



ఎస్‌బీఐ జనరల్ ఇన్సూరెన్స్ శాఖల ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న స్టేట్ బ్యాంక్ స్టాఫ్ కాలేజ్ డైరెక్టర్ సత్యవ్రత మొహాపాత్ర, ఎస్‌బీఐ హైదరాబాద్ సర్కిల్ సీజీఎం ఎస్.రాధాకృష్ణన్, డిప్యూటీ ఎండీ రాజీవ్ కుమార్, ఛైర్మన్ చల్లా శ్రీనివాసులు శెట్టి, ఎస్‌బీఐ జనరల్ ఇన్సూరెన్స్ ఎండీ, సీఈఓ నవీన్ చంద్ర ఝా, ఎస్‌బీఐ అమరావతి సర్కిల్ సీజీఎం రాజేష్ కుమార్ పటేల్ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మనదేశంపై విధించిన సుంకాల ప్రభావం పరిమితంగానే ఉంటుందని ఎస్‌బీఐ ఛైర్మన్ చల్లా శ్రీనివాసులు శెట్టి అభిప్రాయపడ్డారు. మనదేశం నుంచి ఎగుమతులు ఏదో ఒక దేశానికో లేక ఒకట్రెండు ఉత్పత్తులకో పరిమితం కాకుండా ఎన్నో దేశాలకు మరెన్నో ఉత్పత్తులు వెళ్తున్నాయని ఆయన వివరించారు. యూఎస్‌కు మనదేశం నుంచి అధికంగా ఎగుమతి అయ్యే మందులు, ఆభరణాలు, ఆక్వా ఉత్పత్తులు, మరికొన్ని ఇతర వస్తువులపై టారిఫ్ ప్రభావం ఉంటుందన్నారు. ఫార్మాపై టారిఫ్‌లను ప్రస్తుతానికి మినహాయించిన విషయాన్ని గుర్తుచేశారు. మొత్తం మీద చూస్తే అంతగా ప్రభావం ఉండదనిపిస్తోందని, కానీ వేచి చూడాల్సి ఉందని తెలిపారు. అమెరికా విధిస్తున్న సుంకాల వల్ల ఇబ్బంది పడే పరిశ్రమలకు అండగా నిలవాలనే ఆలోచన కేంద్ర ప్రభుత్వానికి ఉన్నట్లు, ఇందులో బ్యాంకులు కూడా భాగస్వాములు అవుతాయన్నారు.

**ఐపీఓలపై తుది నిర్ణయానికి రాలేదు**

ఎస్‌బీఐ గ్రూపులోని రెండు అనుబంధ కంపెనీలను పబ్లిక్ ఇష్యూ (ఐపీఓ)కు తీసుకువెళ్లే విషయమై ఆలోచిస్తున్నట్లు, ఇంకా తుది నిర్ణయానికి రాలేదని శ్రీనివాసులు శెట్టి తెలిపారు. ఎస్‌బీఐ మ్యూచువల్ ఫండ్, ఎస్‌బీఐ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీలు ఇందులో ఉన్నాయి. ఎస్‌బీఐకున్న 19 బ్యాంకింగేతర అనుబంధ కంపెనీలపై రూ.6,500 కోట్లు పెట్టుబడి పెడితే, ఇప్పుడు ఆ పెట్టుబడుల విలువ రూ.4 లక్షల కోట్లు ఉన్నట్లు ఆయన వెల్లడించారు. విలువ పెరగడమే కాకుండా ఈ సంస్థలు అత్యున్నతమైన సేవలు అందిస్తున్నాయని తెలిపారు. అనుబంధ కంపెనీలు అన్నీ ఆయా రంగాల్లో టాప్-3 స్థానంలో ఉండాలని ఆశిస్తున్నామన్నారు.

**తెలుగు రాష్ట్రాల్లో 30 ఆరోగ్య బీమా శాఖలు**

ఎస్‌బీఐ జనరల్ ఇన్సూరెన్స్ తెలుగు రాష్ట్రాల్లో ఒకేసారి 30 ఆరోగ్య బీమా శాఖలను ఏర్పాటు చేసింది. ఈ పూర్తి స్థాయి 'డిజిటల్' శాఖలను శ్రీనివాసులు శెట్టి శనివారం హైదరాబాద్ నుంచి ఆన్‌లైన్లో ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్రంలోని భువనగిరి, జగిత్యాల, కామారెడ్డి, కరీంనగర్, ఖమ్మం, కొత్తగూడెం, మహబూబ్‌నగర్, మంచిర్యాల, మిర్యాలగూడ, నిర్మల్, సంగారెడ్డి, సిద్దిపేట, సూర్యాపేట, వనపర్తి, జహీరాబాద్‌లలో ఈ శాఖలు ఏర్పాటయ్యాయి. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్‌లోని అనకాపల్లి, అనంతపురం, భీమవరం, ఏలూరు, జంగారెడ్డిగూడెం, కడప, కాకినాడ, నెల్లూరు, ఒంగోలు, పాలకొల్లు, రాజాం, శ్రీకాకుళం, తాడేపల్లిగూడెం, తెనాలి, విజయనగరంలలో కొత్త శాఖలను నెలకొల్పారు. ఈ సందర్భంగా ఎస్‌బీఐ ఛైర్మన్ మాట్లాడుతూ, కేవలం మెట్రో నగరాలకే పరిమితం కాకుండా, ద్వితీయ శ్రేణి నగరాలు, చిన్న పట్టణాల్లోని ప్రజలకు సైతం ఆరోగ్య బీమా సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యాన్ని నిర్దేశించుకున్నట్లు తెలిపారు. సరైన పాలసీలను మాత్రమే విక్రయించాలనే ఆలోచనతో ముందుకు సాగుతున్నట్లు, వినియోగదార్లకు ప్రయోజనం లేని పాలసీలను విక్రయించడం లేదని (మిస్‌సెల్లింగ్) ఆయన స్పష్టం చేశారు. అదేవిధంగా అత్యధిక సంఖ్యలో ఆస్పత్రులతో ఒప్పందాలు కుదుర్చుకున్నట్లు తెలిపారు. తెలుగు రాష్ట్రాల్లో 2,185 ఆస్పత్రులు, దేశవ్యాప్తంగా 17,000 ఆస్పత్రులతో ఎస్‌బీఐ జనరల్ ఇన్సూరెన్స్‌కు టై-అప్‌లు ఉన్నట్లు వెల్లడించారు. క్లెయిముల పరిష్కారంలో ఎస్‌బీఐ జనరల్ ఇన్సూరెన్స్ అగ్రగామిగా ఉన్నట్లు తెలిపారు. వినియోగదార్లకు అనువైన పాలసీలను ఆవిష్కరించడానికి నిరంతరం కృషి చేస్తున్నట్లు, త్వరలో తమకు ఎటువంటి 'కవర్' కావాలో ఎంచుకునేందుకు అవకాశం ఉన్న ఆరోగ్య బీమా పాలసీని తీసుకురానున్నట్లు ఎస్‌బీఐ జనరల్ ఇన్సూరెన్స్ ఎండీ, సీఈఓ నవీన్ చంద్ర ఝా వివరించారు.

## జీతం వచ్చిన ఐదు నిమిషాలకే ఉద్యోగి రాజీనామా: హెచ్ఆర్ ఏమన్నారంటే?




ఉద్యోగం దొరక్క కొంతమంది బాధపడుతుంటే.. ఉన్న ఉద్యోగంలో ఇమడలేక కొందరు రాజీనామాలు చేస్తున్నారు. ఉద్యోగంలో చేరిన కేవలం ఒక నెల తరువాత ఒక ఉద్యోగి రాజీనామా చేసిన సంఘటన సోషక్ నీడియాలో వైరల్ అవుతోంది. హ్యూమన్ రిసోర్స్ ప్రొఫెషనల్ ప్రియవర్షిణి చేసిన లింక్డ్ఇన్ పోస్టులో.. ఉద్యోగంలో చేరిన ఒక నెల తర్వాత రాజీనామా చేసిన ఉద్యోగి గురించి వెల్లడించింది. ఉదయం 10:00 గంటలకు జీతం అందుకున్న ఉద్యోగి.. తన రాజీనామాను ఉదయం 10:05 గంటలకు ఈమెయిల్ ద్వారా పంపినట్లు వెల్లడించింది. ఇటువంటి చర్య మంచిదేనా?, ఇది న్యాయంగా ఉందా? అంటూ హెచ్ఆర్ ప్రశ్నించారు. నువ్వు ఇక్కడే ఉండాలి అనుకోకపోతే.. ఉద్యోగంలో ఎందుకు చేరాలి?, ప్రాసెస్ ప్రక్రియలను ఎందుకు పూర్తి చేయాలి?, ట్రైనింగ్ సమయంలో ఎందుకు మౌనంగా ఉండాలి? అని కూడా హెచ్ఆర్ ప్రశ్నించింది. ప్రస్తుతం ఈ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.జీతం వచ్చిన వెంటనే.. రాజీనామా చేయడం వెనుక ఉన్న ఉద్దేశ్యం.. జవాబుదారీతనం లేకపోవడం అని కొందరు చెబుతున్నారు. ఆకస్మికంగా ఉద్యోగానికి రాజీనామా చేయడం ఏ మాత్రం సమంజసం కాదని ఇంకొందరు చెబుతుంటే.. ఉద్యోగం నచ్చలేదేమో అని మరికొందరు సమర్థిస్తున్నారు.

## ఐసీఐసీఐ పొదుపు ఖాతాలో కనీస నిల్వ రూ.50,000

దిల్లీ: పొదుపు ఖాతాల్లో కనీస నిల్వ లేనిపక్షంలో విధిస్తున్న అపరాధ రుసుమును ఇటీవల కొన్ని బ్యాంకులు ఎత్తివేస్తుండగా, ఐసీఐసీఐ బ్యాంక్ మాత్రం అందుకు భిన్నంగా ఖాతాదార్లకు షాకిచ్చింది. పొదుపు ఖాతా(సేవింగ్స్ ఎకౌంట్)ల్లో కనీస నిల్వ మొత్తాన్ని భారీగా పెంచేసింది. ఈ నిబంధన 2025 ఆగస్టు 1 తర్వాత ఖాతా తెరిచిన వారికే వర్తించనుంది. ఇప్పటికే ఉన్న ఖాతాదార్లకు వర్తించదు. మారిన నిబంధనల ప్రకారం.. మెట్రో, అర్బన్ ప్రాంతాల్లో ఖాతాదార్లు కనీసం రూ.50,000 నిల్వ ఉంచాలి. గతంలో ఈ మొత్తం రూ.10,000గా ఉండేది. ఇప్పుడు ఏకంగా 5 రెట్లు పెంచేసింది. సెమీ అర్బన్ ఖాతాదార్ల కనీస నిల్వ మొత్తాన్ని రూ.5,000 నుంచి రూ.25,000కు, గ్రామీణ ఖాతాదార్లకు రూ.2,500 నుంచి రూ.10,000కు సవరించింది. ఖాతాదార్లు ఈ విషయాన్ని గుర్తుంచుకోవాలని, కనీస నిల్వ లేనిపక్షంలో ఛార్జీలు (కనీస నిల్వకు ఎంత తక్కువ మొత్తం ఉంటుందో దానిపై 6 శాతం లేదా రూ.500 ఏది తక్కువైతే అది) చెల్లించాల్సి ఉంటుందని ఐసీఐసీఐ బ్యాంక్ వెల్లడించింది. వేతన ఖాతాదార్లు/పీఎం జన్‌ధన్ ఖాతాదార్లు, ప్రాథమిక సేవింగ్స్ బ్యాంక్ డిపాజిట్ ఖాతాదార్లు జీరో బ్యాలెన్స్ అకౌంట్లను నిర్వహించుకోవచ్చని తెలిపింది.

# టీ20లో అత్యధిక సిక్సర్లు.. వార్నర్ 16 ఏళ్ల రికార్డు బ్రేక్.!

# స్పోర్ట్స్

పొట్టి క్రికెట్‌లో సంచలనంగా మారిన టిమ్ డేవిడ్ మరో రికార్డు బ్రేక్ చేశాడు. ఆస్ట్రేలియా తరపున పొట్టి ఫార్మాట్‌లో వేగవంతమైన సెంచరీతో రికార్డు నెలకొల్పిన ఈ చిచ్చరపిడుగు ఈసారి డేవిడ్ వార్నర్ ను అధిగమించాడు. 16 ఏళ్లుగా డేవిడ్ భాయ్ పేరిట ఉన్న అత్యధిక సిక్సర్ల రికార్డును బద్ధలు కొట్టాడు డేవిడ్. ఆదివారం దక్షిణాఫ్రికాతో జరిగిన తొలి టీ20లో ఈ యంగ్‌స్టర్ ఈ మైలురాయికి చేరువయ్యాడు. మూడు టీ20ల సిరీస్ ఆరంభ పోరులో టిమ్ డేవిడ్ తన ఉగ్రరూపం చూపించాడు. డార్విన్‌లోని మర్రార క్రికెట్ మైదానంలో కష్టాల్లో పడిన జట్టును ఆదుకోవడమే కాదు రికార్డు బ్రేకింగ్ ఇన్నింగ్స్ ఆడాడు. 7.4 ఓవర్లకే ఆరు వికెట్లు పడిన వేళ సఫారీ బౌలర్లకు చుక్కలు చూపిస్తూ 52 బంతుల్లోనే 83 రన్స్ బాదాడు డేవిడ్. తన విధ్వంసక బ్యాటింగ్‌తో స్కోర్ బోర్డును ఉరికించిన ఈ యంగ్‌స్టర్ ఏకంగా ఎనిమిది సిక్సర్లు కొట్టాడు. దాంతో, ఆసీస్ పోరాడగలిగే స్కోర్ చేయగా.. ప్రొటిస్ జట్టుపై 2009లో ఆరు సిక్సర్లతో వార్నర్ నెలకొల్పిన రికార్డు కనుమరుగైంది. డేవిడ్ హస్సీ, మిచెల్ మార్ష్, ట్రావిస్ హెడ్‌లు సైతం ఆరేసి సిక్సర్లతో వరుసగా మూడు, నాలుగు, ఐదు స్థానాల్లో కొనసాగుతున్నారు. హసీ 2009లో మెల్‌బోర్న్ మైదానంలో .. 2023లో దర్బన్‌లో జరిగిన టీ20లో మార్ష్ ఈ ఘనత సాధించగా.. రెండు రోజుల్లోనే హెడ్ ఆరు సిక్సర్లతో 91 రన్స్‌తో రికార్డు సమం చేశాడు.




37 బంతుల్లోనే..

ఐపీఎల్‌లో విధ్వంసక బ్యాటింగ్‌తో అలరించిన టిమ్ డేవిడ్ జూలై 26న టీ20ల్లో తొలి శతకంతో గర్జించాడు. వెస్టిండీస్ (%ఔవర్ ×అఒఅవం%) బౌలర్లను ఊచకోత కోసిన ఈ చిచ్చరపిడుగు ఆసీస్ తరపున వేగవంతమైన సెంచరీ బాదేశాడు. మూడో టీ20లో కరీబియన్లు నిర్దేశించిన భారీ ఛేదనలో డేవిడ్ కేవలం 37 బంతుల్లోనే ఈ మూడంకెల స్కోర్‌కు చేరుకున్నాడు. డేవిడ్ విధ్వంసంతో 2023లో స్కాట్లాండ్ (%వాఝశ్రీఖఅ%)పై 43 బంతుల్లో జోష్ ఇంగ్లిస్ నెలకొల్పిన వేగవంతమైన శతకం రికార్డు బద్ధలైంది.

## టీ20లో అత్యధిక సిక్సర్లు.. వార్నర్ 16 ఏళ్ల రికార్డు బ్రేక్.!




పొట్టి క్రికెట్‌లో సంచలనంగా మారిన టిమ్ డేవిడ్ మరో రికార్డు బ్రేక్ చేశాడు. ఆస్ట్రేలియా తరపున పొట్టి ఫార్మాట్‌లో వేగవంతమైన సెంచరీతో రికార్డు నెలకొల్పిన ఈ చిచ్చరపిడుగు ఈసారి డేవిడ్ వార్నర్‌ను అధిగమించాడు. 16 ఏళ్లుగా డేవిడ్ భాయ్ పేరిట ఉన్న అత్యధిక సిక్సర్ల రికార్డును బద్దలు కొట్టాడు డేవిడ్. ఆదివారం దక్షిణాఫ్రికాతో జరిగిన తొలి టీ20లో ఈ యంగ్‌స్టర్ ఈ మైలురాయికి చేరువయ్యాడు. మూడు టీ20ల సిరీస్ ఆరంభ పోరులో టిమ్ డేవిడ్ తన ఉగ్రరూపం చూపించాడు. డార్విన్‌లోని మర్రార క్రికెట్ మైదానంలో కష్టాల్లో పడిన జట్టును ఆదుకోవడమే కాదు రికార్డు బ్రేకింగ్ ఇన్నింగ్స్ ఆడాడు. 7.4 ఓవర్లకే ఆరు వికెట్లు పడిన వేళ సఫారీ బౌలర్లకు చుక్కలు చూపిస్తూ 52 బంతుల్లోనే 83 రన్స్ బాదాడు డేవిడ్. తన విధ్వంసక బ్యాటింగ్‌తో స్కోర్ బోర్డును ఉరికించిన ఈ యంగ్‌స్టర్ ఏకంగా ఎనిమిది సిక్సర్లు కొట్టాడు. దాంతో, ఆసీస్ పోరాడగలిగే స్కోర్ చేయగా.. ప్రొటిస్ జట్టుపై 2009లో ఆరు సిక్సర్లతో వార్నర్ నెలకొల్పిన రికార్డు కనుమరుగైంది. డేవిడ్ హస్సీ, మిచెల్ మార్ష్, ట్రావిస్ హెడ్‌లు సైతం ఆరేసి సిక్సర్లతో వరుసగా మూడు, నాలుగు, ఐదు స్థానాల్లో కొనసాగుతున్నారు. హసీ 2009లో మెల్‌బోర్న్ మైదానంలో .. 2023లో దర్బన్‌లో జరిగిన టీ20లో మార్ష్ ఈ ఘనత సాధించగా.. రెండు రోజుల్లోనే హెడ్ ఆరు సిక్సర్లతో 91 రన్స్‌తో రికార్డు సమం చేశాడు.


37 బంతుల్లోనే..

ఐపీఎల్‌లో విధ్వంసక బ్యాటింగ్‌తో అలరించిన టిమ్ డేవిడ్ జూలై 26న టీ20ల్లో తొలి శతకంతో గర్జించాడు. వెస్టిండీస్ బౌలర్లను ఊచకోత కోసిన ఈ చిచ్చరపిడుగు ఆసీస్ తరపున వేగవంతమైన సెంచరీ బాదేశాడు. మూడో టీ20లో కరీబియన్లు నిర్దేశించిన భారీ ఛేదనలో డేవిడ్ కేవలం 37 బంతుల్లోనే ఈ మూడంకెల స్కోర్‌కు చేరుకున్నాడు. డేవిడ్ విధ్వంసంతో 2023లో స్కాట్లాండ్ పై 43 బంతుల్లో జోష్ ఇంగ్లిస్ నెలకొల్పిన వేగవంతమైన శతకం రికార్డు బద్ధలైంది.

## ఐదు రోజుల్లో డైమండ్ లీగ్.. నీరజ్, నదీమ్ పోరు లేనట్టేనా..!




పారిస్ ఒలింపిక్స్ తర్వాత భారత బడిసె వీరుడు నీరజ్ చోప్రా అర్షద్ నదీమ్ ఎదురుపడింది లేదు. త్వరలోనే సెలేసియా డైమండ్ లీగ్ లో దాయాది అథ్లెట్లు 'నువ్వానేనా' అన్నట్టు జావెలిన్‌ను విసురుతారని అభిమానులు అనుకున్నారు. కానీ, నిర్వాహకులు ప్రకటించిన తొలి జాబితాలో ఇద్దరి పేర్లు లేకపోవడంతో అభిమానులు నిరాశ చెందుతున్నారు. ఆగస్టు 16 న సెలిసియా డైమండ్ లీగ్ మొదలవ్వనుంది. టోర్నీకి మరో ఐదు రోజులే ఉండడంతో ఆదివారం నిర్వాహకులు అథ్లెట్ల జాబితాను వెల్లడించారు. అందులో నీరజ్, అర్షద్‌ల పేర్లు మాత్రం లేవు. జులియన్ వెబర్, జులియస్ ఎగో, అండర్సన్ పీటర్స్ వంటి స్టార్లు బరిలో ఉన్నట్టు ఆర్గనైజర్స్ తెలిపారు. అయితే.. జూలైలోనే ఈ లీగ్ షెడ్యూల్ వచ్చింది. దాంతో.. యూరప్‌లో జరుగబోయే ఈ టోర్నీలో నీరజ్, నదీమ్‌ల మధ్య హెూరాహెూరీ బడిసె ఫైట్ ఉంటుందని భావించారంతా. కానీ, అధికారిక జాబితాలో చోప్రా పేరు లేకపోవడంతో అతడు ఈ టోర్నీలో ఆడడంపై సందేహాలు నెలకొన్నాయి. పాక్ అథ్లెట్ నదీమ్ ఈమధ్యే లండన్‌లో కాలిపిక్క కండరాలకు సర్జరీ చేయించుకున్నాడు. ప్రస్తుతం కోలుకుంటున్న అతడు ప్రపంచ ఛాంపియన్‌షిప్స్ మీద దృష్టిసారించాడని అతడి కోచ్ సల్మాన్ భట్ వెల్లడించాడు. భారత్, పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్తతల కారణంగా 'నీరజ్ చోప్రా క్లాసిక్' (%చీజ జశ్రీఖంంఱఎ%)లో నదీమ్ పోటీపడలేదు. ఆ తర్వాత 90 మీటర్ల మార్క్ అందుకొని చోప్రా విజేతగా నిలిచిన జరిగిన 'దోహా డైమండ్ లీగ్'లోనూ నదీమ్ పాల్గొనలేదు. తలపడేది వీళ్లే.. జులియన్ వెబర్ (జర్మనీ), జులియస్ ఎగో(కెన్యా), రొడ్రిక్ జెన్కీ డీన్ (జపాన్), ఆండ్రియాన్ మర్దారే(మాల్డోవా), సిప్రియన్ రిజ్‌గోల్డ్ (పోలాండ్), అండర్సన్ పీటర్స్ (గ్రెనెడా), కెశోర్న్ వాల్‌కాట్(ట్రినిడాడ్ టొబాగో).




# పవన్ కల్యాణ్ ఫ్యాన్స్ రెడీనా? క్లాప్ బోర్డుతో ఉస్తాద్ భగత్ సింగ్ మేకర్స్ స్టన్నింగ్ వార్త

పవన్ కల్యాణ్ ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ షూటింగ్స్‌పై ఫోకస్ పెట్టాడని తెలిసిందే. ప్రస్తుతం హరిహరవీరమల్లు పార్టు 2, ఓజీ, ఉస్తాద్ భగత్ సింగ్ ఈ స్టార్ యాక్టర్ లైన్‌లో ఉన్నాయి. వీటిలో మోస్ట్ అవెయిటెడ్ ప్రాజెక్టు ఉస్తాద్ భగత్ సింగ్. హరీష్ శంకర్ దర్శకత్వంలో పవన్ కల్యాణ్ టైటిల్ రోల్ పోషిస్తున్న ఉస్తాద్ భగత్ సింగ్ లీడింగ్ ప్రొడక్షన్ హౌజ్ మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తోంది. అయితే కార్మిక సంఘాల వేతనాల పెంపు డిమాండ్స్‌తో షూటింగ్స్‌కు తాత్కాలికంగా బ్రేక్ పడ్డ విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సినిమాల అప్‌డేట్స్ విషయంలో నిరాశలో ఉన్న మూవీ లవర్స్, అభిమానులకు అదిరిపోయే న్యూస్ షేర్ చేశారు మేకర్స్. బిగ్ స్క్రీన్స్‌పై అందరి ప్రశంసలు, చప్పట్లు అందుకోవడానికి క్లాప్ బోర్డు షాట్స్‌ను తొలగిస్తున్నాం. ఉస్తాద్ భగత్ సింగ్ ఎడిటింగ్ జెట్ స్పీడులో కొనసాగుతోంది. హరీష్ శంకర్ మీ అందరికి విజువల్ ఫీస్ట్‌లా అనిపించేలా పవర్ స్టార్‌ను నయా అవతార్‌లో చూపించబోతున్నాడు.. అంటూ క్లాప్ బోర్డు స్క్రీన్ షాట్‌ను షేర్ చేశారు మేకర్స్. ఇప్పుడీ ఫొటో నెట్టింట వైరల్ అవుతోంది. ఈ చిత్రంలో శ్రీలీల ఫీ మేల్ లీడ్‌లో నటిస్తుండగా.. రాశీఖన్నాకీలక పాత్రలో నటిస్తోంది. ఇప్పటికే విడుదల చేసిన ఉస్తాద్ భగత్ సింగ్ గ్లింప్స్‌లో భగత్.. భగత్ సింగ్ మహంకాళి పోలీస్‌స్టేషన్, పత్తర్ గంజ్, ఓల్డ్ సిటీ. ఈ సారి పర్ ఫార్మన్స్ బద్దలైపోద్ది.. అంటూ పవన్ కల్యాణ్ స్టైల్ ఆఫ్ మ్యానరిజంతో సాగుతున్న డైలాగ్స్ సినిమాపై హైప్ క్రియేట్ చేస్తున్నాయి.





# ఏలుమలై నుంచి ఎమోషనల్ టచ్‌తో మంగ్లీ కాపాడు దేవా సాంగ్

హీరోయిన్ రక్షిత సోదరుడు రాన్నా హీరోగా డెబ్యూ ఇస్తోన్న చిత్రం ఏలుమలై ప్రియాంక ఆచార్ హీరోయిన్‌గా నటిస్తుండగా.. జగపతిబాబు కీలక పాత్రలో నటిస్తున్నాడు. పునీత్ రంగస్వామి డైరెక్ట్ చేస్తున్న ఈ సినిమా ఫస్ట్ లుక్ రిలీజ్ నుంచి ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. తాజాగా ఈ మూవీ నుంచి కాపాడు దేవా సాంగ్‌ను విడుదల చేశారు మేకర్స్. పాపులర్ సింగర్ మంగ్లీ వాయిస్‌తో సాగుతున్న ఈ పాటను కాసర్ల శ్యామ్ రాశారు. డి ఇమ్మాన్ కంపోజిషన్‌లో మంగ్లీ పాడిన ఈ సాంగ్ హీరోహీరోయిన్ల మధ్య సాగే ట్రాక్‌తో ఎమోషనల్‌గా సాగుతోంది. సినిమా ఎలా ఉండబోతుందనే థీమ్‌ను పాట ద్వారా హింట్ ఇచ్చేసి సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తున్నారు మేకర్స్. కర్ణాటక, తమిళనాడు సరిహద్దులోని చామరాజనగర్, సేలం, ఈరోడ్ లాంటి ప్రాంతాల్లో షూటింగ్ జరుపుకున్న ఈ చిత్రం తెలుగు, తమిళం, కన్నడ భాషల్లో ఒకేసారి రిలీజ్ కానుంది. వాస్తవ సంఘటనల ఆధారంగా తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని నరసింహా నాయక్ సమర్పణలో తరుణ్ సుధీర్ క్రియేషన్స్, డీఈ ఆర్ట్ స్టూడియోస్ బ్యానర్లపై సంయుక్తంగా నిర్మిస్తున్నారు.

# బీచ్‌లో హాట్‌గా, స్టైలిష్‌గా డీజే టిల్లు భామ.. ఇంతకీ ఎక్కడికెళ్లిందబ్బా..?

డీజే టిల్లు సినిమాలో రాధికా పాత్రతో సిల్వర్ స్క్రీన్‌పై మ్యాజిక్ చేసింది నేహా శెట్టి. ఈ సినిమాతో సూపర్ పాపులారిటీ సంపాదించుకున్న నేహాశెట్టి చివరగా విశ్వక్ సేన్ నటించిన గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి చిత్రంలో నటించింది. కాగా ప్రొఫెషనల్ కమిట్‌మెంట్స్‌ను పక్కన పెట్టేసి సరదాగా షికారు చేసే పనిలో పడింది టిల్లు భామ. సముద్ర తీరంలో విహరిస్తూ బీచ్ అందాలను ఆస్వాదిస్తూ సేద తీరుతుంది. ఇంతకీ ఈ బ్యూటీ ఎక్కడికెళ్లిందనే కదా మీ డౌటు. ప్రపంచ ప్రఖ్యాత పర్యాటక ప్రదేశం మాల్దీవులకు వెళ్లింది నేహాశెట్టి. బీచ్‌లో బికినీలో ఓ వైపు ఎంజాయ్ చేస్తూనే.. మరోవైపు స్టైలిష్ అవుట్‌ఫిట్స్‌లో మెరిసింది. ఇప్పుడీ స్టిల్స్, వీడియోలు నెట్టింట రౌండప్ చేస్తూ కుర్రకారుకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి తర్వాత మరే సినిమాకు సైన్ చేయలేదు.

# రివ్యూస్ బాగుంటేనే సినిమా చూడండి: పరదా డైరెక్టర్

అనుపమ పరమేశ్వరన్ ప్రధాన పాత్రలో వస్తోన్న లేడీ ఓరియంటెడ్ చిత్రం 'పరదా'. ఈ సినిమాకు ప్రవీణ్ కండ్రేగుల దర్శకత్వం వహించారు. ఈ మూవీని విజయ్ డొంకాడ, శ్రీనివాసులు పీవీ, శ్రీధర్ మక్కువ నిర్మించారు. తాజాగా హైదరాబాద్‌లో ఈ మూవీ ట్రైలర్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఈ ఈవెంట్‌కు హాజరైన దర్శకుడు ప్రవీణ్ కండ్రేగుల ఆసక్తికర కామెంట్స్ చేశారు. సినిమా రివ్యూలు నచ్చితేనే పరదా మూవీ చూడాలని అన్నారు. ఈ చిత్రంలో దర్శన రాజేంద్రన్, సంగీత ముఖ్య పాత్రలు పోషించారు. ప్రవీణ్ మాట్లాడుతూ.. 'నా రెండు సినిమాలు శుభం, సినిమా బండి ఒక జోనర్ చిత్రాలు. కానీ ఈ సినిమా నాకు పర్సనల్‌గా బిగ్ స్కేల్ ఫిల్మ్. వీడు చిన్న సినిమాలు చేస్తు బతికేస్తాడులే అందరు అనుకుంటారు. కానీ ముగ్గురు స్టార్స్‌తో పక్కా కమర్షియల్ సినిమా తీశా. ఈ చిత్రానికి మంచి పేరు తప్పకుండా వస్తుంది. కానీ పేరు ముఖ్యం కాదు.. డబ్బులు రావాలి. ఇలా జరిగితే ఇలాంటి కంటెంట్ సినిమాలు తీసేందుకు నిర్మాతలు రెడీగా ఉన్నారు. అనుపమకు ఇదొక పెద్ద సోలో ఫిల్మ్. అనుష్కకు అరుంధతిలాగే అనుపమకు కూడా ఒక్క ఛాన్స్ ఇవ్వండి. ఇది తనకు చాలా ఫేవరేట్ మూవీ. థియేటర్లకు వెళ్లి సినిమా చూడండి. రివ్యూలు బాగుంటేనే మా చిత్రాన్ని చూడండి. ఇది నా ఛాలెంజ్' అంటూ మాట్లాడారు. కాగా.. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం ఆగస్టు 22న థియేటర్లలో సందడి చేయనుంది.






# ఈసారి బిగ్‌బాస్‌నే మార్చేశారట.. 'డబుల్ హౌస్.. డబుల్ డోస్' సీజన్-9 ప్రోమో..

హైదరాబాద్: 'ఎప్పుడైనా పాత సిలబస్‌తో కొత్త ఎగ్జామ్ రాస్తావా' అంటూ వెన్నెల కిషోర్‌ను ప్రశ్నిస్తున్నారు నాగార్జున ఆయన వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్న తెలుగు రియాల్టీ షో 'బిగ్‌బాస్'. ఇప్పటివరకూ 8 సీజన్లు పూర్తి చేసుకున్న ఈ షో 9వ సీజన్‌కు రెడీ అవుతోంది. ఈ సందర్భంగా స్పెషల్ ప్రచార చిత్రాన్ని విడుదల చేసింది. ఇందులో వెన్నెల కిషోర్ హౌస్‌లోకి వెళ్లేందుకు సిద్ధమవగా, సీజన్9లో నాగార్జున చెప్పిన కండీషన్స్ విని ఆయన ఆశ్చర్యపోయారు. 'ఈసారి డబుల్ హౌస్.. డబుల్ డోస్' అంటూ సీజన్‌పై ఆసక్తిని పెంచారు. అంతేకాదు, 'బిగ్‌బాస్‌నే మార్చేశా' అంటూ నాగార్జున ట్విస్ట్ ఇచ్చారు. సెలబ్రిటీలతో పాటు, సామాన్యులకు ఈసారి పెద్ద పీట వేయబోతున్నట్లు తెలుస్తోంది. త్వరలోనే సీజన్9 బుల్లితెర ప్రేక్షకుల ముందుకు రానుంది.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,